RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



17 ఫిబ్రవరి 2025 సోమవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:221

# న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట

## 18 మంది మృతి





న్యూఢిల్లీ కుంభమేళాకు వెళ్లే ప్రయాణికులు పోటెత్తడంతో శనివారం రాత్రి న్యూఢిల్లీ లీ రైల్వేస్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. మృతుల్లో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులున్నారు. 14, 15 ప్లాట్ఫాంలపై ఈ దుర్ఘటన జరిగింది. 14వ నంబరు ప్లాట్ఫాంపై ప్రయాగ్రాజ్ ఎక్స్ప్రెస్ నిలిచి ఉండడంతో మహా కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసినట్లుసమాచారం. మృతుల కుటుంబాలకు రైల్వే శాఖ పది లక్షల నష్టపరిహారం ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రెండున్నర లక్షలు, స్వల్పంగా గాయపడినవారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఘటనపై ప్రధాని మోదీగ్ర్భాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

# భారత్‌కు అమెరికా భారీ షాక్..

### మోడీ, ట్రంప్ సమావేశమైన కొన్ని రోజుల్లోనే ఈ పరిణామం

### భారత్‌కు అందిస్తున్న 21 మిలియన్ డాలర్ల సాయం నిలిపివేత

### మస్క్ సారథ్యంలోని డోజ్ ప్రకటన





వాషింగ్టన్ ఫిబ్రవరి 16 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, బంగ్లాదేశ్ సహా పలు దేశాలకు భారీ షాక్ ఇచ్చారు. భారత్‌లో వోటరు శాతం పెంపుదలకు ఇప్పటి వరకు అందజేస్తున్న 21 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 182 కోట్లు) సాయాన్ని నిలిపివేశారు. ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సారథ్యంలోని 'ప్రభుత్వ సామర్థ విభాగం' (డిఒజిఇ డోజ్) తాజాగా ఈ ప్రకటన చేసింది. ట్రంప్ క్రితం నెల డోజ్‌కు సారథిగా మస్క్‌ను ఎంపిక చేశారు. పాలన మెరుగుదల, వృథా ఖర్చుల కట్టడి బాధ్యత చేపట్టిన డోజ్ శనివారం 'ఎక్స్' పోస్ట్‌లో ఈ కోతలు ప్రకటించింది. అదే విధంగా బంగ్లాదేశ్‌ను రాజకీయంగా బలోపేతం చేసే లక్షంతో అమెరికా కేటాయిస్తున్న 29 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 251 కోట్లు) సాయాన్ని కూడా డోజ్ నిలిపివేసింది. అంతర్జాతీయ సాయంలో విస్తృతంగా విధిస్తున్న కోతల్లో భాగంగానే డోజ్ ఈ నిర్ణయం తీసుకున్నది. భారత్, బంగ్లాదేశ్‌లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో అమెరికా ఇప్పటి వరకు ఈ గ్రాంట్ అందజేస్తోంది. డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన కొన్ని రోజులకే అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. స్పేస్ ఎక్స్ సిఇఒ మస్క్ కూడా ఇటీవల తన ముగ్గురు పిల్లలతో సహా తన కుటుంబంతో కలసి మోడీతో భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ, ఇంధన శక్తి రంగాల్లో అవకాశాలపై ఉభయులూ చర్చించుకున్నారు. భారత్, యుఎస్‌లలో సుపరిపాలనకు కృషిపై వారు పత్రాలు మార్చుకున్నారు. కాగా, బడ్జెట్‌లో కోతలు లేకపోతే అమెరికా దివాలా తీస్తుందని మస్క్ ఇటీవల పలు మార్లు నొక్కి చెప్పారు. ఇప్పుడు బడ్జెట్‌లో కోత విధించడం ద్వారా భారత్, బంగ్లాదేశ్‌లకు అందజేస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఆమెరికా తాజా నిర్ణయంతో మరికొన్ని దేశాలకూ సాయం నిలచిపోనున్నది.

# హిందు సమాజం సమైక్యత ప్రధానం

### అది దేశంలో 'బాధ్యతాయుత' సమాజం

### భిన్నత్వంలోనే ఐక్యత ఉందని విశ్వసిస్తుంది



ఆర్ఎస్ఎస్ చీఫ్ భాగవత్ బర్ధమాన్ (పశ్చిమ బెంగాల్) ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: హిందు సమాజాన్ని ఏకం చేయడం ప్రధానమని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ ఆదివారం ఉద్ఘాటించారు. అది దేశంలో 'బాధ్యతాయుత' సమాజం అని, భిన్నత్వంలోనే ఐక్యత ఉందని అది విశ్వసిస్తుందని భాగవత్ చెప్పారు. బర్ధమాన్‌లో ఎస్ఎఐ మైదానంలో ఒక ఆర్ఎస్ఎస్ కార్యక్రమం (ర్యాలీ)లో భాగవత్ ప్రసంగిస్తూ, 'మేము హిందు సమాజంపైనే ఎందుకు దృష్టి కేంద్రీకరిస్తుంటామని జనం తరచు అడుగుతుంటారు. దేశంలో బాధ్యతాయుత సమాజం హిందు సమాజమేనన్నది నా సమాధానం' అని చెప్పారు. 'ఇది ప్రత్యేక కార్యక్రమం ఏమీ కాదు. సంఘ్ గురించి తెలియనివారు అది ఏమి కోరుకుంటున్నదని ఆశ్చర్యపోతుంటారు. నేను సమాధానం చెప్పవలసి వస్తే హిందు సమాజం దేశంలో బాధ్యతాయుత సమాజం కనుక దానిని సంఘటితం చేయాలని సంఘ్ కోరుకుంటున్నదని చెబుతాను' అని భాగవత్ పేర్కొన్నారు. ప్రపంచం భిన్నత్వాన్ని అంగీకరించవలసిన ప్రాముఖ్యత గురించి ఆయన నొక్కిచెప్పారు. 'భారత్ కేవలం భౌగోళికం కాదు. భారత్‌కు ఒక ప్రకృతి ఉంది. ఈ విలువలతో జీవించలేనివారు ప్రత్యేక దేశాన్ని సృష్టించారు. కానీ, సహజంగా ఉండిపోయిన వారు భారత్ సారాన్ని అనుసరించారు. ఏమిటి ఈ సారం? అది హిందు సమాజం, ప్రపంచం భిన్నత్వాన్ని అంగీకరించడం ద్వారా మనుగడ సాగిస్తుంది. మనం 'భిన్నత్వంలో ఏకత్వం' అని అంటాం, కాని భిన్నత్వమే ఏకత్వం అన్నది హిందు సమాజం అవగాహన' అని ఆర్ఎస్ఎస్ చీఫ్ వివరించారు. భారత్‌లో చక్రవర్తులు, మహారాజులను ఎవ్వరూ గుర్తుంచుకోరు, కానీ తన తండ్రి మాట చెల్లించేందుకు 14 ఏళ్లు వనవాసం చేసిన రాజును గుర్తుంచుకుంటారు. (శ్రీరాముని ఉద్దేశించి, సింహాసనంపై తన సోదరుని పాదుకలను ఉంచిన, ఆయన తిరిగి రాగానే రాజ్యాన్ని అప్పగించిన వ్యక్తి గురించే ఆ ప్రస్తావన) అని భాగవత్ చెప్పారు. 'ఈ లక్షణాలు భారత్‌ను నిర్వచిస్తుంటాయి. ఈ విలువలను పాటించేవారు హిందువులు, వారు సమస్త దేశం విభిన్నతను సమైక్యంగా ఉంచుతారు. ఇతరులకు నొప్పి కలిగించే పనులను చేయం. పాలకులు, మహోన్నతులు తమ పని చేసుకుపోతుంటారు, కానీ దేశ సేవ కోసం సమాజం ముందుకు రావాలి' అని ఆయన అన్నారు. బెంగాల్ పోలీసులు మొదట అనుమతి నిరాకరించిన తరువాత కలకత్తా హైకోర్టు ఆమోదించిన మీదట ఈ ర్యాలీ నిర్వహించారు.

# బడ్జెట్ కు వ్యతిరేకంగా వామపక్షాల నిరసన

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16, కేంద్ర బడ్జెట్ బడా వ్యాపారులకు అనుకూలంగా ఉంది తప్ప...సామాన్య ప్రజలకు దీనివల్ల ఒరిగిందేమీ లేదని వామపక్ష పార్టీలు ఆరోపించాయి. దీన్ని నిరసిస్తూ ఈనెల18, 19 తేదీల్లో పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నాయి. నరేంద్రమోడీనాయకత్వంలోని కేంద్రప్రభుత్వం ..పేదలు, మధ్యతరగతి ప్రజలకు కల్పించాల్సిన మౌలికవసతుల్లో కోతలు విధించి...సంపన్నులకు రాయితీలు ప్రకటించిందని వామపక్ష పార్టీలు ఆరోపించాయి. బడ్జెట్లో సామాన్యులకు తీరం ద్రోహం జరిగిందని విమర్శించాయి. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పాయి. ఈ బడ్జెట్‌కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు రూపొందించి ప్రజల మద్దతు కూడగడతామని ఆ పార్టీ నేతలు తెలిపారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ అఖిలభారత వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా ఈనెల 18,19 తేదీల్లో తెలంగాణ( రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, పట్టణ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. దేశంలోని శతకోటీశ్వరులపై 4శాతం అదనంగా పన్ను పెంచడంతోపాటు, కార్పొరేట్ పన్ను సైతం పెంచాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. అలాగే వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు కల్పించాలని కోరాయి. బీమా రంగంలో వందశాతం విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మానుకోవాలని హితవు పలికాయి. అలాగే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు దోచిపెట్టడం సరికాదని విమర్శించాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పనులు లేక పస్తులుంటున్నారని ఈ నేపథ్యంలో గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రెట్టింపు నిధులు పెంచాలని కోరాయి. ఉపాధిహామీ పథకం కేవలం గ్రామీణ ప్రాంతాలకే అమలు చేస్తున్నారని....పట్టణాల్లోనూ చాలామంది పేదలు దుర్భర జీవితం గడుపుతున్నారని వారికి కూడా ఉపాధిహామీ పథకం వర్తింప జేయాలని వామపక్ష నేతలు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎంతో కీలకమైన ఆరోగ్య,విద్యారంగానికి జీడీసీలో 3శాతం కేటాయింపులు చేయాలని కోరారు. ప్రజాపంపిణీ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంపుతోపాటు, ఎస్సీ-ఎస్టీరంగాలకు,మహిళా శిశు సంక్షేమ రంగాలకు కేటాయింపులు భారీగా పెంచాలని నేతలు కోరారు. స్కీమ్ వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటా పెంచడంతోపాటు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇస్తున నిధుల వాటాను సైతం పెంచాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు, సర్‌ఛార్జీలు రద్దు చేయాలని కోరాయి. ఈ ప్రత్యామ్నా ప్రతిపాదనలతో పార్లమెంట్‌లో బడ్జెట్ బిల్లు ఆమోదించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశాయి. ఈనెల18,19న జరిగే నిరసన కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్), సీపీఐ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఎంసీపీఐ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, ఎస్‌యుసిఐ(సి), సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు పాల్గొననున్నాయి. పెద్దసంఖ్యలో వామపక్ష కార్యకర్తలు ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. ఎలాంటి విధ్వంసాలకు పాల్పడకుండా శాంతియుతంగా నిరసన తెలియజేయాలని కోరాయి. డిల్లీకి వినిపించేలా ఎర్రసైన్యం నినదించాలన్నారు. రాష్ట్రప్రజలు సైతం వామపక్షాలకు మద్దతు పలకాలని కోరాయి. వామపక్షాల నిరసనతో కేంద్రం ప్రభుత్వం దిగిరాకుంటే...ప్రజా ఉద్యమాలు మరింత బలంగా నిర్వహిస్తామని వామపక్ష నేతలు హెచ్చరించారు. కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించి తగిన సమయంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# భారత అక్రమ వలసదారులతో అమృత్‌సర్‌లో దిగిన మరో యుఎస్ విమానం

### 116 మందితో వచ్చిన అమెరికా మిలిటరీ విమానం

### 157 మందితో వస్తున్న మరో విమానం

అమృత్‌సర్/ చండీగఢ్ : 116 మంది భారత అక్రమ వలసదారులను తీసుకువచ్చిన అమెరికా మిలిటరీ విమానం పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో దిగింది. భారత అక్రమ వలసదారులను అమెరికా బహిష్కరించడం ఇది రెండవ సారి. ఈ నెల 5న 104 మందితో వచ్చిన విమానం కూడా ఇదే విమానాశ్రయలో దిగిన విషయం విదితమే. తాజాగా భారతీయులతో వచ్చిన ఎసి17 విమానం శనివారం రాత్రి 90 నిమిషాలు ఆలస్యంగా 11.35 గంటలకు అమృత్‌సర్‌లో ల్యాండ్ అయింది. ఇక వచ్చిన 116 మందిలో 60 మందికి పైగా పంజాబ్‌కు చెందినవారే ఉండడం గమనార్హం. 30 మందికి పైగా హర్యానాకు చెందినవారు. గుజరాత్, ఉత్తర ప్రదేశ్, గోవా, మహారాష్ట్ర, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌కుచెందిన వారు ఇద్దరేసి ఉండగా, జమ్మూ కాశ్మీర్‌కు చెందినవారు ఒకరు ఉన్నారు. వారిలో కొందరి కుటుంబాలు వారికి స్వాగతం పలికేందుకు విమానాశ్రయం చేరుకున్నారు. పంజాబ్ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కుల్దీప్ సింగ్ ధలివాల్, విద్యుత్ శాఖ మంత్రి హర్భజన్ సింగ్ తిరిగివచ్చిన అక్రమ వలసదారుల్లో కొంత మందిని విమానాశ్రయంలో కలుసుకున్నారు. మరి 157 మందితో మరొక విమానం చేరుకోవలసి ఉన్నది. వారిలో 59 మంది హర్యానాకు, పంజాబ్‌కు చెందినవారు 52 మంది, గుజరాత్‌కు చెందినవారు 31 మంది ఉన్నారు. అలాగే ఇతర రాష్ట్రాలకు చెందినవారు కూడా ఉన్నారు. దేశంలో అక్రమంగా నివసిస్తున్న 487 మంది భారతీయులను అమెరికా గుర్తించిందని, వారు త్వరలోనే భారత్‌కు చేరుకుంటారని భారత ప్రభుత్వం ప్రకటించిన వెంటనే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

# నడిరోడ్డుపై దారుణ హత్య

హైదరాబాద్ పట్టపగలే నడిరోడ్డుపై దారుణ హత్య జరిగింది. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో ఒకరిపై విరుచుపడ్డారు. సినిమా తరహాలో పోటు మీద పోటు పొడుస్తూ నడిరోడ్డుపై వీరంగం సృష్టించారు. అందరూ చూస్తుండగా.. ఎలాంటి భయం లేకుండా దారుణంగా హత్యకు పాల్పడటంతో మేడ్చల్ లో టెన్షన్ వాతావరణం నెలకొంది.

మేడ్చల్ నగరశివారు మేడ్చల్‌లో పట్టపగలు దారుణం జరిగింది. అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై ఓ వ్యక్తిని దారుణంగా కత్తులతో పొడిచి చంపిన ఘటన కలకలం రేపింది. ఉమేష్ ను గుర్తు తెలియని ఇద్దరు కత్తులతో పొడిచి దారుణంగా హతమార్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఉమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ తర్వాత నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలిలో హత్యకు గురైన యువకుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

ప్రజాబలం

17 ఫిబ్రవరి 2025 సోమవారం

# మోడీ పాలనతో దేశప్రతిష్ట మసకబారిందా?

నరేంద్ర మోడీని డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఆలింగనాలతో ముంచి తేల్చవచ్చు తప్ప అతగాడి అంతరంగం బయటపడకుండా ఉంటుందా! మన దేశమన్నా, మన పౌరులన్నా విద్వేషం వెళ్లగక్కేవారు అమెరికాలో ఎందరో! వారిలో ఒకడైన మార్కో ఎలెజ్ (25) అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అమెరికా మీడియాను ఆకర్షించాడు. సామాజిక మాధ్యమంలో అతగాడు పెట్టిన పోస్టులలో ”భారతీయుల మీద విద్వేషాన్ని సాధారణీకరించండి” అన్నది ఒకటి. శ్వేతజాతి దురహంకారులు ఇలాంటి పోస్టులు పెట్టటం సర్వసాధారణం, ప్రతిదాన్నీ పట్టించుకోనవసరం లేదు. మరి మార్కో ప్రత్యేకత ఏమిటి? అమెరికా అసలైన అధ్యక్షుడిగా అధికారం చెలాయిస్తున్న ఎలన్ మస్క్, ఆంధ్రా అల్లుడు అంటూ మన జనాలు పొంగిపోయిన ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్, చివరిగా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అందరూ అతడిని సమర్ధించారు. ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటికి పోతే పిలిచి తిరిగి ఇవ్వాలని చెప్పారు. కొద్ది రోజుల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనకు వస్తున్నారని వారికి తెలుసు, అయినా భారత్ మీద విద్వేషం వెళ్లగక్కిన వాడిని సమర్ధించటం ఏమిటి? ఇకపోతే, మార్కోను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలా వద్దా అన్న సర్వేలో పాల్గొన్న వేలాది మందిలో 78 శాతం అనుకూలంగా ఓటు వేసినట్లు తెలిసింది. గత పదకొండు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ అమెరికా నేతలతో రాసుకు పూసుకు తిరిగి మన దేశ ప్రతిష్ట, పలుకుబడిని పెంచినట్లు ఊదరగొట్టిన తరువాత అమెరికాలో మన దేశం పట్ల వెల్లడైన తీరు ఇది. ఈ పరిణామం మీద ఆత్మగౌరవం గురించి కబుర్లు చెప్పే కాషాయ దళాలుగానీ, కేంద్ర ప్రభుత్వం గానీ నోరు మెదపలేదు. దీన్ని లొంగుబాటు అనాలా? మార్కో ఎలెజ్ ఉదంతాన్ని అమెరికాలోని భారతీయ సంతతి వారు జీర్ణించుకోలేకపోతున్నారు. పుండు మీద కారం చల్లినట్లుగా ఎలెజ్‌ను సమర్ధించటంతో మండిపడుతున్నారు. జె.డి వాన్స్ భార్య భారతీయ సంతతికి చెందిన చిలుకూరి ఉష. అందుకే కొందరు జె.డి వాన్స్‌ను ఆంధ్రా అల్లుడని కూడా వర్ణించారు. తనను, భార్యను కూడా తూలనాడినప్పటికీ ఆ పెద్దమనిషి ఎలెజ్‌ను పల్లెత్తుమాట అనకపోగా విమర్శకులు తనను భావోద్వేగాలతో బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఎదురుదాడి చేశాడు. రిపబ్లికన్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు రో ఖన్నా అమెరికన్ ఇండియన్. ఎలెజ్‌ను తిరిగి తీసుకొనే ముందు అతడి చేత క్షమాపణ చెప్పిస్తావా? ఇది మన బిడ్డల కోసం అని వ్యాఖ్యానించాడు. వాన్స్ కబుర్లు చెప్పటం సరే, రోజంతా ఆయన బిడ్డలకు భద్రత ఉంటుంది. ఇంటర్నెట్‌లో వేధింపులకు గురయ్యే అవకాశం ఉన్న భారతీయుల పిల్లల సంగతేమిటి? అంటూ అనేక మంది ప్రశ్నించారు. మార్కో ఎలెజ్‌ను పిలిచి మరీ ఉద్యోగమివ్వటం అంటే జాత్యహంకార, భారత్ వ్యతిరేక శక్తులను బహిరంగంగా ప్రోత్సహించటం తప్ప మరొకటి కాదు. గాయపడిన భారతీయుల మనోభావాలను నరేంద్ర మోడీ పరిగణనలోకి తీసుకుంటారా? డోనాల్డ్ ట్రంప్‌తో ఆలింగనాల్లో అన్నీ మరచిపోతారా? అమెరికాకు అక్రమంగా వలస వచ్చిన వారిని వెతికి పట్టుకొని వారి దేశాలకు బలవంతంగా పంపటం ఇప్పటికే ప్రారంభమైంది. నిజానికి ఇది కొత్తేమీ కాదు, గతేడాది అక్రమంగా వలస వచ్చిన 90 వేల మంది భారతీయులను అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చాయి. 2022 నాటి సమాచారం ప్రకారం అక్కడ కోటీ పది లక్షల మంది అక్రమ వలసదారులు ఉన్నారు. వారిలో 48 లక్షల మంది పక్కనే ఉన్న మెక్సికో వారే. మూడింట రెండు వంతుల మంది మెక్సికో, లాటిన్ అమెరికా దేశాల వారే ఉన్నారు. ఎల్ సాల్వడార్ నుంచి 7.5 లక్షలు, భారత్ 7.25, గౌతమాలా 6.75, హొండురాస్ నుంచి 5.25 లక్షల వంతున ఉన్నారు. ఇలా వచ్చిన వారు వ్యవసాయం, హొటల్, ఇతర చిన్న చిన్న పనులు చేస్తున్నారు. వీరందరూ ఇప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉన్నారు. ఎప్పుడేం జరుగుతుందో తెలియని స్థితి. అయితే వీరితో పని చేయించుకొనే వారికి కూడా సమస్యే. ఒక్కసారిగా వీరంతా లేకపోతే ఏం చేయాలి? ఇప్పటికే అనేక ప్రాంతాల పొలాల్లో నిలువు మీద ఉన్న పంటలు దెబ్బ తిన్నట్లు వార్తలు వచ్చాయి. వలసదారుల సమస్య ఫెడరల్ ప్రభుత్వానిది, అయితే తమ నేత ట్రంప్ మెప్పు పొందేందుకు రిపబ్లికన్ పార్టీకి చెందిన ఫ్లోరిడా రాష్ట్ర గవర్నర్ (మన ముఖ్యమంత్రి మాదిరి) రాన్ డెశాంటిస్ హడావుడి చేస్తున్నాడు. ఆ రాష్ట్ర శాసన సభ్యులు తనకు సహకరించాలని కోరుతున్నాడు. ట్రంప్ సర్కార్ అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపేందుకు తీసుకున్న కార్యక్రమానికి సహకరించని స్థానిక ఉద్యోగులను ఇంటికి పంపే అధికారం తనకు కావాలని కోరుతున్నాడు. ఫ్లోరిడాలో ఉంటూ విదేశాలకు డబ్బు పంపేవారు వాటి వివరాలను అందచేయాలని, తద్వారా వారి వలస స్థితిని గుర్తించవచ్చంటున్నాడు. రాన్ డెశాంటిస్ తీరుతెన్నులను చూసి అనేక మంది అపహాస్యం చేస్తున్నారు. కొన్ని చట్టాలను చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల ఏర్పాటుకు పరిశీలించాలంటూ ఒక జర్నలిస్టు వ్యంగ్యంగా రాసినప్పటికీ అక్రమ వలసదారులను వెనక్కు పంపితే తలెత్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్ధం చేసుకోవచ్చు. వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి. ఫ్లోరిడాలో నమోదైన పౌరులకు ”పొలాల్లో పనిచేసే స్వేచ్ఛా చట్టం 2025” చేయాలి. తద్వారా పొలాల్లో మిరియాలు, చెరకు, ఇతర పంటలు ఎండి, చెడిపోకుండా ఎలా తీసుకురావాలో పౌరులకు శిక్షణ ఇవ్వాలి. ”దేశభక్తులైన ఈ కార్మికులకు” పొలాల్లోకి రాను పోను బస్‌లను ఏర్పాటు చేయాలి, అవసరం ఉన్నా లేకున్నా ప్రతి నాలుగు గంటలకు వారికి ఐదు నిమిషాల పాటు మంచి నీరు తాగేందుకు విరామం ఇవ్వాలి. పని చేసే సమయాల్లో తగిలే దెబ్బలు (వడదెబ్బ లేదా తలెత్తే మానసిక వత్తిడి)తో భూ యజమానులకు ఎలాంటి సంబంధం లేదని పనిచేసే వారు హామీ పత్రం మీద సంతకాలు చేయాలి. ఫ్లోరిడా చొరవలో సహాయకులు అనే పథకం కింద ఇళ్లలో పని చేసే వారికి నైపుణ్యాల శిక్షణ ఇవ్వాలి. హొటళ్లు కార్మికుల కొరత ఎదుర్కొంటున్నపుడు అత్యవసర పని చేసేందుకు సిద్ధంగా ఉండాలి. అతిథేయ రంగంలో వారికి వారం పాటు శిక్షణ ఇవ్వాలి.

మరుగుదొడ్లు శుభ్రం చేయటం, పరుపుల మీద దుప్పట్లు వేయటం, కార్పెట్ల మీద ఎలా పడిందో తెలియని మరకలను తుడిచివేయటం వాటిని వారు నేర్చుకోవాలి. ఈ దేశభక్తులైన ఫ్లోరిడియన్లు వలసదారులను పంపివేసినపుడు తలెత్తే కొరత లేకుండా ఆతిథ్య రంగంలో పని చేసేందుకు రాష్ట్ర గవర్నర్ క్లీన్ స్వీప్ రియాక్షన్ ఫోర్సుగా పని చేయాలి. శిక్షణ తరువాత వీరికి ప్రతిష్టాత్మక మాగా (మేక్ ఎగైన్ (గ్రేట్ అమెరికా) మెయిడ్ అనే హొదాతో అవార్డు ఇవ్వాలి. క్లీన్ ప్లేట్ ఫండ్ (కంచాలను శుభ్రం చేసేందుకు నిధి) ఏర్పాటు చేయాలి. రెస్టారెంట్ల నుంచి తొలగించిన వలస కార్మికుల వలన ఏర్పడే కొరత నివారణకు నమోదైన ఫ్లోరిడియన్లకు అంట్లు తోమే సేవలను అప్పగించాలి. రెస్టారెంట్లలో భోంచేసిన వారు తాము తిన్న ప్లేట్లను తామే కడిగితే అలాంటి వారికి బిల్లులో 20 శాతం రాయితీ ఇవ్వాలి. గమనిక కొత్తగా నియమితులైన కార్మికులు తొలగించిన వారి మాదిరి కష్టపడి పని చేస్తారని భావించకూడదు. తొలగించిన ఒక్కొక్క హైతియన్ లేదా గౌతమాల కార్మికుడి స్థానంలో ముగ్గురు అంట్లు తోమే అమెరికన్ పౌరులను నియమించాల్సి రావచ్చంటున్నారు. మామ్మల బెడ్ పాన్ మార్చేందుకు చొరవ పేరుతో సేవా పనికి సిద్ధం కావాలి. అక్రమ వలసదార్లను వెనక్కు పంపటాన్ని పండగ చేసుకుంటూ మంచాల మీద ఉన్న వృద్ధుల సేవకు సిద్ధం కావాలి. వారి పక్క బట్టలు మార్చటంతో పాటు బెడ్‌పాన్‌లు మార్చాలి. వృద్ధులను మంచాల మీదే ఉంచి పక్కలు మార్చడానికి సంబంధించి ఫ్లోరిడా రాష్ట్రం ఇచ్చే నూతన శిక్షణ కార్యక్రమం ఎంతో ఉద్వేగపరుస్తుంది. ఇంటి ఆవరణలో పెరిగే గడ్డి మొక్కలను సంరక్షించటం, ఎక్కువగా పెరిగిన వాటిని కత్తిరించటం, రాలిన ఆకులను తొలగించటం, ఇంట్లో వంటగది, బాత్‌రూమ్‌లో మార్పులు, మరమ్మతులు, కప్పుల నుంచి నీరు కారటం వంటి వాటిని కూడా స్వయంగా చేసుకుంటూ ఎంతో ఆనందాన్ని పొందవచ్చని మీరెప్పుడైనా అసలు ఊహించారా, ఇప్పుడు అలాంటి సదవకాశం వచ్చింది. ఈ క్రమంలో నిబంధనలను అతిక్రమించినా ఎలాంటి తనిఖీలు, జరిమానాలు ఉండవు. ఇది ఒక గోడ కూలిన శబ్దం కాదు, స్వేచ్ఛా ధ్వని సంకేతం!

# కులగణనలో మీ పేరు లేదా... అయితే... కాల్ చేయండి

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16, ష్ట్రంలో ఇవాళ్టి నుంచి మరోమారు సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే జరగనుంది. ఈనెల 28వ తేదీ వరకు సర్వే నిర్వహిస్తారు. గతేడాది నవంబర్ 6వ తేదీన కుల గణన సర్వేను ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. డిసెంబర్ 25వ తేదీ వరకు 50రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఫిబ్రవరి 4న అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన సర్వే వివరాలపై ప్రకటన చేశారు.రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన సర్వే ద్వారా 1,15,71,457 కుటుంబాలకుగాను 1,12,15,134 కుటుంబాలను (96.9శాతం) సర్వే చేయడం జరిగిందని, ఇంకా 3,56,323 (3.1శాతం) కుటుంబాలను సర్వే చేయలేదని ప్రభుత్వం చెప్పింది. అయితే, గతంలో నిర్వహించిన సర్వే సందర్భంగా వివరాలు ఇవ్వనివారు, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లినవారికోసం ప్రభుత్వం ఇవాళ్టి నుంచి ఈనెల 28వ తేదీ వరకు సర్వే నిర్వహించనుంది. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో 100శాతం జనాభాను కవర్ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఫోన్ చేస్తే మీ ఇంటికొస్తారు..

గతంలో నిర్వహించిన కులగణన సర్వేలో వివరాలు ఇవ్వని వారి వివరాలను ఈ సర్వేలో అధికారులు సేకరించనున్నారు. ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 040-21111111ను ఏర్పాటు చేశారు. ఈ నంబర్ కు ఫోన్ చేసిన వారి ఇళ్లకు ఎన్యూమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేసుకుంటారని అధికారులు తెలిపారు. ఇవాళ్టి నుంచి ఈనెల 28వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఫోన్ కాల్స్ చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎంపీడీవో, వార్డు కార్యాలయాలకు వెళ్లి కూడా ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలు నమోదు చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు.ప్రజా పాలనా సేవా కేంద్రాల ద్వారా కూడా మీ వివరాలను వెల్లడించొచ్చు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో, పట్టణ ప్రాంతాల్లోని వార్డు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలనా సేవా కేంద్రాలకు ప్రజలు వెళ్లి తమ వివరాలను అందించాలి. అలాకాకుంటే.. ఆన్ లైన్ లో ష్టబిబిజూ//బవవవజూఇబీతీలవఎ.ఇణణ.ణనీల.తిని అనే వెబ్ సైట్ నుంచి సర్వే ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకోవాలి. అందులో తమ కుటుంబ వివరాలను నమోదు చేసిన తరువాత ఆ ఫారాన్ని దగ్గరలోని ప్రజా పాలనా కేంద్రంలో సమర్పించాల్సి ఉంటుంది.

# ఉద్యోగం పొందడం అనేది ప్రతి ఒక్కరి జీవిత కల

## మీ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన.



పుట్టపర్తి మంగళకర జూనియర్ కాలేజీలో నిర్వహించిన జాబ్ మేళాకు హాజరైన 1600 మందికి పైగా అభ్యర్థులు . ఈ ఇంటర్వ్యూలు నిర్వహించిన 60 ప్రముఖ కంపెనీలు. పుట్టపర్తి :16 జీవితంలో ప్రతి మనిషి తొలి ఉద్యోగం పొందడమనేది ఒక గొప్ప అనుభూతిగా మిగిలిపోతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి మండలం జగరాజుపల్లి మంగళకర డిగ్రీ కళాశాల లో ఆదివారం పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల వారి సౌజన్యంతో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. జాబ్ మేళాకు ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ డి.ఎస్.పి విజయ్ కుమార్ పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి మంగళకర కళాశాలల సీఈవో బిందుజ చైర్మన్ సురేష్ ప్రిన్సిపల్ రమేష్ బాబు, జయచంద్రారెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే చే జ్యోతి ప్రజ్వలన గావించారు. జాబ్ మేళాకు పుట్టపర్తి నియోజకవర్గంలోని సుమారు 1600 మందికిపైగా నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు సుమారు 60 ప్రముఖ కంపెనీలు టెక్ మహీంద్రా, విప్రో ,అరవిందో ,నోకియా, పేటీఎం ,ఫోన్ పే ,ఎయిర్టెల్ ,ఐసిఐసిఐ ,జిఎంఆర్ ,జిజే సొల్యూషన్స్ ,హీరో కంపెనీతో పాటు ఇతర ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదవడం ఎంత ముఖ్యమో జీవితంలో ఉద్యోగం పొందడం కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రతి మనిషి తొలి ఉద్యోగం పొందడం జీవితంలో మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని అన్నారు. ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి ప్రత్యేక చొరవతో ఐదేళ్లలో టుమారో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో తాను స్వయంగా పుట్టపర్తి నియోజకవర్గ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా మెగా జాబ్ మేళా నిర్వహించి వివిధ కంపెనీల్లో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అందుకే మన పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతిభావంతులకు ఉద్యోగాలు కల్పించేందుకు సుమారు 60 కంపెనీలు ముందుకు వచ్చాయని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. భవిష్యత్తులో మన ఆంధ్రప్రదేశ్ ఐటి రంగంలోనే కాకుండా ఏఐ రంగంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అలాంటి నమ్మకం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఉన్నారనే విశ్వాసం రాష్ట్ర ప్రజానీకానికి ఉందన్నారు. వైజాగ్ మరో ఆర్థిక రాజధాని కాకుండా ఐటీ కేంద్రంగా భవిష్యత్ లో నిలుస్తుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగం పొంది తమ కలలను సాకారం చేసుకోవాలని నిరుద్యోగులను కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఎంతో డైనమిక్ యువ ఎమ్మెల్యే అని ఆమె హయాంలో నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమం ,అభివృద్ధి, కార్యక్రమాలు చేస్తూ ఇలా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తో కంపెనీలతో మాట్లాడి వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయనే నమ్మకం తమకు ఉందన్నారు. నియోజకవర్గ నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి కల్పన ధ్యేయంగా పనిచేస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభినందించారు.ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ, తను సామాన్య కుటుంబం నుంచి ఆర్డిఓ స్థాయికి వచ్చానంటే ప్రధాన కారణం చదివే అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి మంచి ఉద్యోగాన్ని పొందడం జీవిత ఆశయం అన్నారు. మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కు భారీగా తరలివచ్చిన నిరుద్యోగులకు ప్రముఖ కంపెనీలు ౧న ప్రాంతానికి వచ్చి ఉద్యోగాలు అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు.అందుకు మన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారికి,ఇక్కడికి విచ్చేసిన 60 కంపెనీల యాజమాన్య ప్రతినిధులకు ఆర్డీఓ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.డి.ఎస్.పి విజయ్ కుమార్ మాట్లాడుతూ, నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగము జీవితంలో బంగారు భవిష్యత్తు నిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామకోటి ఆదినారాయణ , పుట్టపర్తి మండల కన్వీనర్ విజయ్ కుమార్ ,మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, పీవీకే కే కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ఇంతియాజ్ ,కరీం , పీవీ కేకే కళాశాల ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ×పుట్టపర్తిలో పలు వివాహాలకు,గృహ ప్రవేశానికి హాజరైన మాజీ

# పుట్టపర్తి నియోజకవర్గానికి హంద్రీనీవా వర ప్రసాదం.

## 195 చెరువులకు నీళ్లు ఇవ్వడమే నా జీవిత ఆశయం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి .పుట్టపర్తి :16లహంద్రీనీవా ప్రాజెక్టు సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గానికి ఒక వర ప్రసాదమని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలంలో ని జగరాజు పల్లి వద్ద మంగళకర డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలోని రెండు నీటి రిజర్వాయర్లతో పాటు 193 చెరువులు నింపడమే నా జీవిత ఆశయమని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలోని అన్ని చెరువులను హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణాజిల్లాలతో నింపి రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే నా జీవిత సంకల్పం అన్నారు. కరువు ప్రాంతమైన సత్య జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టితో హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ,రాష్ట్రసాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారికి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అపర భగీరథుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రత్యేక చొరవతో రాయలసీమను మరో కోస్తా ఆంధ్రగా మార్చాలనే ఉద్దేశంతో హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం బుక్కపట్నం మండలంలోని జానకం పల్లి వద్ద రూ. 400 కోట్లతో హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులకు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ లైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గం లోని రైతులు చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బీ ఆర్ ఎస్ కు భారీ షాక్.

## కాంగ్రెస్ లో చేరిన జూలపల్లి మాజీ ఎంపీపీ, పలువురు నాయకులు.. కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపలిప్రజాబలం ప్రతినిధి;** బీ ఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆపార్టీకి చెందిన జూలపల్లి మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి, పలువురు నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అమ చేస్తున్న సంక్షేమ పథకాల ఆకర్షితులై జూలపల్లి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం ఎలిగెడు మండలం శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే . చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూలపల్లి మండల మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రామ్ గోపాల్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, గాండ్ల చంద్రయ్య, ముప్పిడి శ్రీనివాస్ కు ఎమ్మెల్యేకాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...ఈనెల 27న జరగనున్న కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎలిగేడు మండలం శివపల్లి ఆయన నివాసంలో ఆదివారం మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని, ప్రజల సమస్యలు తెలిసిన కాంగ్రెస్ అభ్యర్థికి పట్టభద్రులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇతరులకు ఓటువేసి వృధా చేసుకోవద్దని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ప్రచారంలో భాగంగా ఈనెల 17న పెద్దపల్లి సమీపంలోని బంధంపల్లి స్వరూప గార్డెన్ లో ఉదయం 10:00గంటలకు నిర్వహించే సమావేశానికి పెద్దపల్లి నియోజక వర్గంలోని పట్టభద్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. సదస్సుకు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘసాని రాజారాంరెడ్డి , గంగిపెల్లి చొక్కయ్య ,అలకొండ అనంతరెడ్డి ,దాడి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పొరుగు దేశాలలో మైనారిటీల పట్ల ప్రవర్తన: భారతీయ ముస్లింలు మరియు ఇస్లాం మతానికి సంబంధించిన చిక్కులు

బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ వంటి దేశాల్లో మతపరమైన మరియు జాతిపరమైన మైనారిటీల పట్ల వ్యవహరించడం చాలా కాలంగా మానవ హక్కుల న్యాయవాదులకు, పండితులకు మరియు విధాన నిర్ణేతలకు ఒకేలా ఉంది ఈ దేశాలలో, బంగ్లాదేశ్లోని హిందువులు మరియు పాకిస్తాన్లోని షియా ముస్లింలు వంటి మైనారిటీలు- తరచుగా వివక్ష, ఉపాంత్రీకరణ మరియు హింసను కూడా ఎదుర్కొంటు ఉన్నారు ఈ ప్రవర్తన ఇస్లాం యొక్క ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా పొరుగున ఉన్న భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజాలకు గణనీయమైన ప్రభావాలను కలిగిస్తుంది..

ప్రధానంగా ముస్లిం దేశమైన బంగ్లాదేశ్లో, హిందూ సమాజం గణనీయమైన మైనారిటీని కలిగి ఉంది. అయితే, హిందువులు సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ అట్టడుగున సుదీర్ఘ చరిత్రను ఎదుర్కొన్నారు.

ముఖ్యంగా రాజకీయ అశాంతి సమయంలో బలవంతపు మతమార్పిడులు, దేవాలయాలపై దాడులు మరియు హిందూ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి నివేదికలు విస్తృతంగా ఉన్నాయి. 2001 సార్వత్రిక ఎన్నికలు మరియు ఆ తర్వాత హిందువులపై హింస పెరగడం రాజకీయ ఉద్రిక్తత క్షణాల్లో మైనారిటీలు ఎలా లక్ష్యంగా చేసుకున్నారనేదానికి ఒక ప్రముఖ ఉదాహరణ. ఈ పరిస్థితి ఇటీవలి సంవత్సరాలలో కొనసాగుతోంది. హిందువులు మూక హింస, మత అసహనం మరియు చట్టపరమైన వివక్షకు గురవుతున్నారు. బంగ్లాదేశ్ లౌకిక రాజ్యాంగం ఉన్నప్పటికీ, దేశం దాని ముస్లిం-మెజారిటీ గుర్తింపుతో బహుత్వ సమాజం యొక్క ఆదర్శాలను పునరుద్ధరించడంలో పోరాడుతోంది. హింస నుండి మైనారిటీలను రక్షించడానికి లేదా పౌరులందరికీ సమాన రక్షణ హక్కులను నిర్ధారించడానికి ప్రభుత్వం తగినంతగా చేయడం లేదని తరచుగా విమర్శించబడింది. మైనారిటీ హక్కులను పరిరక్షించడంలో ఈ వైఫల్యం పాల్గొన్న వ్యక్తులకు హాని కలిగించడమే కాకుండా పాలక మెజారిటీ రాజకీయ మరియు సామాజిక ఎజెండాకు మత సహనం ద్వితీయమైనదనే సందేశాన్ని కూడా పంపుతుంది. బంగ్లాదేశ్లో ఇటీవలి పరిణామాల కారణంగా ఈ సమస్యలన్నీ మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. ముఖ్యంగా ఇస్కాన్ ఆలయం నుండి పూజారుల పట్ల వ్యవహరించేవి మతపరమైన మైనారిటీలు, ముఖ్యంగా షియా ముస్లింలు గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటున్న పాకిస్థాన్లో, ఇస్లామిక్ రిపబ్లిక్ గా తనను తాను గుర్తించుకునే దేశమైన పాకిస్థాన్లో ఇలాంటి సమస్యలు కనిపిస్తాయి. ఇస్లాంలో షియా ఇస్లాం ఒక ప్రధాన శాఖ అయినప్పటికీ, పాకిస్తాన్ యొక్క సున్నీ మెజారిటీ షియా ముస్లింలను దశాబ్దాలుగా హింస. బహిష్కరణ మరియు అట్టడుగున ఉంచింది. తరచుగా తీవ్రవాద సున్నీ గ్రూపులచే ఆజ్యం పోసిన మతోన్మాదా హింస, లక్షిత దాడుల్లో వేలాది మంది షియా ముస్లింల మరణాలకు దారితీసింది. అషూరా ఊరేగింపుల సమయంలో షియా ఆరాధకుల ఊచకోత, షియా మసీదులపై బాంబు దాడులు మరియు ఖైబర్ పఖుంఖ్వా ప్రావిన్స్లో షియా యాత్రికులపై దాడులు షియాలు అనుభవించే విపరీతమైన వివక్షకు కొన్ని ఉదాహరణలు మాత్రమే శారీరక హింసతో పాటు, పాకిస్తాన్లోని షియా ముస్లింలు సామాజిక మరియు ఆర్థిక బహిష్కరణను కూడా ఎదుర్కొంటారు. ప్రభుత్వం, సైన్యం మరియు ఇతర ప్రభుత్వ సంస్థలలో ముఖ్యమైన స్థానాలకు వారు తరచుగా నిరాకరించబడతారు. పాకిస్తాన్లోని అనేక ప్రాంతాల్లో, షియా మతపరమైన ఆచారాలను అనుమానంతో చూస్తారు మరియు షియాగా గుర్తించే వ్యక్తులు తరచుగా వేధింపులు లేదా సామాజిక బహిష్కరణను ఎదుర్కొంటారు. పాకిస్తాన్లో షియా ముస్లింలను అట్టడుగున చేయడం చాలా సమస్యాత్మకమైనది. ఎందుకంటే ఇది ఇస్లాం యొక్క సమగ్ర స్వభావానికి వ్యతిరేకంగా ఉంటుంది, ఇది ముస్లిం ఉమ్మా (కమ్యూనిటీ)లోని వివిధ వర్గాల శాంతియుత సహజీవనాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ వివక్ష సమాజాన్ని అస్థిరపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉన్న న్యాయం మరియు సమానత్వం యొక్క ఖురాన్ సూత్రాలకు విరుద్ధమైన మతోన్మాదం యొక్క దోరణి కి దోహదం చేస్తుంది.

ఈ ముస్లిం-మెజారిటీ దేశాలలో మైనారిటీలను వేధించడం ప్రభావిత వర్గాలకు హాని కలిగించడమే కాకుండా ఇస్లాం యొక్క వక్రీకరించిన చిత్రాన్ని కూడా చిత్రీకరిస్తుంది. ఇస్లాం, దాని సారాంశంలో, శాంతి, సహనం మరియు మతపరమైన మైనారిటీల రక్షణ కోసం వాదిస్తుంది. వారి విశ్వాసంతో సంబంధం లేకుండా ఇతరుల పట్ల న్యాయం మరియు దయ యొక్క ప్రాముఖ్యతను ఖురాన్ స్పష్టంగా నొక్కి చెబుతుంది. ముహమ్మద్ ప్రవక్త ఇలా చెప్పినట్లు నివేదించబడింది. "ఒక వ్యక్తిని (ముస్లిమేతరులను) చంపేవాడు స్వర్గం యొక్క సువాసనను వాసన చూడడు."

అయితే అధికారంలో ఉన్నవారి చర్యలు తరచుగా రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని ఉపయోగించడం, ఈ బోధనలను కప్పివేసాయి. మైనారిటీ సమూహాలు హింసను ఎదుర్కొన్నప్పుడు, అది ఇస్లాం అసహనం మరియు వైవిధ్యానికి విరుద్ధంగా ఉందనే భావనను సృష్టిస్తుంది. ఈ ప్రతికూల చిత్రం ప్రపంచవ్యాప్తంగా శాశ్వతంగా ఉంది. ఇది పాశ్చాత్య మరియు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో ముస్లింలను గుర్తించే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. ఇస్లాం తరచుగా తీవ్రవాదం, అసహనం మరియు మతపరమైన హింసతో ముడిపడి ఉంటుంది. అయినప్పటికీ ఈ చర్యలు మతం యొక్క ప్రధాన విలువలకు నేరుగా విరుద్ధంగా ఉన్నాయి. భారతదేశం, దాని పెద్ద ముస్లిం జనాభాతో, సంక్లిష్టమైన స్థితిలో ఉంది. ప్రధానంగా హిందూ దేశంలో గణనీయమైన మైనారిటీగా ఏర్పడిన భారతీయ ముస్లింలు, పొరుగు దేశాలలోని ముస్లింల చర్యలు మరియు ప్రవర్తన కారణంగా తరచుగా పరిశీలనకు గురవుతారు. బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ వంటి దేశాలలో అతివాద గ్రూపుల చర్యలు మరియు మైనారిటీల పట్ల తరచుగా ప్రవర్తించడం ద్వారా మీడియాలో ఇస్లాం యొక్క ప్రతికూల చిత్రణ, ప్రధానంగా హిందూ సమాజంలో భారతీయ ముస్లింలు ఏదో ఒక విధంగా స్థానానికి దూరంగా ఉన్నారనే మూస పద్ధతులను బలపరుస్తుంది. ఇది ముస్లిం వ్యతిరేక వాక్చాతుర్యాన్ని పెంచడానికి దారితీసింది మరియు అనుమానం, అపనమ్మకం యొక్క వాతావరణాన్ని పెంపొందించింది. అనేక విధాలుగా, ముస్లిం-మెజారిటీ దేశాలలో ముస్లింల చర్యలు-బంగ్లాదేశ్ లో హిందువులను హింసించినా లేదా పాకిస్తాన్లో షియాలపై మతపరమైన హింస అయినా- ఇస్లాం అనహనం యొక్క మతం అనే కథనానికి దోహదం చేస్తుంది. ఇది భారతీయ ముస్లింలను కష్టతరమైన స్థితిలో ఉంచుతుంది. అక్కడ వారు బహువచనం, శాంతి మరియు సహజీవనం యొక్క విలువలకు తమ నిబద్ధతను నిరంతరం పునరుద్ఘాటించాలి.

భారతీయ ముస్లింలు, ముస్లిం ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో జరిగే తీవ్రవాద చర్యల నుండి తమను తాము దూరం చేసుకోవడానికి కృషి చేయాలి. వారు తమ తోటి ముస్లింల నుండి వేరుచేయుట అయినందున కాదు, ఇస్లాం యొక్క నిజమైన ఆత్మ సహనం మరియు అన్ని విశ్వాసాలను గౌరవించడంలో ఉందని వారు విశ్వసిస్తారు. భారతదేశ లౌకిక రాజ్యాంగం ముస్లింలు మరియు ఇతర మైనారిటీలు శాంతియుతంగా సహజీవనం చేయడానికి ఒక వేదికను అందిస్తుంది. అయితే ఈ దుర్బలమైన సహజీవనం తరచుగా ఇతర దేశాలలోని వ్యక్తులు లేదా సమూహాల చర్యల వల్ల బెదిరింపులకు గురవుతుంది. బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ వంటి ముస్లిం-మెజారిటీ దేశాలలో మైనారిటీల పట్ల వ్యవహరించే విధానం ఇస్లాం సూత్రాలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఎలా భావించబడుతున్నారనే దానిపై కూడా చాలా ప్రభావం చూపుతుంది. వివక్ష, మతపరమైన హింస మరియు మత అసహనం ఇస్లాం యొక్క ప్రతిష్టను దెబ్బతీస్తాయి. భారతదేశం మరియు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోని ముస్లింలు ఇస్లాం యొక్క నిజమైన బోధనల కోసం వాదించడం కష్టతరం చేస్తుంది. ముస్లిం-మెజారిటీ దేశాలు తమ విశ్వాసంతో సంబంధం లేకుండా ప్రజలందరి పట్ల న్యాయం, సహనం మరియు కరుణ వంటి ఖురాన్ సూత్రాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఈ అంతర్గత సమస్యలను పరిష్కరించడం ద్వారా మాత్రమే ముస్లిం ప్రపంచం తన ప్రతిష్టను సరిదిద్దుకోవడం మరియు వివిధ వర్గాల మధ్య నమ్మకాన్ని పునర్నిర్మించడం ప్రారంభించగలదు.-రేషన్ ఫాతిమా, మాస్టర్ ఇన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ,

# జీవనశైలి మార్పులతో వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంచుకోలేమా!

కొత్త సంవత్సరాలు వస్తున్నాయి, పోతున్నారు. కోటి ఆశల మూటలు తోడ్కొని వస్తూనే ఉన్నాయి. వ్యక్తిగత, సామాజిక, వృత్తిపరమైన, కుటుంబపరమైన బాధ్యతలతో జీవితం పయనిస్తున్నది. వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఇతర రంగాల్లో ముందుకు పోగలుగుతాం. వ్యక్తిగత శారీరక, మానసిక ఆరోగ్యానికి తీసుకోవలసిన నిర్ణయాలను నేడైనా సదృఢ కంపల్పంతో తీసుకుందాం. మన జీవనశైలిని మరింత సానుకూల దిశగా దశల వారీగా మార్చుకుందాం, ఆరోగ్య సౌభాగ్యాలను పెంచుకుందాం. మనం తీసుకోవలసిన లక్ష్యాలు అతి క్లిష్టమైనవి లేదా అతి సులభమైనవిగా ఉండకూడదు. అసాధ్యమైన లక్ష్యాలను ఎంచుకున్నపుడు వైఫల్యాలు వెక్కిరించి మానసిక విశ్వాసం సన్నగిల్లుతుంది. అతి స్వల్ప లక్ష్యాలను ఎంచుకున్నపుడు మన శక్తి సామర్థ్యాలు పూర్తిగా వినియోగపడవు. నేటి అసౌకర్యం రేపు సానుకూల సౌకర్యంగా మారి మన జీవనశైలిని సుసంపన్నం చేయాలి. దినచర్యను నిశితంగా పరిశీలిద్దాం. అవసరమైన స్వల్ప మార్పులను చేసుకుందాం. మన కండర, మానసిక ఆరోగ్యానికి వేకువ జామున నిద్ర లేచే ప్రయత్నం చేద్దాం. ఉదయ భానుడి కిరణాలు సోకుతున్న వేళల్లో సైక్లింగ్, వాకింగ్ లేదా స్విమ్మింగ్, జాగింగ్, యోగా, ప్రాణాయామం, లేదా ధ్యానం చేయడానికి సమయం కేటాయిద్దాం. నిన్నటి కన్న నేడు కుటుంబంతో గడిపి సమయాన్ని పెంచుదాం. మన ఆదాయ వ్యయాలను అధ్యయనం చేసి అనవసర వ్యయాలను తగ్గిస్తూ పొదుపుకు పట్టం కడదాం. ప్రతి రోజు సరైన నిద్రకు తగు సమయాన్ని కేటాయిద్దాం. నిద్ర లేమి సమస్య పలు అనారోగ్యాలకు హేతువు అవుతుందని తెలుసుకుందాం. మన ఎదుగుదలకు ఉపకరించే నూతన అభిరుచులను పెంచుకోవడానికి కొత్త వ్యక్తులతో లేదా సృజనశీల సమూహాలతో సంబంధాలను పెంచుకుందాం. పొగ లేదా మద్యం తాగే అలవాటుగా వారు దానిని నేడైనా తగ్గించడానికి కఠిన నిర్ణయాలు తీసుకొని అమలు పరుద్దాం. పీచు పదార్థాలు అధికంగా ఉన్న శాకాహారాలను మన మెనూలో చేర్చుదాం. ఏడాదిలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షకు చేసుకునే అలవాటును ప్రారంభిద్దాం. మన ఇంటి లేదా కార్యాలయ లేదా విద్యాలయ ప్రాంగణాల్లో ఒకటి లేదా అంత కన్న ఎక్కువ మొక్కలను దత్తత తీసుకొని వాటి ఆలనాపాలనా చూసుకుంటూ మానసిక సంతోషాన్ని పెంచుకుందాం. మన ఇంటికి లేదా కార్యాలయానికి చేరుకోవడానికి లిఫ్ట్కు బదులు మెట్ల మార్గాలను ఎంచుకొని ఆరోగ్యాలను పదిల పరుచుకుందాం. ఏడాదిలో కనీసం రెండు సార్లు సెలవుల్లో కొత్త ప్రదేశాలను దర్శించడానికి ప్రయాణ ప్రణాళికలు అమలు పరుద్దాం. మనం ప్రేమించే వ్యక్తులతో పాటు మనల్ని ప్రేమించే వ్యక్తులతో గడపడానికి కొంత సమయం కేటాయిద్దాం. రోజు దాదాపు 4 లీటర్ల నీటిని తాగడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి కఠిన నిర్ణయాలను నేటి రోజున తీసుకుందాం. అమలు పరచవలసిన నూతన జీవనశైలి మార్పుల గూర్చి స్పష్టమైన నిర్ణయాలు తీసుకుందాం, మన సంపూర్ణ ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని రుజువు చేద్దాం.

# రాజకీయంగా, వ్యక్తిగతంగా డ్యామేజ్ చేతులారా... చేజూతులారా

విజయవాడ, ఫిబ్రవరి 16, తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ లో ఉండే మొదటి పేర్లలో కొడాలి నాని, వల్లభనేని వంశీ పేర్లు ఉంటాయి. ఈ ఇద్దరు మాజీ తెలుగుదేశం పార్టీ నేతలు రాజకీయం చేయలేదు. వ్యక్తిగత శత్రుత్వం పెంచుకుంది. రాజకీయాల్లో మాట్లాడకూడని మాటల్ని మాట్లాడారు. చంద్రబాబును, ఎన్టీఆర్ కుటుంబాన్ని ఘోరంగా అవమానించారు. చంద్రబాబును మానసికంగా దెబ్బతీయడానికి వైసీపీ అధినేత పన్నిన వ్యూహం అదని వైసీపీ వర్గాలు చెబుతాయి కానీ టీడీపీకి మాత్రం వారిద్దరూ మోస్ట్ వాటెంట్ టార్గెట్ అయ్యారు. అయితే ఎన్నికల్లో ఇద్దరు భారీ తేడాతో ఓడిపోయి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కనిపించను కూడా కనిపించడం లేదు. తెర వెనుక రాజకీయం చేస్తున్నారు. దీంతో వంశీ దొరికిపోయారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి, కార్లు తగులబెట్టడం వంటివి అప్పట్లో సంచలనం సృష్టించాయి. వల్లభనేని వంశీ దగ్గరుండి ఆ దాడిని మానిటర్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసును వైసీపీ హయాంలో నామమాత్రంగా నమోదు చేయడమే కాకుండా టీడీపీ నేత అయిన పట్టాభిపైనే కేసులు పెట్టి జైలుకు పంపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన సీసీ ఫుటేజీ ఆధారంగా కేసులు పెట్టారు. సత్యవర్ధన్ అనే టీడీపీ ఆఫీసులో పని చేసే ఉద్యోగి ఫిర్యాదులో అట్రాసిటీ కేసులు పెట్టారు. ఈ కేసులో వంశీ ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు.అయితే అసలు కేసే లేకుండా చేసేందుకు సత్యవర్ధన్ ను ట్రాప్ చేసి.. కోర్టులో నేరుగా వాంగ్మూలం ఇప్పించడంతో టీడీపీని రెచ్చగొట్టినట్లయింది. వెంటనే .. అసలేం జరిగిందో ఆరా తీసి.. పోలీసులు వంశీని అరెస్టు చేసేశారు. మామూలుగా జోక్యం చేసుకోకుండా ఉంటే పోలీసులు తొందరపడేవారు కాదేమో కానీ.. చాన్స్ ఇవ్వడంతో అరెస్టు కావాల్సి వచ్చింది. తర్వాత కొడాలి నాని అనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. వంశీ కంటే ఎక్కువగా కొడాలి నాని పై టీడీపీ క్యాడర్ కు కోపం ఉంది. ఆయనపై గుడివాడలో పలు కేసులు నమోదయ్యాయి. అరెస్టు చేయాలనుకుంటే పెద్ద విషయం కాదు. కానీ కొడాలి నాని ఎక్కడ ఉన్నారో బయటకు తెలియడం లేదు. అరెస్టు విషయంలో కక్ష సాధింపులు అనే మాట రాకుండా ఉండేందుకు ప్రభుత్వం కూడా సరైన సమయం కోసం చూస్తోంది. కొడాలి నాని కూడా తెర వెనుక ఏదైనా రాజకీయాలు చేస్తూంటే.. ఆయనను కూడా పట్టేసుకుని అరెస్టులు చేసే అవకాశాలు ఉన్నాయి. వైసీపీ ఓడిపోవడానికి ప్రధాన కారకుల్లో వైసీపీ నేతలు కూడా వంశీ, కొడాలి నాని పేరు చెబుతారు. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి వైసీపీపై ప్రజల్లో అసహ్యం పెరిగేలా చేశారని అంటారు. అందుకే వీరి అరెస్టు విషయంపై వైసీపీ క్యాడర్ లో ఎలాంటి స్పందన లేదు. కొంత మంది నేతలు మాత్రం ప్రెస్మీట్లలో ఖండించారు. అధినేత జగన్మోహన్ రెడ్డి నుంచి మాత్రం ఎలాంటి ఖండన ప్రకటన రాలేదు. అన్యాయం అని ట్వీట్ కూడా చేయలేదు. దీంతో వంశీ విషయంలో జగన్ సపోర్టు ఉండదని భావిస్తున్నారు. పార్టీ పరంగా సపోర్టుగా కొంత మంది నేతలు మాట్లాడుతున్నారు. కానీ అధ్యక్షుడు వెంటనే స్పందించకపోవడం వంశీకి ఇబ్బందే. రేపు కొడాలి నానికి ఇదే పరిస్థితి ఎదురయితే.. వారు రాజకీయంగానే కాదు.. వ్యక్తిగతంగానూ నష్టపోయినట్లే.

ఆ ఒక్క ఇన్సిడెంటే

ఉమ్మడి కృష్ణాజిల్లా గన్నవరానికి చెందిన వల్లభనేని వంశీ తన స్నేహితుడు కొడాలి నాని ద్వారా ఎన్టీఆర్ కు సన్నిహితుడు అయ్యాడు. ఆయన రికమండేషన్తో 2009లో టీడీపీ నుండి విజయవాడ ఎంపీగా పోటీ చేశాడంటారు. కానీ అప్పటి కాంగ్రెస్ నేత లగడపాటి రాజగోపాల్ చేతిలో ఓడిపోయినా 2014లో గన్నవరం ఎమ్మెల్యే గా గెలిచారు. టీడీపీకి నమ్మకమైన లీడర్ గా పనిచేశారు. అయితే 2019 నాటికి ఆయన్లో మార్పు వచ్చింది. స్నేహితుడు కొడాలి నాని వైసీపీ లోకి వెళ్లడం, ఎన్టీఆర్ టీడీపీ కార్యక్రమాలకు దూరం గా ఉండడంతో వంశీ కూడా పార్టీ వీడతారనే ప్రచారం జరిగింది. పాదయాత్రలో ఉన్న వైసీపీ అధినేత జగన్ ను విష్ చేయడం టీడీపీలో సంచలనం సృష్టించింది. అయినప్పటికీ ఆయన 2019 ఎన్నికల్లో టీడీపీ నుండే గన్నవరం ఎమ్మెల్యేగా గెలిచారు. జగన్ ప్రభావాన్ని తట్టుకుని కూడా టిడిపి నుంచి గెలిచిన అతి కొద్ది మంది ఎమ్మెల్యేలలో ఆయన ఒకరు. అదిగో అప్పటినుంచే ఆయనలో మార్పు వచ్చింది.లోకల్ గా ఉండే టిడిపి నేతలతో గొడవపడడం.. తనకంటూ వర్గాన్ని మైంటైన్ చేయడం ఆయనపై పార్టీలో అనుమానాలను సృష్టించింది. మరోవైపు తనపై వస్తున్న వ్యతిరేక వార్తలకు లోకేష్ అనే అనుమానం వంశీలో మొదలైంది. దానితో జగన్ అభిమానిగా మారి టిడిపికి రాజీనామా లేఖ ఇచ్చి అసెంబ్లీలో వైసీపీకి మద్దతుదారుగా మారిపోయాడు. పోనీ అలా కొనసాగినా టిడిపి నుంచి ఇంతటి వ్యతిరేకత వచ్చేది కాదేమో. కానీ చంద్రబాబుపై విపరీతమైన దుర్భాషలతో విమర్శలు గుప్పించేవారు. ఇది పార్టీ శ్రేణులను షాక్ కు గురి చేసింది. రాజకీయ జన్మనిచ్చిన పార్టీపై ఈ స్థాయిలో అంతకు ముందు ఎవరూ విమర్శలు చేయలేదు. రాజకీయాల్లో పార్టీని విమర్శించడం...పార్టీలో చేరడం అనేది సహజమే కానీ వదిలి వచ్చిన పార్టీ అధినేతపై ఇంతటి వ్యక్తిగత స్థాయిలో తిట్లు, దుర్భాషలు గుప్పించింది వంశీ, కొడాలి నానినే అని టిడిపి శ్రేణులు ఇప్పటికీ అంటుంటాయి.ఇక ఒకానొక దశలో అప్పటి ప్రతిపక్షనేత, ఇప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిపై వల్లభనేని వంశీ చేసిన ఆరోపణల గురించి నోటితో చెప్పలేని పరిస్థితి. ఏకంగా అసెంబ్లీ వేదిక గా జరిగిన ఆ సంఘటనలో వల్లభనేని వంశీ సహా, కొడాలి నాని, ద్వారం పూడి చంద్రశేఖర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉన్నారని టిడిపి ఆరోపించింది. సుదీర్ఘ రాజకీయ అనుభం ఉన్న చంద్రబాబు కన్నీళ్లు పెట్టుకుని ఏడ్చింది ఆరోజే. అసెంబ్లీని ఉద్దేశించి "ఇది గౌరవ సభ కాదు.. కౌరవ సభ " అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడూ గంభీరంగా ఉండే చంద్రబాబుని ఆ విధంగా చూసి టిడిపి శ్రేణులే కాకుండా రాష్ట్రం మొత్తంగ్ర్భాంతి చెందింది.అప్పటినుంచి టిడిపి శ్రేణులు కార్యకర్తల దృష్టిలో వల్లభనేని వంశీ ఒక శత్రువుగా మారిపోయారు. ఈలోపు గన్నవరం టిడిపి ఆఫీస్ పై 2023లో జరిగిన దాడిలో వల్లభ నేని వంశీ నిందితుడు గా కేసు ఎదుర్కోవాల్సి వచ్చింది. కానీ అధికార పార్టీ మద్దతు ఉన్న ఎమ్మెల్యే కావడంతో ఆ కేసు పెద్దగా ముందుకదల్లేదు. కానీ ఏకంగా జన్మనిచ్చిన పార్టీ ఆఫీస్ పైన దాడి చేయించిన ఆరోపణలు టిడిపి శ్రేణుల్లో వంశీపై ద్వేషాన్ని మరింత పెంచాయి. తన తల్లిని దూషించిన వంశీని వదిలేది లేదంటూ 2024 ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో వైసీపీ తరఫున గన్నవరం నుండి పోటీ చేసిన వంశీ పరాజయం పాలయ్యారు. దాంతో వెంటనే వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని టిడిపి శ్రేణులు భావించాయి. ఈలోపు కేసు నుంచి తప్పించుకోవడానికి గన్నవరం టిడిపి ఆఫీస్ లో డిటిపి ఆపరేటర్ గా పని చేసిన సత్య వర్ధన్ ను వంశీ కిడ్నాప్ చేశారని కొత్త కేసు దాఖలైంది. 2023 నాటి గన్నవరం టిడిపి ఆఫీస్ ధ్వంసం కేసులో పిటిషన్ వేసింది ఈ సత్య వర్ధన్. ఆ పిటిషన్ వెనక్కు తీసుకోవాలని సత్య వర్ధన్ ను వంశీ కిడ్నాప్ చేసి బెదిరించారని అందుకే అతను ఆ సంఘటనలో తనకు ఏమీ తెలియదని కోర్టు ముందు మాట మార్చాడు అనేది ప్రస్తుతం వంశీ పై దాఖలైన కొత్త కేసు. ఈ కేసులోనే వంశి అరెస్టు కావడంతో గన్నవరంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.తమ పార్టీ అధినేత సతీమణిని అసెంబ్లీ సాక్షిగా దుర్భాషలాడిన మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టు కావడం తమకెంతో ఆనందం అని వాళ్ళు చెప్తున్నారు. గన్నవరం ప్రస్తుత ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు వల్లభనేని వంశీ కి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. పార్టీల పరిధులు దాటి వ్యక్తిగత స్థాయిలో వాళ్ళ మధ్య శత్రుత్వం నెలకొంది. దానితో ప్రత్యేకించి మరీ యార్లగడ్డ వెంకట్రావు అనుచరులు కార్యకర్తలతో కలిపి వంశీ అరెస్టు పట్ల సంబరాలు చేస్తున్నారు. వంశీ అరెస్టుతో టిడిపిలో ఇంతటి పండుగ వాతావరణం నెలకొనడానికి ఆయనపై ఆ పార్టీ శ్రేణుల్లో ఇంతటి కోపం కలగడానికి కేవలం వల్లభనేని వంశీ అడ్డు అదుపు లేని మాట తీరే కారణమని టీడీపీ వర్గీయులు చెబుతున్నారు.

# రాహుల్ గాంధీ కులం తెలియదనడం సిగ్గు చేటు.

## బీజేపీ భూ స్త పి తం కాక తప్పదు.

## హాఫీజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్.



**ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కులం తెలియదు అని అనడం సిగ్గు చేటు అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సాబ్ విమర్శించారు, అన్ని వర్గల కోసం రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటం వారికి నచ్చడం లేదు అని ఆయన అన్నారు, కాబోయే ప్రధాని రాహుల్ గాంధి అని తెలిసి నెహ్రూ కుటుంబాన్ని బీజేపీ నేతలు కించ పరుచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు, కుల మత రాజకీయం చేసే బీజేపీ భూస్థాపి తం కాకా తప్పదని ఆయన అన్నారు, రాహుల్ గాంధీ గారి కులం పండిట్ బ్రాహ్మణ కులం అని అన్నారు.

# విశాఖపట్టణంలో మెట్రో పనులు ఆరంభం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 16, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టుపై ఫుల్ ఫోకస్ పెట్టింది. విజయవాడలో మెట్రో కోసం భూసేకరణ కోసం కసరత్తు చేస్తున్నారు. విశాఖపట్నంలో కూడా డబుల్ డెక్కర్ తరహాలో ప్రభుత్వం భూసేకరణకు అడుగులు వేస్తోంది. విశాఖపట్నం మెట్రో రైలు మొదటి దశలో మూడు కారిడార్లలోని 46.23 కిలోమీటర్లలో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం 99.75 ఎకరాల భూమి అవసరమని మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రతిపాదించి కలెక్టరేట్‌కు వివరాలను పంపించారు.మొదటి దశ ప్రాజెక్టులో భాగంగా స్టీల్‌ప్లాంట్-కొమ్మాది (34.40 కిమీ.. 29 స్టేషన్లు), తాటిచెట్లపాలెం-చినవాల్తేరు ( 6.75 కిమీ.. 7 స్టేషన్లు), గురుద్వారా-పాత పోస్టాఫీసు (5.08 కిమీ.. ఆరు స్టేషన్లు) మార్గాల్లో మెట్రో రైలు పట్టాలెక్కనుంది. ఈ మార్గాల్లో ఎక్కడ భూమి అవసరమో విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి సమాచారం వచ్చింది. దీంతో భూములను గుర్తించేందుకు సర్వే చేయనున్నారు. ఈ భూసేకరణ కోసం డిప్యూటీ కలెక్టరు ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్లతో ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. త్వరలోనే ఈ బృందం సర్వే ప్రారంభించనున్నారు.విశాఖపట్నం మెట్రో రైలు కోసం మొత్తం భూసేకరణలో ప్రభుత్వ భూమి ఉండేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. మెట్రో స్టేషన్లు నిర్మించే ప్రాంతంలో మాత్రం ప్రైవేట్ స్థలం అవసరం.. అక్కడ ప్రైవేట్ స్థలాన్ని సేకరించనున్నారు. విశాఖ రూరల్, గాజువాక, మహారాణిపేట, సీతమ్మధార మండలాల పరిధిలో 42 మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.. ఈ మండలాల పరిధిలో ప్రైవేటు స్థలం అవసరమవుతుంది అంటున్నారు. మెట్రో రైలు కార్పొరేషన్ నుంచి వచ్చిన వివరాల మేరకు భూమిని సేకరిస్తామంటున్నారు అధికారులు.ఇదిలా ఉంటే తొలి దశలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 47.75 ఎకరాలు, పోర్టుకు చెందిన 36 ఎకరాలు, రైల్వే భూమి నాలుగు ఎకరాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించి మూడు ఎకరాలు, ప్రైవేటు భూమి తొమ్మిది ఎకరాలు భూమి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తం మీద విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి కీలక ముందడుగు పడింది.

# గుంటూరులో కొత్త వైరస్

గుంటూరు, ఫిబ్రవరి 16 ఏపీ గుంటూరులో కొత్త వైరస్ విజృంభిస్తోంది. జీజీహెచ్‌లో 'గులియన్ బారి సిండ్రోమ్ బాధితులు పెరుగుతున్నారు. ఈ ఉదయం ఒకరికి సోకినట్లు వెల్లడించిన వైద్యులు మధ్యాహ్నం వరకు మరో 6 కేసులు నమోదైనట్లు తెలిపారు.

మొత్తం 7గురు జీబీఎస్ వ్యాధి బారినపడ్డట్లు వెల్లడించారు.ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా ఒకరు వెంటిలేటర్‌పై, మరొకరు ఐసియులో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. సాధారణ వార్డులో చికిత్స పొందిన ఐదుగురు బాధితుల్లో చికిత్స అనంతరం ఇద్దరినీ డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే జీజీహెచ్‌కు వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిష్ణబాబు బాధితులు సంఖ్య పెరగటంతో అధికారులు, వైద్య బృందాన్ని అప్రమత్తం చేశారు. ఈ మేరకు న్యూరాలజీ వార్డును పరిశీలించిన క్రిష్ణబాబు ప్రభుత్వ సంసిద్ధత, జీజీహెచ్‌లో చేసిన ఏర్పాట్లపై సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు.

ఇది కొత్త వ్యాధి కాదు. లక్ష కేసుల్లో ఒకటి రెండు కేసులు నమోదవుతాయి. పుణేలో అధిక కేసులు నమోదయ్యాయి. సాధారణంగా వచ్చే ఇన్ఫెక్షన్ వల్ల కాకుండా ఇతర కారణాలు ఏమైనా ఉందా అన్న కోణంలో పరిశీలిస్తున్నాం.ప్రతి నెలా పది పదకొండు కేసులు రావటం సాధారణమే. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. శానిటేషన్ మెయింటైన్ చేసుకోవాలి. తప్పుగా ప్రచారం చేయవద్దు. అసాధారణ పరిస్థితి ఏమీ లేదు. ఇమ్యూనో గ్లోబిన్ ఇన్ జంక్షన్స్ అందుబాటులో ఉంచుతున్నాం. ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరే వారి వివరాలు సేకరిస్తున్నామని అన్నారు.

# కాకినాడలో మట్టి మాఫియా

కాకినాడ, ఫిబ్రవరి 16, కాకినాడ జిల్లా అన్నవరంలో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయి. సమాధులను కూడా వదలకుండా తవ్వుకెళ్లిపోతున్నారు. అర్ధరాత్రి పూట స్మశానంపై పడి కళేబరాలతో సహా తవ్వుకెళ్లిపోతున్నారు. తవ్వుకెళ్లిన మట్టిని కళేబరాలతో సహా కొత్త ఇంటి నిర్మాణానికి పునాదుల్లో వాడుతున్నారు. స్మశానాల్లో తమవారి సమాధులు మాయం అవుతుండటంతో ముస్లిం పెద్దలు పోలీసులను ఆశ్రయించారు. రంగంలోకి దిగిన పోలీసులు మట్టి తవ్వకానికి వినియోగిస్తున్న ప్రోక్లయిన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.కాకినాడ జిల్లాలో మట్టిమాఫియా ఏకంగా స్మశానంలో సమాధులను సైతం తవ్వి మట్టిని తరలించుకుపోతున్నారు. సమాధుల్లోని కళేబరాలను కూడా వదిలిపెట్టకుండా తవ్వుకెళ్తున్నారు.కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో మట్టి మాఫియా ముస్లిం స్మశాన భూములను సమాధులు తో పాటు తవ్వుకెళ్ళిపోయింది. మట్టితో పాటు కళేబరాలను కూడా తవ్వుకెళ్లడంతో ఆ ఎముకలు నూతన భవన నిర్మాణ పునాదుల్లో దర్శనమిస్తున్నాయి. ఇటీవల కాలంలో మృతి చెందిన వ్యక్తుల సమాధులకు సంబంధించి కళేబరాలు మాయం కావడం కలకలం రేపింది. దీంతోముస్లిం సోదరులు సోదాలు నిర్వహించి ఒక మృతదేహానికి సంబంధించిన కళేబరాన్ని పట్టుకున్నారు. దాన్ని పోలీసులు సమక్షంలో మసీదులో భద్రపరిచారు. ముస్లిం పెద్దల ఫిర్యాదులతో కదిలిన అన్నవరం పోలీసులు ముస్లిం స్మశాన భూముల్లో మట్టిని తవ్వి అన్నవరం పరిసర గ్రామాల్లో నూతన భవన నిర్మాణ పునాదులకు వినియోగించినట్లు గుర్తించారు. వారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు మట్టి తవ్వకాలకు ఉపయోగించిన ప్రోక్లయిన్ ను స్వాధీనం చేసుకున్నారు. అర్ధరాత్రి అయితే చాలు ఈ మట్టి మాఫియా ఇష్టానుసారం మట్టి తవ్వుకెళ్తూ స్థానికులను భయాభ్రాంతులకు గురి చేస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. 76/1 సర్వే నెంబరు ముస్లిం స్మశాన వాటిక భూముల్లో సమాధులతో పాటు మట్టి మాఫియా పూర్తిగా తవ్వుకెళ్లిపోయింది. కాగా ఇప్పటికే మట్టి మాఫియాగా మారి తవ్వకాలు జరిపిన వ్యక్తుల పేర్లతో సహా ముస్లిం కుల పెద్దలు అన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల వివరాలపై ఆరా తీస్తున్నారు.

# మిల్లెట్స్ తో ఆరోగ్యం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రస్తుత జీవనశైలికి అనుగుణమైన ఆహారం మిల్లెట్స్ అని టాలీవుడ్ వర్ధమాన తారలు వేద్విక, వాన్యా అగర్వాల్‌లు అన్నారు. ఈ చిరు ధాన్యాలు ఆరోగ్య ప్రథాయని అని వారు అన్నారు. స్వల్ప పెట్టుబడితో 100 మంది మహిళా ఔత్సాహిక, దిగువ తరగతి ఆదాయ వర్గాల కోసం ఏర్పాటు చేసిన 100 మిల్లెట్ స్టోర్లను ఏకకాలంలో మాదాపూర్‌లోని మినర్వా హోటల్స్‌లో తెలుగు రాష్ట్రాల ప్రఖ్యాత బిజినెస్ మెంటర్, డిజిటల్ మార్కెటింగ్ ట్రైనర్ శ్రీనివాస్ సరకదం తో వేద్విక, వాన్యా అగర్వాల్‌లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద్విక, వాన్యా అగర్వాల్‌లు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అదే విధఃగా చిరు ధాన్యాలవైపు చిరువ్యాపారులను ప్రోత్సహించడానికి ఓ బృహత్తర కార్యక్రమం అని అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సరకదం మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గత 2023ను అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం ప్రకటన స్ఫూర్తి తాము నెలకొల్పిన మిల్లెట్స్ నేషనల్ పోర్టల్ (మిల్లెట్స్ డాట్ న్యూస్) ద్వారా ఆరోగ్యకరమైన ఆహారోత్పత్తులను ప్రజలకు చేరువ చేసే క్రమంలో తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా రైతులతో కలిసి పనిచేస్తున్నామని అలాగే స్వల్ప పెట్టుబడుల తోనే మిల్లెట్ స్టోర్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఔత్సాహిక వ్యాపారులకు అండదండలు అందిస్తున్నామని

# జగన్ 2.0 ఎలా ఉండబోతోంది....




విజయవాడ, ఫిబ్రవరి 16 జగన్ 2.0 వేరుగా ఉంటుంది. మరో 30 ఏళ్లు ఏపీని ఏలుతాం. గతంలో ప్రజల కోసం పనిచేశా. ఇక కార్యకర్తలకు ఏం చేస్తానో చూస్తారని వైఎస్‌ఆర్‌సీపీ చీఫ్ వైఎస్ జగన్ చెప్పారు. విజయవాడ వైఎస్‌ఆర్‌సీపీ కార్పోరేటర్లు, నాయకుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారానికి దూరమైన తర్వాత జగన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి. పార్టీ క్యాడర్ ను కాపాడుకొనే ఉద్దేశ్యంతోనే జగన్ ఈ వ్యాఖ్యలు చేశారా? విజయసాయిరెడ్డి లాంటి నాయకులు పార్టీని వీడినా నష్టం లేదని చెప్పే ప్రయత్నం చేశారా? కార్యకర్తలను చంద్రబాబు పెడుతున్న ఇబ్బందులను చూశా. భయపడవద్దని భరోసా ఇచ్చారు. తనను 16 నెలల జైల్లో పెట్టారు. బయటకు వచ్చా.. ముఖ్యమంత్రిని కాలేదా? అని ఆయన అన్నారు. మీపై కేసులు పెడితే మూడు నెలలకు బయటకు వస్తారు. మీకు మంచి చేసిన వారిని, చెడు చేసినవాళ్లను గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారీ మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆయన ధీమాగా చెప్పారు. వైఎస్‌ఆర్సీపీని 2011 మార్చి 12న వైఎస్ జగన్ ఏర్పాటు చేశారు.2014 ఎన్నికలకు ముందు ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో కొన్ని స్థానాల్లో వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థులు గెలిచారు. 2014 అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర విభజన జరిగింది. అయితే ఆ ఎన్నికల్లో విభజిత ఆంధ్రప్రదేశ్ లో తమ పార్టీ గెలుస్తోందని అప్పట్లో వైఎస్‌ఆర్‌సీపీ శ్రేణులు భావించాయి.

కానీ ఆ ఎన్నికల్లో టీడీపీ గెలిచింది.సైబరాబాద్ పోలీసుల కేసు 2019 ఎన్నికల్లో ఆ పార్టీ అధికారాన్ని దక్కించుకుంది. జగన్ సీఎంగా ఉన్న సమయంలో టీడీపీ, జనసేన శ్రేణులపై అక్రమ కేసులు పెట్టారని అప్పట్లో ఆ పార్టీలు ఆరోపలు చేశాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు 50 రోజులకుపైగా జైల్లో ఉన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ అధికారానికి దూరమయ్యారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమ పార్టీ కార్యకర్తలు,నాయకులపై కేసులు పెడుతున్నారని వైఎస్ఆర్ సీపీ ఆరోపణలు చేస్తోంది. ఈ కేసులతో కొందరు కోర్టులు, జైళ్ల చుట్టూ తిరుగుతున్నారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగాలంటే 2029 వరకు వెయిట్ చేయాలి.

అప్పటివరకు పార్టీ క్యాడర్ ను కాపాడుకోనేందుకు జగన్ ఈ వ్యాఖ్యలు చేశారని సీనియర్ జర్నలిస్ట్ చెవుల కృష్ణాంజనేయులు అన్నారు. 2019 -2024 మధ్య ఐదేళ్లు మినహా 2011నుంచి ఆ పార్టీ అధికారానికి దూరంగానే ఉంది. విపక్షంలో ఉన్న సమయంలో పార్టీని కాపాడుకోవడం కష్టం. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు అలా మాట్లాడి ఉంటారని ఆయన చెప్పారు. వైసీపీ కార్యకర్తలకు పెద్దపీట చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత కేసులను తవ్వుతున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడుల కేసులు, చంద్రబాబు ఇంటిపై దాడి కేసుల విచారణలో వేగం పెరిగింది. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అప్పట్లో టీడీపీ ఆరోపణలు చేసింది. మరో వైపు సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేశ్ లను లక్ష్యంగా చేసుకొని పెట్టిన పోస్టులపై చంద్రబాబు సర్కార్ ఫోకస్ పెట్టింది. ఈ పోస్టులు పెట్టిన వారిపై వరుసగా కేసులు నమోదౌతున్నాయి. ఈ కేసుల్లో కొందరు అరెస్టయ్యారు. మరికొందరు పోలీసుల విచారణను ఎదుర్కొంటున్నారు. అధికారంలో ఉన్న సమయంలో కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ ఒప్పుకున్నారు. ప్రజల గురించే పట్టించుకొన్నా.. ఇక నుంచి కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొత్త జగన్ ను చూడబోతారా? అధికారానికి దూరమైన తర్వాత జగన్ కు అత్యంత సన్నిహితంగా ఉన్న నాయకులు ఆ పార్టీని వీడారు. ఆయనతో పాటు కేసుల్లో ఉన్న వారు కూడా పార్టీని వీడారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మోపిదేవి వెంకటరమణ, విజయసాయిరెడ్డి, ఉదయభాను వంటి నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి పార్టీ ఆవిర్భావంతో జగన్ తో ఉన్నారు. మంత్రి పదవిని వదులుకొని అప్పట్లో ఆయన జగన్ వెంట నడిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఆయన జగన్ తో కూడా కొనసాగించారు. విజయసాయి రెడ్డి, మోపిదేవి వెంకటరమణలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నమోదైన కేసుల్లో జైలుకు వెళ్లారు. అలాంటి ఈ ఇద్దరు కూడా జగన్ బైబై చెప్పారు. ఈ పరిణామాలు పార్టీ పరిస్థితికి అద్దం పడుతున్నాయనే చర్చ ప్రారంభమైంది. దీంతో పార్టీని బలోపేతం చేసే దిశగా జగన్ కార్యాచరణను ప్రారంభించాలని భావిస్తున్నారని చెబుతున్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి కాపాడేది కార్యకర్తలు. అందుకే కార్యకర్తలను కాపాడుకుంటామని ఆయన భరోసా ఇస్తున్నారు.మళ్లీ అధికారంలోకి వస్తే పార్టీ కార్యకర్తలకు మంచి చేస్తామని హామీ ఇస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడితే తమకు మంచి జరుగుతోందనే భావన కార్యకర్తల్లో ఉంటుంది. ఇక నుంచి జగన్ 2.0 చూస్తారని మాజీ సీఎం కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మరో వైపు తన ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలపై ఫోకస్ పెట్టి అభివృద్ధి పనుల గురించి పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకొనే ప్రయత్నం చేసుకొంటానని తన మాటల ద్వారా జగన్ సంకేతాలు ఇచ్చారా అనే చర్చ సాగుతోంది. టీడీపీ రియాక్షన్ ఏంటి? జగన్ వ్యాఖ్యలపై టీడీపీ మండిపడింది. జగన్ పాలనతో 151 నుంచి 11 స్థానాలకు ఆ పార్టీ గ్రాఫ్ పడిపోయిందని సైకిల్ పార్టీ విమర్శించింది. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలే బాగుపడ్డారని ఆ పార్టీ ఆరోపించింది. జగన్ వ్యాఖ్యలను చూస్తే ఆయన ఇంకా భ్రమల్లోనే ఉన్నారని అర్ధమౌతోందని ఆ పార్టీ కౌంటరిచ్చింది. భవిష్యత్తు కార్యాచరణ గురించి పార్టీ కార్యకర్తలకు జగన్ దిశానిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో పార్టీకి మంచి రోజులు వస్తాయనే నమ్మకం కలిగించే ప్రయత్నం చేశారు. ఐదేళ్ల తమ పాలనలో పొరపాట్లను సరిదిద్దుకొని రానున్న రోజుల్లో ప్రజల వద్దకు ఎలాంటి అంశాలతో ముందుకు వెళ్లాలనే దానిపై ఫ్యాన్ పార్టీ స్ట్రాటజీని రెడీ చేసుకుంటుంది. ఇది ఏ మేరకు ఫలితాన్ని ఇస్తోందో వెయిట్ అండ్ సీ..

# మరో కొత్త మోసానికి తెర



తిరుమల, ఫిబ్రవరి 16, తిరుమల శ్రీవారి సేవకు సంబంధించిన టోకెన్లలో మోసం వెలుగు చూసింది. కృష్ణారావు అనే వ్యక్తి హైదరాబాద్‌కు చెందిన 14 మంది భక్తులను మోసం చేశారు. ఒక్కొక్కరి నుంచి 800 రూపాయలు చొప్పున వసూలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన కొంతమంది తిరుమల శ్రీవారికి సేవ చేయాలని అనుకున్నారు. శ్రీవారి సేవ కోసం టికెట్లు బుక్ చేసుకునే ప్రయత్నం చేయగా.. బుక్ కాలేదు. దీంతో కృష్ణారావు అనే వ్యక్తిని ఆశ్రయించారు. అయితే తిరుమలకు వచ్చిన తర్వాత కానీ వారికి అసలు నిజం బోధపడలేదు. తిరుమలకు వచ్చిన తర్వాత శ్రీవారి సేవ ఉచితమని వారికి తెలిసింది. దీంతో శ్రీవారి సేవ కోసం తమ వద్ద నుంచి కృష్ణారావు అనే వ్యక్తి రూ.800 చొప్పున వసూలు చేశారంటూ టీటీడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో టీటీడీ విజిలెన్స్ అధికారులు ఈ విషయాన్ని పోలీసులకు చేరవేశారు. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదుతో కృష్ణారావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. కృష్ణారావు శ్రీవారి సేవ టోకెన్లు, ఇతర దర్శన టికెట్లు కూడా భక్తులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో నలుగురు అరెస్టైన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరుపుతోంది. అందులో భాగంగానే నలుగురు నిందితులను అరెస్ట్ చేసింది. వీరికి తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో శుక్రవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కేసులో భోలేబాబా డెయిరీ మాజీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, ఏఆర్ డెయిరీ ఎండీ రాజశేఖరన్, శ్రీవైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాను సిట్ అరెస్ట్ చేసింది. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టగా.. కోర్టు ఐదురోజులు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.ఈ నేపథ్యంలోనే ఈ నలుగురు నిందితులకు రుయా ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం తిరుపతిలోని సిట్ కార్యాలయానికి తరలించారు. కస్టడీ సమయంలో సిట్ అధికారుల బృందం వీరిని విచారించనుంది. పలు అంశాలపై వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయనుంది. ఫిబ్రవరి 18వ తేదీతో నలుగురి కస్టడీ ముగియనుంది. మరోవైపు తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారం అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. ఈ బృందంలో సీబీఐ అధికారులు, రాష్ట్ర పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారి సభ్యులుగా ఉన్నారు.

## శివాజీ జయంతి రోజు సెలవుదినంగా ప్రకటించాలి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి రాష్ట్ర ప్రభుత్వం సెలవు రోజుగా ప్రకటించాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శ్రీ చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి హిందువు చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర తెలుసుకోవాలన్నారు వివిధ ఆర్గనైజింగ్ 100 చోట్ల తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనుసంధానం చేస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ అధ్యక్షుడు సిడి చవాన్ తెలిపారు. మెజార్టీ వర్గం హిందువుల మనోభావాలను అనుకూలంగా చత్రపతి శివాజీ జయంతి ఫిబ్రవరి 19న సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆగని ర్యాంకుల రచ్చ...

ఏలూరు, ఫిబ్రవరి 16, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మంత్రివర్గ సహచరులకు ర్యాంకులు ఇచ్చారు. ఫైళ్ల క్లియరెన్స్ పై చంద్రబాబు ఇచ్చిన ర్యాంకులు రచ్చకు దారి తీశాయి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు 10వ ర్యాంక్ వచ్చింది. నారా లోకేష్‌కు 8వ ర్యాంక్ దక్కింది. ఈ ర్యాంకులు విడుదల చేసిన చంద్రబాబు ఆరోస్థానంలో నిలిచారు. నిత్యం ప్రజల్లో ఉంటారనే పేరున్న మంత్రులు కూడా ఈ రేసులో వెనుకబడ్డారు. ఇదే ఇప్పుడు ఏపీలో ట్రెండింగ్ టాపిక్ అయింది. మంత్రివర్గం ఏర్పాటైన నాటి నుంచి డిసెంబర్ 31, 2024 వరకు ఫైళ్ల క్లియరెన్స్ ఆధారంగా ఈ ర్యాంకులు ఇచ్చారు. మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ రెండో ప్లేస్‌లో నిలిచారు. కొండపల్లి శ్రీనివాస్ మూడో ప్లేస్, నాదెండ్ల మనోహర్ నాలుగో స్థానంలో నిలిచారు. డోలా బాల వీరాంజనేయులుకు ఐదో ప్లేస్ దక్కింది. ఇక చంద్రబాబు ఆరో ప్లేస్‌లో నిలిచారు. వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ ఏడో స్థానంలో ఉంటే నారా లోకేశ్ ఎనిమిది స్థానంతో సరిపెట్టుకున్నారు. బీసీ జనార్ధన్ రెడ్డికి 9వ స్థానం దక్కింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పదో ప్లేస్‌లో నిలిచారు. 11వ స్థానంలో సవిత, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు 12వ స్థానం లభించింది. గొట్టిపాటి రవికుమార్ కు 13వ ప్లేస్, నారాయణకు 14 స్థానం వచ్చింది. టీజీ భరత్, ఆనం రామానారాయణ రెడ్డిలు వరుసగా 15, 16 స్థానాల్లో నిలిచారు. అచ్చెన్నాయుడుకు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డికి 18వ ప్లేస్ వచ్చింది. గుమ్మడి సంధ్యారాణికి 19వ ప్లేస్ దక్కింది. హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు 20 ప్లేస్ వచ్చింది. సైబరాబాద్ పోలీసుల కేసు అనగాని సత్యప్రసాద్ కు 21 ప్లేస్ వస్తే, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు 22వ ప్లేస్ దక్కింది. సమాచార శాఖ మంత్రి కె. పార్థసారథికి 23వ ప్లేస్ వచ్చింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు 24వ ప్లేస్ వచ్చింది. 25వ ప్లేస్ లో వాసంశెట్టి సుభాశ్ నిలిచారు. ర్యాంకులు ఎలా ఇచ్చారంటే? మంత్రులకు వచ్చే ఫైళ్లు, వాటిని ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తున్నారనే దానిపై ర్యాంకులు ఇచ్చారు. మంత్రివర్గం ఏర్పాటైన రోజు నుంచి డిసెంబర్ చివరి నాటికి ఒక్కో మంత్రి వద్దకు ఎన్ని ఫైళ్లు వచ్చాయి. వాటిలో ఎన్ని క్లియర్ చేశారనే దాని ఆధారంగానే ర్యాంకులు ఇచ్చారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చివరి నుంచి రెండో స్థానంలో ఉన్నారు. ఆయనకు వచ్చిన ర్యాంకు 24. దాదాపు ప్రతి ఫైల్ ఆర్థికశాఖకు వెళ్లాల్సిందే. దీంతో ఫైల్స్ క్లియరెన్స్ లో ఇతర మంత్రులతో ఆయన ర్యాంకింగ్‌లో వెనుకపడ్డారు. పవన్ కళ్యాణ్ కు పంచాయితీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ , అటవీశాఖలున్నాయి. ఆయన వద్దకు కూడా ఫైల్స్ ఎక్కువగా వస్తుంటాయి. ఫైల్స్ క్లియరెన్స్ కు సంబంధించి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఇక భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటారు. ఫైళ్ల క్లియరెన్స్‌లో ఆయనకు 22వ ర్యాంక్ వచ్చింది. విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ వద్దకు కూడా ఫైల్స్ ఎక్కువగా వస్తుంటాయి. అందుకే ఫైల్స్ క్లియరెన్స్ లో ఆయనకు ఎనిమిదో ర్యాంక్ వచ్చింది. మొదటి నాలుగు ర్యాంకులు వచ్చిన మంత్రుల్లో ఇద్దరు జనసేనకు చెందినవారున్నారు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ రెండో స్థానంలో ఉన్నారు. ఇక నాలుగో స్థానంలో మరో మంత్రి పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉన్నారు. పనితీరుపై గత కొన్ని రోజులుగా సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్టు ఇవ్వాలని చంద్రబాబు మంత్రులను ఆదేశించారు. కొన్ని రోజుల క్రితం ఈ రిపోర్టును సీఎంకు అందించారు. మంత్రుల ఓవరాల్ ఫెర్మామెన్స్ పై ర్యాంకులు ఇవ్వడానికి సెల్ఫ్ అసెస్ మెంట్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుంటారని చెబుతున్నారు. తమ తమ శాఖల్లో కొత్త సంస్కరణలు ఏమైనా తెచ్చారా? దాని ప్రభావం ఎలా ఉంది? అనే విషయాల గురించి చంద్రబాబు ఆరా తీశారు. రచ్చకు కారణమైన ర్యాంకులు మంత్రులకు ఇచ్చిన ర్యాంకుల అంశం రచ్చకు దారితీసింది. ఫిబ్రవరి 6న జరిగిన కేబినెట్ సమావేశానికి వైరల్ ఫీవర్ కారణంగా పవన్ కళ్యాణ్ రాలేదు. పనితీరు మెరుగుపర్చుకోవడం కోసం మంత్రులకు ర్యాంకులు ఇచ్చినట్టు చెబుతున్నారు. అయితే ఇదే ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారింది. ఫైళ్ల క్లియరెన్స్ కు సంబంధించిన ర్యాంకుల వివరాలను అంతర్గతంగా మంత్రులకు చెబితే సరిపోయేది. అయితే ఈ వివరాలు మీడియాకు పొక్కడం మరింత రచ్చకు కారణమైంది. శాఖలను బట్టి ఫైల్స్ వస్తుంటాయి. కొన్ని శాఖలకు సమస్యలు ఎక్కువగా ఉన్న ఫైల్స్ వస్తాయి. ఇలాంటి ఫైల్స్ ను వెంటనే క్లియర్ చేయడానికి సాధ్యం కాదు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పంచాయితీరాజ్ శాఖకు బెస్ట్ అవార్డు కూడా దక్కింది. ఈ శాఖలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్నారు. ఇలాంటి మార్పును చూడకుండా ఫైళ్ల క్లియరెన్స్ ఆధారంగా ర్యాంకులు ఇవ్వడంపై జనసేన శ్రేణులు మండిపడుతున్నాయి. మంత్రుల ఓవరాల్ పనితీరు ఆధారంగా ర్యాంకులు ఇవ్వకుండా ఫైళ్ల క్లియరెన్స్‌పై ర్యాంకులు ఇవ్వడం కూడా చర్చకు కారణమైంది. ఫైళ్ల క్లియరెన్స్ ఆధారంగా ఇచ్చిన ర్యాంకులతో విపక్షాలు మంత్రులపై విమర్శలు చేసేందుకు ఆస్కారం ఇచ్చినట్లైంది. ఈ ర్యాంకుల్లో టాప్‌లో ఉన్న మంత్రుల పనితీరు బాగా ఉందని, మిగిలిన వారు సరిగా పనిచేయడం లేదని అనుకోవాలా? అనే చర్చ కూడా తెరమీదికి వచ్చింది. ఈ ర్యాంకులపై వైఎస్ఆర్ సీపీ సెటైర్లు వేసింది. 8, 10 ర్యాంకులు వచ్చిన లోకేశ్, పవన్ కళ్యాణ్‌కు అభినందనలు అంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ పోస్టుకు టీడీపీ నాయకులు బుద్దా వెంకన్న కౌంటరిచ్చారు. లోకేశ్ కంటే పవన్ కళ్యాణ్ ర్యాంకులో వెనుకబడ్డారు. పవన్ కళ్యాణ్ దూకుడుతో ఆయన రాజకీయంగా మైలేజీ సాధిస్తున్నారు. అయితే అదే స్థాయిలో టీడీపీ వెనుకబడుతోంది. ఇది రాజకీయంగా టీడీపీకి ఆ పార్టీ యువ నాయకుడు లోకేశ్ కు నష్టం చేకూర్చే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే ఆయనను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ శ్రేణులు డిమాండ్ ను తెరమీదికి తెచ్చాయి. ఈ డిమాండ్ తరువాత పవన్ కళ్యాణ్ ను సీఎంగా చూడాలనేది తమ కోరిక అంటూ జనసేన నుంచి వచ్చిన ప్రకటన టీడీపీకి దిమ్మ తిరిగేలా చేసింది. లోకేశ్ కు డిప్యూటీ సీఎంపై ఎలాంటి ప్రకటనలు చేయవద్దని సూచించింది. చంద్రబాబు తాజాగా విడుదల చేసిన ర్యాంకులు పవన్ కళ్యాణ్ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేవిగా ఉన్నాయని సీనియర్ జర్నలిస్ట్ సి. కృష్ణాంజనేయులు అన్నారు. ఈ ర్యాంకులు కూటమి పార్టీల మధ్య విభేదాలకు దారితీసే అవకాశం ఉందని ఆయన చెప్పారు. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత చంద్రబాబు రంగంలోకి దిగడం చర్చకు దారితీసింది. నష్ట నివారణకు దిగిన చంద్రబాబు మంత్రులకు ర్యాంకుల అంశం కూటమి పార్టీల మధ్య గ్యాప్‌నకు పరోక్షంగా కారణమయ్యే అవకాశం ఉందనే చర్చ తెరమీదికి వచ్చింది. దీంతో చంద్రబాబు అలర్టయ్యారు. ఫైళ్ల క్లియరెన్స్ లో విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడమే తమ ఉద్దేశమని చంద్రబాబు అన్నారు. పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నంలో భాగంగానే ర్యాంకులు ఇచ్చినట్టు ఆయన చెప్పారు. ఫైళ్ల క్లియరెన్స్ లో తన స్థానాన్ని కూడా తాను మెరుగుపర్చుకోవాల్సి ఉందని ఆయన వివరించారు. మంత్రులకు ర్యాంకుల అంశం ఏపీలో అధికారంలో ఉన్న పార్టీల మధ్య చిచ్చుకు బీజం వేసినట్లైంది. రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న చంద్రబాబు ఈ ర్యాంకులతో సెల్ఫ్ గోల్ చేసుకున్నారనే వాదనలు కూడా ఉన్నాయి. అయితే జరిగిన నష్టాన్ని సరిదిద్దుకొనే ప్రయత్నాన్ని సైకిల్ పార్టీ అధినేత ప్రారంభించారు. అయితే ఇది టీ కప్పులో తుఫాన్ గా సమసిపోతోందా? మరింత పెరిగే అవకాశం ఉంటుందా వెయిట్ అండ్ సీ.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం పెదనెమలిపురి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక కారును వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. కారు హైదరాబాద్ నుంచి ప్రకాశం జిల్లా మద్దిపాడు వెళ్తుండగా ఘటన జరిగింది. మృతులు షేక్ నజీమా (50), షేక్ నూరుల్లా (26), షేక్ హబీబుల్లా(24)గా గుర్తించారు.

## రూ.5 కోట్ల బంగారం చోరీ

విజయవాడఐదు కోట్ల రూపాయల బంగారం చోరీకి గురయింది. నాగరాజు అనే వ్యక్తి 4 కేజీల 900 గ్రాముల బంగారంతో స్కూటీపై విజయవాడ నుంచి మంగళగిరి వెళ్తున్న సమయంలో మార్గ మధ్యలో బంగారం మాయం అయింది. నాగరాజు విజయవాడ జైహింద్ కాంప్లెక్స్ లోని డీవీఆర్ జ్యూవెలరీస్ లో 20 ఏళ్లుగా పనిచేస్తున్నాడు. స్కూటీపై వెళ్తుండగా.. టూవీలర్ పై వచ్చిన ఇద్దరు దొంగలు బంగారం ఎత్తుకెళ్లారని నాగరాజు అంటున్నాడు. విచారణ నిమిత్తం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు నాగరాజును తీసుకువెళ్లారు. నాగరాజు భర్యాత తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేసి ఇటీవలే ఆత్మహత్య చేసుకుంది.

# శేరిలింగంపల్లిలో జీహెచ్ఎంసి కమిషనర్ పర్యటన

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జి హెచ్ ఎం సి కమిషనర్ ఇలాంబార్థి ఆదివారం నాడు శేరిలింగంపల్లి పల్లి జోన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే పనుల స్థల పరిశీలన చేసారు. జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ అధికారులతో పలు ప్రాంతాల్లో పర్యటించారు. హెచ్ సిటి ద్వారా ప్రతిపాదించిన ఫ్లై ఓవర్లు,రోడ్డు విస్తరణ, తో పాటుగా జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనుల ప్రతిపాదన పనుల స్థల పరిశీలన చేసారు. జంక్షన్ వద్ద హెచ్ సిటి ప్రతిపాదన పనుల వద్ద యుటిలిటీ తొలగింపు తో పాటు స్థల సేకరణ కు చర్యలు తీసుకోవాలని సంభందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సంభందిత విభాగాల అధికారులు తో కలిసి బస్సులో కమిషనర్ ప్రయాణించారు. జి హెచ్ ఎం సి ఆయా విభాల అధికారుల తో పాటు పోలీసు, హెచ్ ఎం డి ఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, వాటర్ వర్క్స్ ఎం డి అశోక్ రెడ్డి,జాయింట్ సి పీ జియోల్ డెవిస్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, టి యస్ పి డి సి ఎల్ అధికారులు శేఖర్, పాండ్య, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ వేణు గోపాల్ రెడ్డి టి యస్ ఐ ఐ సి ఎం డి విష్ణువర్ధన్ రెడ్డి డిప్యూటీ కమిషనర్లు టౌన్ ప్లానింగ్ జోనల్ సి పి, ఏ సి పి ప్రాజెక్టు ఈ ఈ లు డిప్యూటీ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు

# అన్ని వర్గాలకు సమాన వాటా సాధించుకుందాం మందకృష్ణ మాదిగ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** దళిత సామాజిక వర్గంలోని అన్ని సామాజిక వర్గాలకు సమాన వాత సాధించుకునేందుకు సమిష్టిగా పోరాడుదాం అని మందకృష్ణ మాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశాలు నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణలోని గ్రూప్ వన్ లోని పంబాల మన్నే కులాలను వెంటనే తొలగించాలి, అత్యంత వెనుకబడిన గ్రూప్1 కులాలకు ఒక శాతం రిజర్వేషన్ 3 శాతానికి పెంచాలి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మందకృష్ణ మాట్లాడుతూ ఏ సామాజిక వర్గానికి చిన్నపాటి నష్టం వాటిల్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. వర్గీకరణ ఉద్యమానికి 30 ఏళ్ల చరిత్ర ఉందని తన సామాజిక వర్గానికి ఎంత వాటా కోరుకుంటున్నానో అదే స్థాయిలో ఆయా సామాజిక వర్గాలకు సమాన వాట దక్కాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అందుకోసం తాను ముందు వరసలో ఉండి పోరాడుతానని చెప్పారు. జనాభా ఆధారంగా ప్రతి సామాజిక వర్గం రిజర్వేషన్లు సాధించడంతోపాటు సామాజిక స్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్లు పొందాల్సిందే నన్న దృఢసంకల్పంతో తాను ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. పోరాటాలతోనే ఏదైనా సాధించగలమని అన్నారు.

# లాభాల్లోకి బీఎస్ఎన్ఎల్




ముంబై, ఫిబ్రవరి 16, (న్యూస్ పల్స్) ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ లాభాల బాట పట్టింది. పదిహేడేళ్ల తర్వాత తొలిసారిగా లాభాలు కళ్లారా చూసింది. డిసెంబర్ త్రైమాసికంలో రూ.262 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత 17 సంవత్సరాలలో కంపెనీ ఏ త్రైమాసికంలో కూడా లాభాలు చూడలేదు. తొలిసారి ఇప్పుడే లాభాలు చూస్తోంది. ఇది కంపెనీకి ఒక ముఖ్యమైన మలుపుగా కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అభివర్ణించారు. సేవల విస్తరణ, ఖర్చు తగ్గింపు, వినియోగదారులను ఆకట్టుకోవడంలో విజయం సాధించడంతోనే ఆ లాభాలు వచ్చాయని పేర్కొన్నారు. “ఈ రోజు బిఎస్ఎన్ఎల్‌కు, భారతదేశంలో టెలికాం రంగానికి ఒక ముఖ్యమైన రోజు... బిఎస్ఎన్ఎల్ 2024-25 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో, 17 సంవత్సరాలలో మొదటిసారిగా, త్రైమాసిక ప్రాతిపదికన లాభాన్ని నమోదు చేసింది. చివరిసారిగా 2007 సంవత్సరంలో బిఎస్ఎన్ఎల్ త్రైమాసిక లాభాన్ని నమోదు చేసింది” అని సింధియా పోస్టు పెట్టారు. దేశంలోని ఏకైక ప్రభుత్వ టెలికాం కంపెనీ అయిన ఈ టెలికాం కంపెనీ గతే ఏడాది ఇదే కాలంతో పోలిస్తే మొబిలిటీ, ఫైబర్-టు-ది-హోమ్ లీజుకు ఇచ్చిన లైన్ సేవల నుంచి లాభాల్లో 14-18 శాతం ఆదాయ వృద్ధిని సాధించింది. వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గతేడాది జూన్‌లో కంపెనీ మొత్తం 8.4 కోట్ల మంది వినియోగదారులను కలిగి ఉంది. డిసెంబర్‌లో ఇది 9 కోట్లకు పెరిగింది. కంపెనీ తన ఖర్చులను కూడా బాగా తగ్గించుకుంది. గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సంవత్సరం కంపెనీ తన ఖర్చులను రూ.1,800 కోట్లు తగ్గించుకుంది. ఈ కారణాలన్నింటి వల్ల 2007 తర్వాత కంపెనీ లాభం ఆర్జించగలిగింది. “నాల్గో త్రైమాసికం చివరిలో ఆదాయాల్లో పెరుగుదల మాత్రమే కాకుండా, ఖర్చులను నియంత్రించడం, గత సంవత్సరం లెక్కలతో పోలిస్తే నష్టాలను గణనీయంగా తగ్గుతుందని ఆశిస్తున్నాము” అని మంత్రి అన్నారు. బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు నేషనల్ వైఫై రోమింగ్, మొబైల్ వినియోగదారులకు ఉచిత బీటీబీ, ఈఋఊ వినియోగదారులకు ఎఈఒ, మైనింగ్ కోసం దేశంలో మొట్టమొదటి 5ఉ కనెక్టివిటీ సేవలను అందిస్తోంది. దీనితో పాటు ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 4ఉ సేవలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోంది. దీని కోసం 1 లక్ష టవర్లలో 75,000 టవర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జూన్ నాటికి అన్ని టవర్లను వర్కింగ్ మోడ్‌లోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్టు సింధియా తెలిపారు. ఇటీవలే ప్రభుత్వం ఆ కంపెనీకి 4ఉ సేవలను అందించడానికి 6,000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించింది. దీనివల్ల పనులు వేగవంతం అవుతాయని భావిస్తున్నారు. “ఈ త్రైమాసికంలో లాభాలు రావడం బీఎస్ఎన్ఎల్కి ఒక మలుపు, ఎందుకంటే ఇప్పుడు దేశవ్యాప్తంగా చందాదారులకు 4ఉ సేవలు అందించడం ప్రారంభించాం. 100,000 టవర్లలో దాదాపు 75,000 ఇన్‌స్టాల్ చేశాం. దాదాపు 60,000 ప్రారంభించాం. ఈ సంవత్సరం జూన్ నాటికి మొత్తం 100,000 టవర్లు పని చేస్తాయని ఆశిస్తున్నాము” అని సింధియా చెప్పారు.

## బర్డ్ ఫ్లూ దెబ్బకు చికెన్ షాపులు వెలవెల చేపల మార్కెట్ కిటకిట .




**సూర్యాపేట ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా హుజూర్ నగర్ లో చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి అటు చేపల దుకాణాలు,మాంస దుకాణాల వద్ద మాంస ప్రియులు క్యూ కట్టారు.

బర్డ్ ఫ్లూ సోకి కోళ్ళు చనిపోతున్న ఘటనలతో ప్రజలు,మాంస ప్రియులు చికెన్ దుకాణాలను వదలి చేపలు,మాంస దుకాణాల బాట పట్టారు దీంతో చికెన్ వ్యాపారస్తులు వ్యాపారాలు లేక వారి వారి దుకాణాల్లో ఖాళీగా కూర్చుంటున్నారు.

మరొక వైపు చేపల,మాంస వ్యాపారాలు జోరందుకోవడంతో ఒక్కసారిగా రేట్లు పెంచి అందినకాడికి స్వాహా చేస్తున్నారు.

గతంలో మాంసం కిలో ఏడు వందల నుండి ఎనిమిది వందలకు అమ్మే వ్యాపారస్తులు నేడు యాభై నుండి వందరూపాయలు అమాంతం రేట్లు పెంచారు.

అదేవిధంగా బొచ్చ రకం రవ్వ రకం చేపలు కిలో నూట యాభై నుండి నూట అరవై రూపాయలకు లభించే చేపలను ఏకంగా రెండువందల రూపాయలు కేజీ అమ్ముతున్నారు.

మొత్తానికి కోడికి వచ్చిన రోగానికి మాంస ప్రియుల జేబులకు చిల్లులు పెట్టింది.

# ట్రిపుల్ ఇంజన్ అంటున్న బీజేపీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16, (న్యూస్ పల్స్) దేశ రాజధాని ఢిల్లీలో పాగా వేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది భారతీయ జనతా పార్టీ. ఈ క్రమంలోనే ఢిల్లీలో డబుల్ ఇంజన్ కాదు.. 'ట్రిపుల్ ఇంజన్' సర్కార్ అంటోంది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ అధికార పీఠం దక్కించుకున్న బీజేపీ.. ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే గ్రౌండ్ లెవల్‌లో కసరత్తు మొదలు పెట్టింది. మున్సిపల్ స్థాయిలోనూ బీజేపీ విజయం సాధించి.. మేయర్ పీఠం దక్కించుకుంటే? 'ట్రిపుల్ ఇంజన్' సర్కార్ బీజేపీ ఏలుబడిలోకి వచ్చినట్టవుతుంది.అందుకే ఎంసీడీ ఎన్నికల్లోనూ పట్టు సాధించాలని ఆశిస్తోంది భారతీయ జనతా పార్టీ. ఇందుకోసం అమ్ ఆద్మీ పార్టీ కౌన్సిలర్లకు గాలం వేస్తోంది కమల దళం. తాజాగా నలుగురు ఆప్ కౌన్సిలర్లు బీజేపీలో చేరారు. ఇప్పటి వరకు మొత్తం 12 మంది ఆప్ కౌన్సిలర్లు బీజేపీలోకి జంప్ అయ్యారు. చాలా మంది ఆప్ కౌన్సిలర్లు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కంటే ముందే బీజేపీలో చేరారు. దీంతో బీజేపీ బలం మరింత పెరిగింది.ఇక ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 250 కౌన్సిలర్ స్థానాలున్నాయి. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 8 మంది బీజేపీ కౌన్సిలర్లు, ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు ఎమ్మెల్యేలుగా నెగ్గారు. అలా ఎంసీడీలో 12 కౌన్సిలర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. వాటికి ఉప ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు కమలనాథులు. మునిసిపల్ కార్పొరేషన్ అఫ్ ఢిల్లీలో తాజాగా బీజేపీ బలం 112, ఆప్ బలం 119గా ఉంది. అయితే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఎంసీడీలో బీజేపీ బలం పెరిగింది. ఢిల్లీలోని ఏడుగురు లోక్‌సభ ఎంపీలు, ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, ఎంసీడీ పరిధిలోని 14 మంది ఎమ్మెల్యేలకు కూడా మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కుంది. మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కున్న 14 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎంపీలు బీజేపీకి చెందినవారే. అంటే ఏప్రిల్ జరిగే ఎన్నికల్లో మేయర్ సీటు గెలుచుకునే అవకాశాలు బీజేపీకి బలంగా ఉన్నాయి. ఢిల్లీ ప్రజలు ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకుంటున్నారని , అందుకే ఆప్ కౌన్సిలర్లు కూడా బీజేపీలో చేరుతున్నారని అన్నారు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా.మరోవైపు ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ రెడీ అవుతోంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలను మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. ఫిబ్రవరి 19 లేదా 20వ తేదీన ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే కౌన్ బనేగా ఢిల్లీ సీఎం? హస్తినాకి కొత్త బాస్ ఎవరనే దానిపై ఇంకా ఉత్కంఠ నెలకొంది. ఫిబ్రవరి 17, 18 తేదీల్లో శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. మరోవైపు గెలిచిన 48 మంది ఎమ్మెల్యేలలో 15 మంది పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. వారిలో తొమ్మిది మందిని ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్ పదవులకు ఎంపిక చేయనున్నట్లు సమాచారం.ఇదిలాఉండగా, సీఎం రేసులో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ సహా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. మరి ఎవరిని ఫైనల్ చేస్తారన్నది మోదీతో భేటీ తర్వాత ఓ క్లారిటీ వస్తుందని ఢిల్లీ బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన రాగానే ఢిల్లీ పీఠంపై కూర్చునేదీ ఎవరో తేలిపోనుంది

## ఎమ్మెల్సీ పోలింగ్ ఏర్పాట్లపై దృష్టి పెట్టిన అధికారులు

### పివో, ఏపివో లకు శిక్షణ, బ్యాలెట్ ముద్రణ

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి

ఉత్తర తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈనెల 27న జరగనున్న కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల, టీచర్స్ రెండు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు తగిన ఏర్పాట్లతో పాటు పిఓలు ఏపీవోలకు శిక్షణ ఇస్తున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఉత్తర తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి కొనసాగుతుంది. ఓవైపు రాజకీయ పార్టీలు ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తే, అధికారులు పోలింగ్ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసి బరిలో నిలిచిన అభ్యర్థులు ఎవరో తేలారు. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల స్థానానికి 56 మంది టీచర్ల స్థానానికి 15 మంది పోటీ చేస్తున్నారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థులకు సీరియల్ నంబర్స్ కేటాయించి పోలింగ్ కేంద్రాలు పోలింగ్ సంబంధించిన సరంజామాను సమకూర్చుకునే పనిలో అధికారులు బిజీగా ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మహాశివరాత్రి మరుసటి రోజు ఈనెల 27న జరుగుతుడడంతో అధికారులు ఇప్పటినుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. 27న జరిగే పోలింగ్ కోసం కరీంనగర్ కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వాణీనికేతన్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ధన్గర్వాడి ఉన్నత పాఠశాల, గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబోయే గదులను, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోలను ఆదేశించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేరు ముందు ఆల్ఫోర్స్ అని బ్యాలెట్ పేపర్ లో ముద్రించడం పట్ల ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సర్దార్ రవీందర్ సింగ్ అభ్యంతరం తెలిపారు. బ్యాలెట్ లో ఆల్ఫోర్స్ అని రావడంపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి చెప్పిన సమాధానంతో సంతృప్తి చెందని రవీందర్ సింగ్ కోర్టును ఆశ్రయించి న్యాయం పోరాటం చేస్తానని ప్రకటించారు.

# ఎలాన్ మస్క్...13వ బిడ్డ

# భారత్ సైంటిస్టు పేరు పెట్టిన కుబేరుడు



ముంబై, ఫిబ్రవరిచ 16, (న్యూస్ పల్స్) ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు సంబంధించి ఏ చిన్న వార్త వచ్చినా సరే అది ఇట్టే వైరల్ అవుతూ ఉంటుంది. ఇక ఆయన మాజీ పర్సనల్ ఇష్యూస్ అయితే ప్రతి ఒక్కరికీ మరింత ఆసక్తిగా ఉంటుంది. ఈ క్రమంలో మస్క్ తన పెళ్లిళ్ల పిల్లలకు సంబంధించిన విషయం మరో సారి వైరల్ అవుతుంది. అపర కుబేరుడు అయినప్పటికీ ఎలాన్ మస్క్ వైవాహిక జీవితంలో చాలా కుదుపులే ఉన్నాయి. మస్క్ ఇప్పటివరకూ నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నారు. వాటిలో ఏ ఒక్క పెళ్లి కూడా నిలవలేదు. మ్యారేజ్ చేసుకున్న భార్యలతోనూ ఆయన అధికారికంగా విడిపోయారు.ఎలాన్ మస్క్ గత కొన్ని రోజులుగా తన ప్రాజెక్టులు, పదవులతోనే కాకుండా తన వ్యక్తిగత జీవితం విషయంలో కూడా వార్తల్లో నిలుస్తున్నాడు. ఇటీవల ఎలోన్ మస్క్ 12వ సారి బిడ్డకు తండ్రి అయ్యాడని వార్తలు వచ్చాయి. ఈ వార్తను ఎలోన్ మస్క్ సీక్రెట్ గా ఉంచాలనుకుంటున్నారని గతంలో వార్తలు వచ్చాయి. కానీ తరువాత ఎలోన్ మస్క్ స్వయంగా ఆ బిడ్డ గురించిన సమాచారాన్ని రహస్యంగా ఉంచడం తప్పు అని అన్నారు. దీని గురించి పత్రికా ప్రకటన జారీ చేశారు. ఇప్పుడు ప్రజలు అతని వ్యక్తిగత జీవితం గురించి తెలుసుకోవాలని గూగుల్ ను ఆశ్రయిస్తారు. అసలు మనోడికి ఎంత మంది భార్యలు, ఇంకెంత మంది పిల్లలు ఉన్నారో అని ఆరా తీస్తున్నారు. అసలు ఇప్పటికే 12మంది పిల్లలను కన్న ఎలాన్ మస్క్.. ఇంకెన్ని చోట్ల విత్తనాలు నాటాడని ఫన్నీగా కామెంట్స్ చేస్తున్నాడు.ఇందుకు కారణం లేకపోలేదు. తాజాగా ఎలాన్ మస్క్‌తో కలిసి తాను ఓ బిడ్డకు జన్మనిచ్చినట్లు రచయిత్రి ఆష్లే సెయింట్ క్లైర్ ఆరోపించారు. ఆ బిడ్డ మస్క్‌కు 13వ సంతానమని ఆమె ప్రకటించారు. తమ చిన్నారి గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని ఆమె వేడుకున్నారు. తన బిడ్డను సురక్షితంగా పెంచేందుకు కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. కాగా దీనిపై ఎలాన్ మస్క్ ఇంకా స్పందించలేదు.

**అసలు ఎంతమంది భార్యలు ఉన్నారు?**

ఎలోన్ మస్క్ 2000 సంవత్సరం నుండి మహిళలతో సంబంధాలు కలిగి ఉన్నాడు. వారికి అనేకసార్లు విడాకులు ఇచ్చాడు. అతను ఒక మహిళలను రెండు సార్లు పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు రెండుసార్లు విడాకులు ఇచ్చాడు. ఇప్పటివరకు అతనికి నలుగురు భార్యలు ఉన్నారు. వారిలో ముగ్గురికి విడాకులు ఇచ్చాడు. అతను ప్రస్తుతం తన బ్రెయిన్ ఇంప్లాంట్ సంస్థ న్యూరాలింక్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్న శివోన్ జిలిస్‌తో కలిసి ఉంటున్నాడు.

**మొదటి భార్య ? జస్టిన్ విల్సన్**

ఎలోన్ మస్క్ మొదట 2000 సంవత్సరంలో విల్సన్‌ను వివాహం చేసుకున్నాడు. వారికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. మొదట వారికి నెవాడా అనే పాప పుట్టింది కానీ ఆమె 10 వారాలలోనే చనిపోయింది. దీని తరువాత, 2004 లో విల్సన్ కు గ్రిఫిన్, వివియన్ అనే కవల పిల్లలు పుట్టారు. కొన్ని సంవత్సరాల తర్వాత వివియన్ ఒక ట్రాన్స్‌జెండర్ గా మారిపోయినట్లు వార్తలు వచ్చాయి. దీని తరువాత 2006లో ముగ్గురు పిల్లలు పుట్టారు.వారి పేర్లు కై, సాక్సన్, డామియన్. వారు ఎంఈ ద్వారా జన్మించారు. మస్క్ ఆమెకు 2008 సంవత్సరంలో విడాకులు ఇచ్చాడు.

**రెండో భార్య ? తలులా రిలే**

ఆ సంవత్సరంలో ఎలోన్ మస్క్ తలులా రిలేను వివాహం చేసుకున్నాడు. కానీ, ఆమె 2012 సంవత్సరంలో అతనికి విడాకులు ఇచ్చింది. దీని తరువాత అతను ఆమెనే 2013 లో మళ్ళీ వివాహం చేసుకున్నాడు. 2016 లో మళ్ళీ విడాకులు తీసుకున్నాడు. రిలేతో మస్క్‌కు పిల్లలు లేరు.

**మూడవ భార్య ? గ్రిమ్స్**

తర్వాత ఎలోన్ మస్క్ గ్రిమ్స్‌తో జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాడు. ఆమె ద్వారా మస్క్ కు 2020 లో ఒక కుమారుడు జన్మించాడు. ఆ తర్వాత 2021లో, సరోగసీ ద్వారా ఒక కుమార్తె జన్మించింది, ఆమె పేరు ఎక్సా డార్క్ సైడెరెల్. దీని తరువాత మస్క్ 2021 సంవత్సరంలో గ్రిమ్స్ నుండి విడిపోయాడు. కానీ తరువాత వారికి టెక్నో మెకానియస్ అనే మరో బిడ్డ ఉన్నాడని తెలిసింది.

**నాల్గవ భార్య ? శివోన్ జిలిస్**

ఆ తర్వాత 2021లో మస్క్, శివోన్ జిలిస్ లకు స్ట్రైడర్, అజూర్ అనే కవల పిల్లలు పుట్టారు. తాజా కొన్ని నెలల క్రితం 12వ సారి తండ్రి అయ్యాడు. ఈ విధంగా మస్క్ నలుగురు భార్యలతో 12మందిని కన్నారు. ఇది అఫీషియల్ నంబర్ మాత్రమే. ఇంకా అనఫిషియల్ గా ఎంత మంది ఉన్నారో అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు

**చంద్రశేఖర్ పేరు**

ప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ చంద్రశేఖర్ కు విభిన్న రీతిలో ఎలాన్ మస్క్ నివాళులర్పించారు. ఆయన గౌరవార్థం తన కుమారుడికి చంద్రశేఖర్ అని పేరు పెట్టినట్లు ఈ కుబేరుడు వివరించాడు. బ్రిటన్ లో జరుగుతున్న గ్లోబల్ ఎఐ సమ్మిట్ లో ఈ విషయం వెల్లడించారు. నక్షత్రాల నిర్మాణం, పరిణామంపై ప్రొఫెసర్ చంద్రశేఖర్ చేసిన కృషికి గాను 1983లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. ఆయనకు నివాళిగా తన కుమారుడిని ప్రేమగా శేఖర్ అని పిలుస్తామని మస్క్ భార్య శివన్ జిలిస్ తెలిపారు. ఆమె కెనడియన్ వెంచర్ క్యాపిటలిస్ట్ కాగా టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో మంచి నైపుణ్యం కలిగిన వ్యక్తి.

# ఇదో రకం మార్టిగేజ్ మయాజాలం

**వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** కుల్కచర్ల మండలంలో మార్టిగేజ్ మయాజాలం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భూమి తనఖా పెట్టి అప్పుగా డబ్బులు ఇస్తామని రియల్ బ్రోకర్లు రైతులకు కుచ్చుటోపీ పె?ఈరు. అంతారం గ్రామానికి చెందిన ఆరు మంది రైతులు నిట్ట నిలువునా మోసపోయి భూమిని పోగొట్టుకున్నారు. 5-32 ఎకరాల భూమిని 45 లక్షలకు తనఖా పెట్టామని భ్రమపడి మోసపోయారు. గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ ద్వారా షాద్నగర్ కు చెందిన మనోజ్, గణేష్ అనే వ్యక్తులు మధ్యవర్తిత్వం చేసారు. మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ అని చెప్పి రిజిస్ట్రేషన్ అవ్వగానే తనఖా డబ్బులు ఇస్తామని నమ్మబలికి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసారు రియల్ బ్రోకర్లు. హైదరాబాద్ కు చెందిన దేవిరెడ్డి రత్నమ్మకు బ్రోకర్ల నేరుగా సేల్ డీడ్ చేయించారు. ఒక వ్యక్తికి మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ అవ్వదని....ఓ సంస్థ లేదా బ్యాంకు కు మాత్రమే మార్టిగేజ్ చేస్తారని తెలియని అమాయక రైతులు, డ్యాకుమెంట్లు చదవకుండా సంతకాలు పెట్టేసారు. రిజిస్ట్రేషన్ అవ్వగానే డబ్బులు ఇవ్వకుండా 45 లక్షల విలువ చేసే మూడు చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు మాయగాళ్ళు. వారం తర్వాత చెక్కులు విత్ డ్రా చేయడానికి వెళ్లగా అకౌంట్లో డబ్బులు లేకపోవడంతో రైతులు అవాక్కయ్యారు. మోసపోయామని తెలిసి మాజీ సర్పంచ్ ను నిలదీసారు. మాపు అంటూ మధ్యవర్తులు రెండు నెలలు దాటవేసారు. చేసేదేమీ లేక బాధిత రైతులు పోలీసులకు,తహశీల్దార్ కు ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు చేసి వారం గడచినా అధికారులు న ఎలాంటి చర్యలు చేపట్టలేదు. తమ భూములు తమకు ఇప్పించి ఆదుకొవాలని రైతులు వేడుకుంటున్నారు. కుల్కచర్ల, దోమ,గండీడు మండలాల్లోను బాధిత రైతులున్నారు. .

# యువక్రాంతి శిక్షణా తరగతులను ప్రారంభించిన టీపీసీసీ ఛీఫ్

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఘట్టుపల్లి లో కే సీఆర్ రిసార్ట్ లో యువక్రాంతి బూనియాది ట్రైనింగ్ క్యాంప్ స్టేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు రాహుల్ గాంధీదే, స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు.యువత రాజకీయంగా ఎదగలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు కీలకంగా పనిచేశారన్నారు. పార్టీకోసం పనిచేసే నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాను విస్తృతంగా వాడలన్నారు.ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి,స్టేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్

# నటి , నిర్మాత కృష్ణవేణి ఇక లేరు



అలనాటి నటి, నిర్మాత కృష్ణవేణి ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 102 సంవత్సరాలు. నందమూరి తారక రామారావు మనదేశం సినిమాలో సినిమా రంగానికి పరిచయం చేశారు.

ఆమె మృతి మృతి పట్ల నటుడు బాలకృష్ణ సంతాపం వ్యక్తం చేసారు. ఆమె బహుముఖ ప్రజ్ఞాశాలి. నటిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా తెలుగు సినీ చరిత్రలో ఆమెది ఓ ప్రత్యేక అధ్యాయం. మన దేశం లాంటి గొప్ప చిత్రాలు నిర్మించి సమాజంలో ఉన్నత విలువలను పెంచడానికి కృషి చేశారు. ప్రభుత్వ పరంగా ఎన్నో అవార్డ్స్ అందుకొన్నారు. కృష్ణవేణి గారి మృతి వ్యక్తిగతంగా మాకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నానని అన్నారు.

. అలనాటి నటీమణి, సినీ నిర్మాత కృష్ణవేణి మృతి నన్ను బాధించిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. . 102 సంవత్సరాల పరిపూర్ణ జీవితం గడిపిన కృష్ణవేణి గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. 'మన దేశం' చిత్రంతో ఎన్టీఆర్ ను చిత్ర రంగానికి పరిచయం చేసి కళారంగానికి వారు చేసిన సేవ మరువలేనిది. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నానని అన్నారు.

# రేషన్ గోధుమలు స్వాధీనం

రంగారెడ్డి అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ మెట్ చౌరస్తా వద్ద అత్తాపూర్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో అటుగా లోడుతో వెళుతున్న టాటా ఏస్ వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీలు చేయగా వాహనంలో సుమారు 20 క్వింటాళ్ల గోధుమలను పోలీసులు గుర్తించారు.టాటా ఏస్ వాహనాన్ని నడుపుతున్న సయ్యద్ రషీద్ (46) ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా రేషన్ షాప్ లో పేద ప్రజలకు ఇవ్వవలసిన గోధుమలను బహిరంగ మార్కెట్లో ఎక్కువ రేటుకు అమ్మడానికి తీసుకెళ్తున్నట్లుగా రషీద్ పోలీసుల ముందు ఒప్పుకున్నాడు. ఆటో ను సీజ్ చేసిన అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బస్సు, లారీ ఢీ..ప్రయాణికులకు గాయాలు

– జనగామ పాలకుర్తి మండల కేంద్రం రాజీవ్ చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు లారీ ఢీ కొన్నాయి. చౌరస్తాలో పలు షాపుల మీదికి లాకీ దూసుకెళ్లింది. బస్సులో ఉన్న ఆరుగురికి గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు.

# ఢిల్లీ రైల్వేస్టేషన్ లో ఏం జరిగింది...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16, (న్యూస్ పల్స్) మహా కుంభ మేళా నేపథ్యంలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో విషాదకర ఘటన జరిగింది. శనివారం రాత్రి ప్రయోగ్ రాజ్‌కు వెళ్లే రెండు రైళ్లు ఆలస్యంగా వస్తున్నట్లు ప్రకటన వచ్చింది. అనంతరం స్టేషన్‌లో భారీ రద్దీ నెలకొంది. కొద్దిసేపటికే తొక్కిసలాట దారి తీసింది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ తొక్కిసలాట ఘటనలో దాదాపు 18 మంది మృత్యువాత పడ్డారు. మరో 30 మంది గాయపడినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఘటన వెనుక ప్రత్యక్ష సాక్షుల వెర్షన్ మరోలా ఉంది. ఆదివారం కావడంతో మహా కుంభ మేళాకు వెళ్లేందుకు భారీ సంఖ్యలో భక్తులు న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. ఇసుకేస్తే రాలనంత జనం ఉన్నారన్నది ప్రత్యక్ష సాక్షులు కళ్లతో చూసింది చెప్పారు.

భక్తుల రద్దీని తగ్గించేందుకు రైల్వే అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేశారు.. చేస్తున్నారు కూడా. అర్ధరాత్రి నుంచి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. ఇందుకోసం ప్రయాణికులు భారీగా స్టేషన్ కు చేరుకున్నారు. రైలులో సీట్ల కోసం ప్రయాణికులు పడి గాపులు కాశారు. స్టేషన్‌కు వచ్చిన వారిలో చాలా మందికి టిక్కెట్లు లేవు. వారు టికెట్ కొనాలన్నా ప్లాట్ ఫారమ్ మీదకు వెళ్లాల్సిందే. ఉన్న ప్రాంతం నుంచి ఎవరూ బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. సీట్లు ఉండవేమో అన్న భయంతో రైలు ప్లాట్ ఫారమ్ మీదకు రాగానే ఒక్కసారిగా ఎగబడ్డారు. టికెట్ కలెక్టర్ వచ్చినప్పుడు తాము టికెట్ తీసుకుంటామని ఓ మహిళ చెప్పింది. ప్రత్యేక రైలులో సీటు సంపాదించింది, కానీ ఆమె టిక్కెట్ కొనలేదని తెలుస్తోంది. ప్రత్యేక రైళ్లలో చాలా మంది భక్తులు ఇదే విషయాన్ని చెబుతున్నారు. ప్లాట్‌ఫారమ్ టిక్కెట్లు లేకుండా వచ్చినవాళ్లు కొందరైతే.. టిక్కెట్లు లేకుండానే రైలు ఎక్కడానికి వచ్చినవారు మరికొందరు. రైలు ఎక్కి టిక్కెట్ తీసుకుందామని స్టేషన్ కు వచ్చినవారు మరికొందరు. మరోవైపు టికెట్లతో స్టేషన్ కు వచ్చినవారు ఇంకొందరు. ఇలా అన్ని వర్గాలు ప్రజలు రైలు ఎక్కాలన్నా కంగారుతో ఈ ఘటన జరిగిందని అంటున్నారు. ప్లాట్‌ఫారమ్ 13లో ప్రయాణికులు భారీగా ఉన్నారని ప్రత్యక్ష సాక్షి తెలిపాడు. 14, 15వ నెంబరు ప్లాట్‌ఫారమ్‌పై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉంది. ఒక్కసారిగా భారీగా ప్రయాణికులు ఆ రైలు వైపు వెళ్లడానికి ప్రయత్నించారు. ఆ కారణంగా తొక్కిసలాట జరిగి పలువురు స్పృహ కోల్పోయారు. ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన రైలు ఆ ఫ్లాట్ ఫారమ్ మీద ఉంది. వేరే ప్లాట్‌ఫారమ్ మీద రైలు ఉందని, మరో రెండు రైళ్లు ఆలస్యమని తెలియడంతో తొక్కిసలాట జరిగింది. ప్రయాణికులను నియంత్రించే పరిస్థితి కూడా అక్కడ లేదన్నది మరికొందరు చెబుతున్నారు. మరోవైపు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై హై లెవల్? కమిటీ దర్యాప్తు చేపట్టినట్టు రైల్వేశాఖ వెల్లడించింది. మరోవైపు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అతిషి బాధితులు చికిత్స పొందుతున్న ఆసుపత్రుల్ని సందర్శించారు. తొక్కిసలాటలో గాయపడిన వారిని పరామర్శించారు. శుక్రవారం ఒక్కరోజే ప్రయాగ్‌రాజ్‌కు నుంచి 328 రైళ్లల్లో దాదాపు 10.47 లక్షల మంది ప్రయాణించినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

10 లక్షల పరిహారం ప్రకటించిన రైల్వే

న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ తొక్కిసలాట ఘటనలో కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. దీనికి సంబంధించి కొంత సమాచారాన్ని సేకరించినట్టు సమాచారం. కేవలం ప్రత్యక్ష సాక్షులు చెప్పిన మాటలే కాకుండా మిగతా కోణాల్లో దర్యాప్తు మొదలుపెట్టారు ఢిల్లీ పోలీసులు. తొలుత స్టేషన్‌లో ఉన్న సీసీ టీవీ కెమెరాల ఫుటేజ్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాణాలు కోల్పోయిన 18 మందిలో 14 మంది మహిళలు ఉన్నారు. తొక్కిసలాట ఘటనలో మృతులు ఎక్కువగా ఢిల్లీ, బీహార్ ప్రాంతానికి చెందినవారు ఎక్కువగా ఉన్నారు.

బీహార్ కు చెందినవారు 9 మంది ఉన్నారు. అలాగే ఢిల్లీకి చెందినవారు 8 మంది కాగా, హర్యానా ప్రాంతానికి చెందినవారు ఒకరు ఉన్నారు. మృతుల వివరాలు జాబితాను పోలీసులు బయటపెట్టారు. ఆహాదేవి, పింకి దేవి, షీలా దేవి, వ్యోమ్ పూనమ్ దేవి, లలితా దేవి, సురుచి, కృష్ణ దేవి, విజయ్ మృతులు: నీరజ్, శాంతిదేవి, పూజాకుమార్, పూనమ్, సంగీతామాలిక్, మమతాఝూ, రియాసింగ్, బేబీకుమారి, మనోజ్ ఉన్నారు. ఇదిలావుండగా మృతుల కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం ప్రకటించింది భారతీయ రైల్వే. తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి 2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, అదనపు భద్రతా బలగాలను మొహరించినట్టు అధికారులు చెప్పుకొచ్చారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి 10 గంటల సమయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 14 మంది మహిళలు సహా 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట కారణంగా అనేక మంది మరణించడం, అనేకమంది గాయపడ్డారు. ఇది చాలా బాధాకరమైనదని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు రాసుకొచ్చారు. మరోవైపు ఈ ఘటన రైల్వే వైఫల్యాన్ని, ప్రభుత్వ ఆవేదనను మరోసారి బయటపెట్టిందన్నారు. ప్రయాగ్‌రాజ్‌కు పెద్ద సంఖ్యలో భక్తులు వెళుతున్నందున, స్టేషన్‌లో మెరుగైన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. నిర్వహణ లోపం, నిర్లక్ష్యం వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ప్రభుత్వం, యంత్రాంగం చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రియాక్ట్ అయ్యారు. తొక్కిసలాట ఘటన చాలా బాధాకరమన్నారు. స్టేషన్ నుండి బయటకు వస్తున్న వీడియోలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయని తెలిపారు. మృతుల వ్యవహారంలో మోడీ ప్రభుత్వం నిజాన్ని దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు.

ఇది అత్యంత సిగ్గుచేటు, ఖండించదగినదిగా ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ఈ ఘటనలో తప్పిపోయిన వారి గుర్తించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూనే, క్షతగాత్రులకు తక్షణ చికిత్స అందించేందుకు ఆరోగ్య సదుపాయాలు కల్పించాలన్నారు. ఢిల్లీ ఆపద్ధర్మ సీఎం అతిషి ఎక్స్ వేదికగా ప్రస్తావించారు. మహా కుంభ మేళాకు వెళ్తున్న భక్తులకు ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం, యూపీ ప్రభుత్వం కానీ ప్రజల భద్రత గురించి పట్టించుకోలేదన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో ఎలాంటి ఏర్పాట్లు లేవని, వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల కోసం సరైన వసతులు ఏర్పాటు చేయలేదన్నారు.

# దొంగ నోట్ల ముఠా ఆట కట్టు

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16, నిక్కైనా పాపం పండాలంటారు.. ఎంత తెలివిగా నేరం చేసినా ఏదో రోజున పాపం పండి పట్టుబడక తప్పదు అంటుంటారు.. గత కొంత కాలంగా దొంగ నోట్లను దర్జాగా మారుస్తూ చలమనీ అవుతున్న కేటుగాళ్లు చిన్న తప్పుకు అడ్డంగా దొరికి కటకటాటల పాలయ్యారు.. ఒకడిని అదుపులోకి తీసుకుని కూపీ లాగితే దొంగనోట్ల డొంక మొత్తం కదిలింది. మొత్తం ఈ దొంగనోట్ల ముఠా నుంచి ఏకంగా ఒక కోటి ఆరులక్షల యాభై ఎనిమిదివేల(1,06,58,000) పట్టుకుని సీజ్‌చేసిన పోలీసులు అయిదుగురి ముఠాను అరెస్ట్‌చేసి కటకటాల వెనక్కు పంపారు..తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలుకు చెందిన పల్లి రాంబాబు స్థానికంగా కార్ మెకానిక్ కాగా ఈ నెల ఒకటో తేదీన తన వద్దకు గంగవరం మండలం బాలంతరం గ్రామానికి చెందిన చిట్టూరి హరిబాబు అనే వ్యక్తి తన వ్యాన్ పాడైందని వచ్చాడు.. తన స్నేహితుడైన మరో మెకానిక్ ఆకుల పవన్, రాంబాబు కలిసి హరిబాబుకు చెందిన వ్యాన్‌ను గ్యారేజ్‌కు తీసుకెళ్లి తనిఖీచేయగా రూ.10వేలు అవుతుందని తెలిపారు. అయితే దీనికి అడ్వాన్స్‌గా రూ.2000 సదరు వ్యాన్ ఓనర్ హరిబాబు ఇచ్చాడు. వ్యాన్ రిపేరింగ్‌కు కావాల్సిన సామానులు కొనేందుకు ఆటో మొబైల్ షాపుకు వెళ్లగా అక్కడ హరిబాబు ఇచ్చిన నాలుగు అయిదు వందల నోట్లు దొంగనోట్లుగా తేలింది.. దీంతో ఈవిషయాన్ని బిక్కవోలు ఎస్సై వి.రవిచంద్రకుమార్‌కు తెలిపిన క్రమంలో మెకానిక్ పల్లి రాంబాబు ఫిర్యాదు పై చిట్టూరి హరిబాబును అదుపులోకి తీసుకున్నారు.. దీంతో పోలీసులకు దొంగ నోట్ల ముఠా తీగ దొరికింది.. బిక్కవోలులో కార్ మెకానిక్ ఫిర్యాదుపై చిట్టూరి హరిబాబును అదుపులోకితీసుకుని తమదైన శైలిలో విచారించిన పోలీసులకు ఈ ముఠా చాలా కాలంగా ఈ దొంగనోట్ల చలామని చేస్తున్నట్లు వెల్లడయ్యింది. ఈక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ పర్యవేక్షనలో ఈస్ట్‌జోన్ డీఎస్పీ పి.విద్య ఆధ్వర్యంలో అనపర్తి సీఐ వీఎల్‌వీకే సుమంత్ నేతృత్వంలో బిక్కవోలు, అనపర్తి, రంగంపేట పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుల కూపీ లాగే దర్యాప్తును ప్రారంభించారు. చిట్టూరి హరిబాబు నుంచి రాబట్టిన సమాచారంతో ఈ ముఠా సభ్యులైన కాజులూరు మండలం కుయ్యేరుకు చెందిన శీలం కేదారీశ్వరరావు, కాజులూరు మండలం దుగ్గుదూరుకు చెందిన చీకట్ల ఏడుకొండలు, తొండంగి మండలం బెండపూడికి చెందిన ధోనేపూడి మధులను అరెస్ట్‌చేసి వారి వద్దనుంచి 756 నకిలీ 500 నోట్లును స్వాదీనం చేసుకుని వారిని రిమాండ్‌కు పంపారు. అయితే వీరందరికీ గుంటూరునుంచి నకిలీ కరెన్సీ సరఫరా అవుతుందని గమనించిన పోలీసులు గుంటూరులో కీలక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు..బిక్కవోలు లో దొరికిన తీగను లాగితే గుంటూరులో పోలీసులకు గుంటూరులో అసలు డొంక దొరికింది. విశాఖపట్నం అక్కయ్యపాలెంకు చెందిన కర్రి మణికుమార్ ప్రస్తుతం నివాసం ఉంటున్న గుంటూరులోని బాలాజీనగర్ వద్ద తనిఖీలు చేసిన పోలీసులకు నకిలీ కరెన్సీ భారీ మొత్తంలో దొరికింది. 39,700 నకిలీ 500, 200 నోట్లు లభ్యమయ్యాయి. వీటి విలువ రూ. 1,02,80,000 కాగా నిందితుని వద్దనుంచి కంప్యూటర్, సీపీయూ, లామినేటర్, పెన్‌డ్రైవ్‌లు, స్కానర్లు, ఎస్‌బీఐ పేపర్ షీలను స్వాదీనం చేసుకుని నిందితున్ని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపారు. నిందితుల వద్దనుంచి మొత్తం రూ.1,06,58,000 నకిలీ కరెన్సీ స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగనోట్ల మూఠాను గుట్టురట్టు చేసిన పోలీసులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.నందకిషోర్ అభినందించారు. చాకచక్యంగా కేసును ఛేదించిన అనపర్తి సీఐ వీఎల్‌వీకే సుమంత్, బిక్కవోలు, అనపర్తి, రంగంపేట ఎస్సైలు వి.రవిచంద్రకుమార్, వి.శ్రీను, టి.కృష్ణసాయిలతోపాటు సిబ్బంది ఏవీ సత్యప్రసాద్, పి.రఘు, కానిస్టేబుళ్లు ఎం.వీరబాబు, కె.తిరుమలయాదవ్, వి.త్రీమూర్తులు, వి.శివ, వి.రవికుమార్,వి.వరప్రసాద్‌లను ఎస్పీ అభినందించారు.

# 100 కోట్లుపైనే ఏఈ సతీష్ ఆదాయం

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16, ధృతగా మెలగాల్సిన కొందరు ప్రభుత్వ ఉద్యోగులు దారి తప్పుతున్నారు. కాసులకు కక్కుర్తి పడి అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే జీతభత్యాలు చాలవన్నట్లు.. పేదలు, సామాన్యుల రక్తం జలగలా పీలుస్తున్నారు. ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రతి పనికి ఓ రేటు కడుతూ కొందరు అధికారులు లంచాలు తీసుకుంటున్నారు. ఏ చిన్న ఫైల్‌పై సంతకం పెట్టాలన్నా టేబుల్ కింద చేయి తడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల వరుస దాడులతో లంచం తీసుకుంటున్న కొందరు ప్రభుత్వ ఆట కట్టించిన ఏసీబీ వలకు మరో భారీ తిమింగలం చిక్కింది. ఆ అధికారి అక్రమాస్తులు చూసి అధికారులు సైతం షాక్‌కు గురయ్యారు. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా రూ.100 కోట్లకు పైగా అక్రమంగా సంపాదించినట్లు గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ గచ్చిబౌలిలో విద్యుత్ శాఖ ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న సతీష్ రెడ్డి లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఓ వ్యక్తి నుంచి రూ.50వేలు లంచం తీసుకుంటుండగా.. రెండ్రోజుల క్రితం అధికారులు పట్టుకున్నారు. దీంతో నిన్నటి నుంచి సతీష్ నివాసంతోపాటు వివిధ ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా ఆస్తులు బయటపడ్డాయి. హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో సతీష్ రెడ్డికి 22 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. ఓపెన్ ప్లాట్లు, విల్లా, కమర్షియల్ భవనాలు ఉన్నట్లు విచారణలో తేలింది. ఈ మె?త్తం స్థిరాస్తుల మార్కెట్ విలువ ప్రస్తుతం రూ.100 కోట్లకు పైగానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏడీఈ సతీష్ నివాసంలో ఆ ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బంగారం, డబ్బు స్వాధీనం చేసుకున్నారు. సోదాల అనంతరం ఏసీబీ అధికారులు సతీష్ రెడ్డిని రిమాండ్‌కు తరలించారు. అతడిని కస్టడీకి తీసుకొని విచారిస్తే మరిన్ని ఆస్తుల వివరాలు వెల్లడయ్యే అవకాశముందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. కాగా, లంచం తీసుకోవటంతో పాటు లంచం ఇవ్వటం కూడా నేరమని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవ్వరైనా లంచం అడిగితే ఏసీబీ అధికారులను సంప్రదించాలని సూచిస్తున్నారు. లంచం రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని.. ప్రజలు నిర్భంగాయ అవినీతి అధికారులపై

# మంగళగిరిలో 5 కేజీల బంగారం చోరీ

గుంటూరు, ఫిబ్రవరి 16,గుంటూరు జిల్లాలో కొందరు దుండగులు సినిమా రేంజ్‌లో భారీ చోరీకి పాల్పడ్డారు. భారీగా బంగారు నగలతో కూడిన బ్యాగుతో వెళ్తున్న వ్యక్తిని అడ్డగించారు. బైక్‌పై వచ్చిన దుండగులు.. ఆ వ్యక్తిని అడ్డుకుని బెదిరించారు. అనంతరం అతడి వద్ద ఉన్న బ్యాగుతో అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో ఆ వ్యక్తి చేసేదేమీ లేక పోలీసులను ఆశ్రయించాడు. తన వద్ద ఉన్న బంగారు నగల బ్యాగును కొందరు ఎత్తుకుపోయారని మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ బంగారు నగలు ఎత్తుకెళ్లిన దొంగలను పట్టుకునేందుకు ఆ ప్రాంతం మొత్తం గాలింపు చేపట్టారు. మంగళగిరి మండల కేంద్రంలో శనివారం రాత్రి ఈ భారీ చోరీ చోటు చేసుకుంది. దాదాపుగా 5 కిలోల బంగారు నగలు అపహరణకు గురి కావడం తీవ్ర కలకలం రేపుతోంది. విజయవాడ డీవీఆర్ జ్యువెలరీ షాప్ యజమాని రాము విజయవాడ నుంచి గుంటూరు జిల్లాలోని మంగళగిరికి శనివారం రాత్రి బయల్దేరాడు. అయితే మంగళగిరి మండలం ఆత్మకూరు అండర్ పాస్ వద్దకు రాగానే ఈ చోరీ జరిగింది. అంతకుముందు నుంచే రామును బైక్‌పై ఫాలో అయిన ఇద్దరు దుండగులు.. అతడిని బెదిరించారు. చంపేస్తామని బెదిరించిన ఆ దుండగులు.. రాము వద్ద ఉన్న బంగారు ఆభరణాల బ్యాగును తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో భయంతో వణికిపోయిన రాము.. హుటాహుటిన మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన దొంగతనం గురించి వివరించి ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి.. ఆ బంగారం దొంగలను పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. చోరీ జరిగిన ఆత్మకూర్ అండర్ పాస్ పరిసర ప్రాంతాలను ముమ్మరంగా గాలించారు. అయినా దొంగల జాడ తెలియకపోవడంతో కేసు నమోదు చేసుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు.. ఈ ఘటనపై విచారణ చేపట్టారు. అయితే తన వద్ద ఉన్న బ్యాగులో 4.900 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నాయని.. డీవీఆర్ జ్యువెలరీ షాప్ ఓనర్ రాము ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.4 కోట్లకుపైనే ఉంటుందని పోలీసులకు వివరించాడు.

# పోటాపోటీగా కొనసాగుతున్న ప్రచారం

**అదిలాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16 అడవుల జిల్లాగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లాలో అడవి బిడ్డలు అంచెలంచెలుగా ఎదుగుతూ ముందుకు నడుస్తున్నారు. మారుమూల గ్రామంలో పుట్టిన ఓ బిడ్డ, పెరిగింది అడవుల్లోనే అయినా ఉన్నత విద్యనభ్యసించి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఎదిగారు. ప్రస్తుతం మల్లారెడ్డి కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఆయన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దిగారు. అయనే అవినాష్ జాదవ్. ఇంతకీ ఈ అవినాష్ జాదవ్ కథేంటీ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన ఎందుకు పోటి చేస్తున్నారో పూర్తి వివరాలపై ఓ లుక్కేయండిఆదిలాబాద్ జిల్లాలో ఏంతో మంది అడవుల్లో ఉంటూనే తమ స్కూల్ చదువు అక్కడే పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం ఇతర జిల్లాలకు వెళ్లి చదువులకు పెద్ద పీట వేసేలా ఉన్నత చదువులు చదివి ప్రొఫెసర్ గా ఎదిగారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఛీఛ్ ధరి, ఖానాపూర్ గ్రామంలో పుట్టిన గిరిజన బిడ్డ అవినాష్ జాదవ్.. పుట్టింది అటవీ ప్రాంతంలోని మారుమూల గ్రామమైన ఖానాపూర్ కానీ, ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతూ అంచలంచెలుగా ఎదిగారు. నేడు మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేస్తున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేస్తూనే, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఓ గిరిజన బిడ్డ తొలిసారిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నందున తనకు అందరి సహకారం కోరుతున్నారు. తాను పుట్టిన మారుమూల కొండ ప్రాంతమైన ఖానాపూర్ అయినప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం పట్టభద్రుల ఎన్నికల్లో పోటీకి నిలిచానని అవినాష్ జాదవ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను నిలవగా, బ్యాలెట్ లో తనకు 15వ నంబరు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. తమ దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి 15వ తేదీన ఉండడం తనకు కలిసి వస్తుందన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతోనే 15వ తేదీ నుంచి తాను పుట్టిన ఖానాపూర్ గ్రామం నుండి ప్రచారం మొదలుపెట్టారు. తన తల్లిదండ్రుల కృషి వల్లే కొండల ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తూ.. చిచ్ ధరి, ఖానాపూర్ నుండి నిర్మల్ లోని సారంగాపూర్ ప్రాంతం వరకు ఉపాధి నిమిత్తం వెళ్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివినట్లు తెలిపారు. నేడు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నా.. సొంత గడ్డకు ఏదైనా చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోను పోటీకి నిలిచానని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అట్టడుగు వర్గాల ప్రజలు, ఉద్యోగులు గ్రాడ్యుయేట్లు తమ సమస్యల కోసం ప్రశ్నించే గొంతుకగా అవినాష్ జాదవ్ ను గెలిపించాలని కోరారు. 'ఎన్నో కష్టాలు అనుభవించి నేడు ఈ స్థాయికి ఎదిగా. ఇదంతా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితోనే సాధ్యమైంది. ప్రజలకు సేవ చేసేందుకు ఈ దారి ఎంచుకున్నాను. ఇది కాకపోయినా ఎప్పటికైనా లక్ష్యం చేరుకుంటా. యువత కూడా పట్టుదలతో శ్రమించాలని, కష్టపడితే ఏదైనా సాధ్యం. ఈ పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గిరిజన బిడ్డనైన తనను గెలిపించాలని, తనకు అందరు కూడా అండగా నిలవాలని' అవినాష్ జాదవ్ కోరారు.

# కారు డ్రైవర్ కుటుంబానికి ఆర్ధిక సాయం

రాజమండ్రి, ఫిబ్రవరి 16, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం దారుణ హత్య, మృతదేహం డోర్ డెలివరీ అంశం అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని కుదిపేసింది. అధికార పార్టీ నాయకుడి అరాచకాలను ఎదురొడ్డి ఆ పేద కుటుంబం న్యాయం కోసం పోరాడింది. బెదిరింపులకు తలొగ్గకుండా న్యాయపోరాటం చేసింది. ఫలితంగా రెక్కాడితే డొక్కాడని ఆ బడుగు జీవులపై అప్పటి ప్రభుత్వం కక్షగట్టి మరీ పింఛన్ సొమ్ములు నిలిపివేసింది. పైగా కోర్టు ఖర్చులు, రాకపోకల ఖర్చులు తడిసి మోపడయ్యాయి.

అల్లాడుతున్న సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకుంది. ఒకరకంగా టీడీపీ అధికారంలోకి రావడానికి ఉడతాభక్తి సాయంగా ఉపయోగపడిన సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సుబ్రహ్మణ్యం కుటుంబానికి చంద్రబాబు సాయం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వద్ద కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న వీధి సుబ్రహ్మణ్యం హత్యకు గురికాగా....మృతదేహాన్ని అనంతబాబే నేరుగా డ్రైవర్ ఇంటి వద్ద డోర్ డెలివరచేశాడు. దీనిపై పెద్దఎత్తున ఆందోళన జరగ్గా.....అనంతబాబు జైలుపాలయ్యాడు. అప్పట్లో సుబ్రహ్మణ్యం కుటుంబానికి నాటి సీఎం జగన్ ఆర్థికసాయం చేస్తానని హామీ ఇచ్చినా....ఒక్క రూపాయి ఇవ్వలేదు. వీధి సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చి మరిచిన విషయాన్ని న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం పరిహారం పంపిణీకి చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు ఆ కుటుంబానికి బకాయి ఉన్న పింఛన్ సొమ్ము రూ.1,20,438లతో పాటు ..ఎస్సీ, ఎస్టీ ఛార్జిషీటు పరిహారం రూ.2,06,250 సొమ్మును అధికారులు బ్యాంకులో జమ చేశారు. ఆపదలో కూటమి ప్రభుత్వం ఆదుకుందని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు సత్యనారాయణ, నూకరత్నం ఆనందం వ్యక్తం చేశారు.

చెట్టంత ఎదిగిన కొడుకుని దుర్మార్గులు దారుణంగా కొట్టి చంపేశారని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు. జీవితచరమాంకంలో అండంగా ఉంటాడని భావిస్తే...అనంతబాబు ఆ అనంత లోకాలకు పంపించేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కిరాతకంగా హత్య చేసిన నిందితులు ఇంకా ఆనందంగా బయటే తిరుగుతున్నారని...వెంటనే అనంతబాబు బెయిల్ రద్దు చేసి శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సుబ్రహ్మణ్యంను హత్య చేయడం అనంతబాబు ఒక్కడితోనే సాధ్యంకాదని....అతనికి సహకరించిన సహచరులనూ అరెస్ట్ చేయాలని తల్లిదండ్రులు కోరారు. వారందరికీ శిక్షపడితేనే తమ కుమారుడి ఆత్మకు శాంతి లభిస్తుందన్నారు. కుమారుడు చనిపోయిన నాటి నుంచి తమకు న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు, దళిత నాయకుడు పిట్టావరప్రసాద్ అండగా ఉన్నారని...తమ తరఫున పోరాడారని తెలిపారు. తమకు అండగా నిలిచిన వారందరికీ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పింఛను, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారువైసీపీ హయాంలో అధికారం అండతో రెచ్చిపోయిన ప్రతిఒక్కరిపైనా చర్యలు ఉంటాయని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ప్రభుత్వం ఎవరిపైనా కక్షసాధింపు చేయదని...చట్టప్రకారమే దోషులకు శిక్షపడుతుందని ఆయన తెలిపారు. సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు

**రేణిగుంట ఎయిర్పోర్ట్ లో మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం.**

రేణిగుంట ఎయిర్ పోర్టులో మంత్రి లోకేష్ కు ఘనస్వాగతం లభించింది. అయనకు కు స్వాగతం కార్యకర్తలు నాయకులు అభిమా నులు పలికేందుకు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్నారు. ఎయిర్పోర్టులో మంత్రి లోకేష్ ను వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులు కలిసారు. మంత్రి అచ్చం నాయుడుతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు. అక్కడ నుంచి నెల్లూరు బయలుదేరారు.

# ఆర్కే బీచ్ రోడ్డులో పింక్ వాక్

విశాఖపట్నం క్యాన్సర్ నివారణ నినాదంతో విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో పింక్ శారీ వాక్ నిర్వహించారు. రోహిత్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దీనికి అతిథిగా సినీనటి గౌతమి, వ్యాఖ్యాత శిల్పా చక్రవర్తి హాజరయ్యారు. పెద్ద ఎత్తున మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్యాన్సర్ వ్యాది పట్ల మహిళలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళల్లో ఈ వ్యాది పట్ల పూర్తి స్థాయిలో అవగాహన వచ్చేలా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తైన నిర్వహించారు. ఈ వాక్ కు భారీగా మహిళలు తరలిరావడంతో సాగరతీరం సందడిగా మారింది.

# వరంగల్ లో కిషన్ రెడ్డి ప్రచారం



**వరంగల్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16,తెలంగాణలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి హీటెక్కింది. ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంది. దీంతో అధికార కాంగ్రెస్- విపక్ష బీజేపీలో కీలక నేతలు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. గ్రాడ్యుయేట్, టీచర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా వరంగల్‌లో బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పర్యటించారు. గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారాయన.రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాన పార్టీలైన అధికార కాంగ్రెస్-బీజేపీలు తమ అభ్యర్థులను గెలుపించుకునేందుకు తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. రోజుకో నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దీంతో ఆ పార్టీ నేతలు ఫుల్‌జోష్‌లో ఉన్నారు. తెలంగాణ జరగనున్న మూడు ఎమ్మెల్సీలను కైవసం చేసుకోవాలని భావిస్తున్నారు. తెర వెనుక పావులు కదుపుతున్నారు.టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. వేద ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక విషయాలు ప్రస్తావించారాయన. తెలంగాణలో జరగనున్న రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానంలో తమ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమన్నారు. మేధావులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు బీజేపీ వైపు చూస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌పై వ్యతిరేకత వల్ల సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిందన్నారు. కాంగ్రెస్ పై వ్యతిరేకత వల్ల బీజేపీకి గెలుస్తుందని జోస్యం చెప్పారు.బీఆర్ఎస్‌ను గద్దె దించేందుకు ప్రజలకు పదేళ్లు పట్టిందన్నారు. ప్రతిపక్షం, ప్రశ్నించే గొంతు ఉండకూడదని ఆ పార్టీ ప్రయత్నించి బోర్లా పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులను పార్టీలో చేర్చుకొని శాసన మండలిని నీరు గార్చారని దుయ్యబట్టారు. శాసన మండలిలో మేధావులు, విద్యావంతులు ప్రభుత్వానికి కీలక సూచనలు చేస్తారని గుర్తు చేశారు. అందుకే శాసన మండలిని రాజ్యాంగ నిపుణులు ఏర్పాటు చేశారని వివరించారు. శాసనసభ చేసిన చట్టాలపై మేదావులు మండలిలో సూచనలు, సలహాలు చేసేవారని చెప్పుకొచ్చారు. ప్రజల గుండె చప్పుడు వినిపించే మండలిని తన భజన చేసే సభగా కేసీఆర్ మార్చారని మండిపడ్డారు.పనిలోపనిగా కాంగ్రెస్ సర్కార్‌పై నోరు ఎత్తారు. ప్రభుత్వంపై ఏడాదిలో వ్యతిరేకత మొదలైందన్నారు కిషన్ రెడ్డి. ప్రస్తుతం కాంగ్రెస్‌ను, బీఆర్ఎస్‌ను ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.వ్యతిరేకతను మరల్చేందుకు లేని విషయాలను సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని చెప్పుకొచ్చారు బీజేపీ అధ్యక్షుడు. మోడీపై, కేంద్రంపై మాట్లాడినంత మాత్రాన వైఫల్యాలను ప్రజలు మార్చిపోరని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై బీజేపీ పోరాటం చేస్తుందని వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను తమవైపు తిప్పుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది బీజేపీ. ఈ క్రమంలో మాటల యుద్ధానికి తెరలేపినట్టు కనిపిస్తోంది. నార్మల్‌గా అయితే అధికార పార్టీ ఎన్నికల్లో ఎడ్జ్ ఉంటుందని కొందరు నేతల మాట. ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి గెలుచుకుని అధికార పార్టీకి తామే ప్రత్యామ్నాయమని చెప్పే ప్రయత్నం చేస్తోంది బీజేపీ. మరి ఓటర్లు ఎటువైపు అన్నది చూడాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే.

# పాటలనే నమ్ముకున్నాం... పార్టీలు కాదు



**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16, సింగర్ మంగ్లీ ఎట్టకేలకు స్పందించారు. అరసవెల్లి దేవాలయంను ఇటీవల కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి మంగ్లీ సందర్శించారు. ఈ సంధర్భంగా సోషల్ మీడియాలో తెలుగు దేశం పార్టీకి, చంద్రబాబుకు మద్దతుగా పాటలు పాడేందుకు విముఖత చూపిన మంగ్లీకి ఇన్ని మర్యాదలా అంటూ సోషల్ మీడియా కోడై కూసింది. రోజురోజుకు మంగ్లీ లక్ష్యంగా ట్రోలింగ్స్, విమర్శలు ఎక్కువ కావడంతో అసలు విషయాన్ని మంగ్లీ బయటకు చెప్పేశారు.మంగ్లీ విడుదల చేసిన పత్రికా ప్రకటన మేరకు.. అరసవల్లి దేవాలయంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి దర్శనంపై చాలా మంది విమర్శించడం బాధ కలిగించిందన్నారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్సీపి కి చెందిన కొందరు లీడర్లు సంప్రదిస్తే పాటపాడానని, దాని తర్వాత రెండు నియోజకవర్గాల్లో క్యాంపెయిన్ చేసినట్లు మంగ్లీ అంగీకరించారు. ఆ నియోజకవర్గాలలో తనకు వ్యక్తిగతంగా నాయకులు తెలిసినందునే, తాను ప్రచారంలో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. కానీ ప్రచారంలో పాల్గొన్నా ఎవరినీ ఒక్క మాట కూడా విమర్శించలేదని మంగ్లీ వివరించారుతాను ఎక్కడా కూడ వైసీపీ జెండా మోయలేదని, అలాగే ఏ పార్టీ కండువాను కప్పుకోలేదని మంగ్లీ అన్నారు. అప్పటి పరిస్థితుల్లో ఒక కళాకారిణిగా పాటలు పాడాను, వైఎస్సార్సీపి ఒక్కటే కాదు, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలతో పాటు దాదాపు అన్ని పార్టీల లీడర్లకు పాటలు పాడానన్నారు. కాని అప్పటికే తనపై రాజకీయ పార్టీ ముద్ర పడటంతో మిగతా పార్టీలకు పాటలు పాడే ఛాన్స్ దూరమయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చాలా అవకాశాలు కోల్పోయానని, అవమానాలు కూడా ఎదుర్కొన్నట్లు ఆమె తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో వైసీపీ కి పాటలు పాడాలని పిలుపు వచ్చినా, తాను సున్నితంగా తిరస్కరించినట్లు మంగ్లీ అన్నారు. ఒక కళాకారిణిగా గుర్తించి ఎస్వీబిసి ఛానల్ సలహాదారురాలిగా నియమిస్తున్నట్లు ఛానల్ అధికారులు తనను సంప్రదించారన్నారు. తాను ఆ పదవి స్వీకరించాలా వద్దా అని చాలా రోజులు తర్జన భర్జన పడినట్లు, ఇది రాజకీయ పదవి కాదని, అప్పటికే చాలా మంది కళాకారులు సలహాదారులుగా చేశారని తన శ్రేయోభిలాషులు సూచించారని ఆమె వివరించారు. మా ఇంటి ఇలవేల్పు శ్రీవారి సన్నిధిలో ఎలాంటి అవకాశం వచ్చినా తిరస్కరించరాదనే ఉద్దేశంతో ఆ పదవిని కొనసాగించానే తప్ప ఎక్కడా బహిరంగంగా ఆ పదవి గురించి ప్రకటించుకోలేదన్నారు మంగ్లీ.తాను పాటను నమ్ముకునే వచ్చాను కాని పార్టీలను, పదవులను నమ్ముకొని రాలేదని మంగ్లీ తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడును తాను ఎక్కడా అనని మాటలను, ఆధారాలు లేకుండా వాస్తవాలు తెలీకుండా కొందరు కావాలనే రాజకీయ లబ్ది కోసం ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు, టీడీపీకి తాను పాట పాడను అన్న మాట ముమ్మాటికి వాస్తవం కాదని మంగ్లీ ప్రమాణం చేసి చేశారు. మొదట్లో వైసీపీకి పాడిన కారణంగానే, 2019 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎవరూ కూడ సంప్రదించలేదని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం కలిగిన అంతపెద్ద మనిషిని తాను అంతమాట అన్నానని ప్రచారం చేయడం న్యాయమేనా ? 2019 ఎన్నికల్లోని వీడియో క్లిప్పులతో రాజకీయపార్టీలకు ముడిపెట్టి విష ప్రచారం చేయడం సమంజసమా అంటూ ప్రశ్నించారు.ఒక గిరిజన కుటుంబం నుంచి వచ్చిన బలహీనురాలిపై ఇలాంటి వ్యతిరేక ప్రచారం చేయటం చాలా బాధాకరంగా ఉందని, ఎలాంటి రాజకీయ అభిమతాలు కాని, పక్షపాతాలు కాని లేవు, నేను ఏ పార్టీ ప్రచార కార్యకర్తను కానంటూ మంగ్లీ తేల్చి చెప్పారు. అందరు నాయకులపై గౌరవం ఉందని, ప్రతి ఒక్కరూ తనకు ఆదర్శనీయులని, తాను హాజరయ్యే కార్యక్రమాలు కేవలం కళాదృష్టితోనే చూడమని వేడుకుంటున్నట్లు మంగ్లీ ప్రకటన సారాంశం. మరి ఇప్పటికైనా ట్రోలింగ్స్ కి ఎండ్ కార్డు పడేనా అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

# సంగారెడ్డిలో దారుణం

**మెదక్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16, ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా కామాంధులు రెచ్చిపోతున్నారు. మహిళ ఒంటిరిగా కనిపిస్తేచాలు ఆమెని తమ వశం చేసుకోవాలని భావిస్తారు. అలాంటి వారిలో తమిళనాడుకు చెందిన మాధవన్ ఒకడు. భర్త ముందు ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. సంచలనం రేపిన ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది.దేవుడి మొక్కు తీర్చుకుని కాలి నడకన ఇంటికి తన భర్తతో ప్రయాణం అయ్యింది ఓ మహిళ. నడుస్తూ ఆలసిపోవడంతో మార్గమధ్యలో ఓ చెట్టు కింద భర్తతో కలిసి నిద్రపోతుంది. ఆ వివాహితపై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. అడ్డుకోబోయిన ఆమె భర్తను కొట్టి దుశ్చర్యకు తెగబడ్డాడు. సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాదిలో శుక్రవారం రాత్రి ఈ దారుణమైన ఘటన జరిగిందిసంగారెడ్డి పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ఓ తండాకు చెందిన దంపతులు సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా మొక్కులు చెల్లించారు. ఈ నెల రెండున తమ స్వగ్రామం నుంచి అనంతపురం జిల్లా నేరడిగొండకు కాలినడకన వెళ్లారు. అక్కడ మొక్కులు చెల్లించిన తర్వాత కాలినడకన ఇంటికి తిరిగి వస్తున్నారు ఆ దంపతులు. సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాది గ్రామానికి చేరుకున్నారు. ఫసల్‌వాదిలో జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో భోజనం చేసి పక్కనేవున్న ఓ చెట్టు కింద నిద్రపోయారు ఆ దంపతులు. నిర్మాణంలో ఉన్న విద్యాపీఠం ఆలయంలో పెయింటింగ్ పనులు చేస్తున్నాడు తమిళనాడుకు చెందిన 34 ఏళ్ల మాధవన్. ఆమెని ఎలాగైన తన వశం చేసుకోవాలని భావించాడు.అర్ధరాత్రి సమయంలో భర్త కళ్ల ముందే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అడ్డుకోబోయిన భర్తను బండరాయితో గాయపరిచాడు. నిందితుడి నుంచి తప్పించుకున్న మహిళ భర్త 100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. వివరాలు సేకరించిన తర్వాత నిందితుడు మాధవన్‌ను అదుపులోకి తీసుకున్నారు. నేరం అంగీకరించడంతో నిందితుడ్ని

# నటి కృష్ణవేణి మరణం... చంద్రబాబు సంతాపం



విజయవాడ, ఫిబ్రవరి 16, సీనియర్ నటి, నిర్మాత కృష్ణవేణి (101) ఆదివారం నాడు కన్నుమూశారు. ఎన్టీఆర్‌ను మన దేశం సినిమాతో తెరకు పరిచయం చేశారు నిర్మాత కృష్ణవేణి. బాలనటిగా, నటిగా, నిర్మాతగా ఎన్నో మరుపురాని చిత్రాలను పరిశ్రమకు అందించారు. ఆమె మరణం పట్ల సీఎం చంద్రబాబు స్పందించారు. ‘అలనాటి నటీమణి, సినీ నిర్మాత కృష్ణవేణి మృతి నన్ను బాధించింది. 102 సంవత్సరాల పరిపూర్ణ జీవితం గడిపిన కృష్ణవేణి గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ‘మన దేశం’ చిత్రంతో ఎన్టీఆర్ ను చిత్ర రంగానికి పరిచయం చేసి కళారంగానికి వారు చేసిన సేవ మరువలేనిది. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను’ అని ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.చలనచిత్ర రంగంలో తమదైన ముద్ర వేసిన సినీ నిర్మాత, తొలితరం హీరోయిన్ కృష్ణవేణి మృతి బాధ కలిగించింది. శోభనాచల స్టూడియో అధినేతగా, వివిధ చిత్రాలకు నిర్మాతగా, నటిగా ఆమె ఎనలేని సేవలు అందించారు. రఘుపతి వెంకయ్య అవార్డుతో పాటు ప్రతిష్టాత్మక అవార్డులను పొందిన కృష్ణవేణి తెలుగు సినీ పరిశ్రమకు వన్నె తెచ్చారు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థి సున్నాను. ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసున్నాను అని నారా లోకేష్ సంతాపాన్ని ప్రకటించారు.నందమూరి రామకృష్ణ స్పందిస్తూ.. ‘చలన చిత్ర సీమకు మరచిపోలేని చీకటి రోజు. మా దైవం నాన్న, నందమూరి తారక రామారావు గారిని 1949లో ‘మన దేశం’ చిత్రంతో వెండితెరకు పరిచయం చేసిన మహాతల్లి, మన దేశం చిత్రం నిర్మాత శ్రీమతి కృష్ణవేణమ్మ గారు స్వర్గస్తులవడం మాకు తీవ్ర దుఃఖాన్ని కలిగించింది’ అంటూ ఎమోషనల్ అయ్యాడు. మా కుటుంబం తరఫున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆ పరమాత్మ ఆమె ఆత్మకు శాంతి కలగజేయాలని ప్రార్థిస్తున్నాము అంటూ పోస్ట్ వేశారు. ఇక బాలయ్య సైతం కృష్ణవేణి మరణ వార్త మీద స్పందిస్తూ సంతాపాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రాహూల్ గాంధీ బ్రాహ్మణుడు...

## జగ్గారెడ్డి కొత్త భాష్యం

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16,ఎమ్మెల్సీ ఎన్నికల వేళ తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా వెడెక్కాయి. నేతల మధ్య మాటలు వ్యక్తిగతానికి దారి తీస్తున్నాయి. లేటెస్ట్‌గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన కామెంట్స్ మీద రుసరుసలాడారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి. రాహుల్ గాంధీది బ్రహ్మణ కులమని, ఆయనది హిందూ మతమన్నారు. సోనియాగాంధీ క్రైస్తవురాలు అని బండి మాట్లాడారు. హిందూ ధర్మ ప్రకారం భర్త కులమే భార్యకు వర్తిస్తుందని, ఈ చిన్న లాజిక్ ను కేంద్రమంత్రి ఎలా మిస్సయ్యారని ప్రస్తావించారు.ఆదివారం ఉదయం గాంధీభవన్‌లో మీడియా ముందుకొచ్చారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి. అసలు గాంధీలపై బండి సంజయ్‌కు తెలిసి మాట్లాడారా? తెలియక మాట్లాడారా? అంటూ ప్రశ్నలు రైజ్ చేశారు. స్వాతంత్ర సంగ్రామం నుంచి వచ్చిన కుటుంబం వారిదని, రాహుల్ గాంధీ అంటే ఓ చరిత్ర అని అన్నారు.రాహుల్‌గాంధీ కుటుంబం బ్రాహ్మణులని అన్నారు జగ్గారెడ్డి. బ్రాహ్మణులు.. హిందువులు కారా? అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారు. బండి సంజయ్ లాంటి వాళ్ళకు అవగాహన కోసం కొన్ని విషయాలు చెప్పారు. మీకేమైనా డౌట్ ఉందా? అంటూ ప్రశ్న లేవనెత్తారు. రాహుల్ గాంధీ ఎప్పుడూ కులం గురించి మాట్లాడలేదని, సోనియా గాంధీ ఏ మతమని బండి సంజయ్ ప్రస్తావించడాన్ని తప్పుబట్టారు. ఇదే క్రమంలో తన ఫ్యామిలీ గురించి వివరించారు.సోనియా గాంధీ భర్త రాజీవ్ బ్రాహ్మణుడని, హిందూ ధర్మ ప్రకారం సోనియా గాంధీ బ్రాహ్మణ కుటుంబమే అవుతుందన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత. ఈ విషయంలో ఆయన మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. ఇందిరాగాంధీ భర్త ఫిరోజ్‌కు ఉద్యమ కాలంలో ఆయన పేరుంది. ఫిరోజ్ గాంధీ పేరు కాలక్రమేణా గాంధీగా ప్రజలు మార్చారని గుర్తు చేశారు.మహాత్మాగాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ జంధ్యం వేసుకునే వాళ్లని చెప్పుకొచ్చారు జగ్గారెడ్డి. రాహుల్ గాంధీ పెళ్లి చేసుకుంటే ఆయన కూడా జంధ్యం వేసుకుంటారని వివరించారు. మాజీ కేంద్రమంత్రి మేనకా గాంధీ సిక్కు అని, సంజయ్ గాంధీని పెళ్లి చేసుకున్నాక మేనకా గాంధీగా మార్చుకున్నారని తెలిపారు. ఇందిరా గాంధీ భర్త ఫిరోజ్ స్వతంత్ర ఉద్యమకారుడని, స్వాతంత్రం కోసం జైలుకు వెళ్ళారని గుర్తు చేశారు. ఫిరోజ్ హిందూ మతంలోకి మారి ఇందిరాను పెళ్లి చేసుకున్నారని తెలియజేశారు కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

# అమల్లోకి కొత్త ఫాస్ట్ ట్యాగ్ రూల్స్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 16, ఫాస్టాగ్ వాడుతున్న వాహనదారులకు బిగ్ అప్‌డేట్. వాస్తవానికి, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫాస్టాగ్ బ్యాలెన్స్ వెరిఫికేషన్ కోసం కొత్త రూల్స్ ప్రకటించింది. ఈ రూల్స్ ఫిబ్రవరి 17 అనగా సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి.టోల్ లావాదేవీలను మరింత క్రమబద్ధీకరించేలా పారదర్శకంగా ఉండేందుకు అలాగే మోసాలను నివారించడానికి ఎన్‌పీసీఐ ఈ కొత్త నిబంధలను తీసుకువస్తోంది. ఇలాంటి పరిస్థితిలో, వాహన యజమానులు ఈ మార్పుల గురించి పూర్తి సమాచారాన్ని తెలుసుకుని ఉండాలి. తద్వారా ప్రయాణం సమయంలో ఎటువంటి అసౌకర్యాన్ని లేదా జరిమానాను చెల్లించాల్సిన పరిస్థితి ఉండదు.

ఫాస్టాగ్ బ్యాలెన్స్ వెరిఫై కోసం కొత్త రూల్స్ ఇవే :

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఔఖఅఎ) జనవరి 28, 2025న ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఎన్‌పీసీఐ సర్క్యులర్ ప్రకారం.. ఫాస్టాగ్ లావాదేవీలు ఇప్పుడు నిర్ణీత గడువు ఆధారంగా చెల్లుబాటు అవుతాయి. కొత్త రూల్స్ ప్రకారం.. ఫాస్టాగ్‌కు సంబంధించి రెండు ముఖ్యమైన గడువులను అమల్లోకి తీసుకొచ్చారు.

1. 60 నిమిషాలలోపు తక్కువ బ్యాలెన్స్ కారణంగా ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్, హాట్‌లిస్ట్ కావడం లేదా ఇన్‌యాక్టివ్ చేయబడి ఉంటే ఈ స్టేటస్ 60 నిమిషాల కన్నా ఎక్కువ కాలం కొనసాగితే, టోల్ ప్లాజాకు చేరుకున్నప్పుడు ట్రాన్సాక్షన్ ఫెయిల్ అవుతుంది.

2. స్కానింగ్ చేసిన 10 నిమిషాల తర్వాత కూడా ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లో లేదా ఇన్ యాక్టివ్‌గా ఉంటే ఆయా ట్రాన్సాక్షన్ రిజెక్ట్ అవుతుంది. ఈ రెండు షరతులను ఫాస్ట్ ట్యాగ్ పాటించకపోతే సిస్టమ్ 176 ఎర్రర్ కోడ్‌తో లావాదేవీని తిరస్కరిస్తుంది. వాహన యజమాని టోల్ రుసుమును రెట్టింపు చెల్లించాల్సి ఉంటుంది.

వాహనదారులపై కొత్త రూల్స్ ప్రభావం :

ఫాస్టాగ్ అకౌంట్లను రెండు కేటగిరీలుగా విభజించారు. అందులో ఒకటి వైట్‌లిస్ట్ (యాక్టివ్), రెండోది బ్లాక్‌లిస్ట్ (పాసివ్). ఫాస్టాగ్ బ్లాక్ లిస్ట్ చేసేందుకు అనేక కారణాలు ఉండవచ్చు.

ఫాస్టాగ్ అకౌంట్లలో తగినంత బ్యాలెన్స్ లేకపోవడం

కేవైసీ వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉండటం

వాహన రిజిస్ట్రేషన్ వివరాలలో లోపం.

కొత్త నిబంధనల ప్రకారం.. టోల్ ప్లాజా చేరుకోవడానికి 60 నిమిషాల ముందు ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్ అయితే, వెంటనే రీఛార్జ్ చేసినప్పటికీ ట్రాన్సాక్షన్ రిజెక్ట్ అవుతుంది. అయితే, టోల్ స్కానింగ్ చేసిన 10 నిమిషాల్లోపు ఫాస్టాగ్ రీఛార్జ్ చేస్తే.. వినియోగదారులు పెనాల్టీని నివారించవచ్చు. ప్రామాణిక టోల్ రుసుము మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

ఫాస్టాగ్ యూజర్లు ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి :

ఫాస్టాగ్ విషయంలో జరిమానాలు పడకుండా ఉండాలంటే వాహనదారులు కొన్ని ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వినియోగదారులు టోల్ ప్లాజాకు చేరుకునే ముందు వారి ఫాస్టాగ్ అకౌంట్లలో తగినంత బ్యాలెన్స్ ఉండాలి. మీ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్ కాకుండా ఉండటానికి మీ కేవైసీ డాక్యుమెంట్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోండి. అలాగే, సుదీర్ఘ ప్రయాణానికి ముందు మీ ఫాస్టాగ్ స్టేటస్ చెక్ చేయండి.

## గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

## ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని,గిరిజనుల పండగ అంటే మనందరి పండగ అని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఆదివారం గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహా రాజ్ జయంతి సందర్భంగా ధర్మారం మండలం బంజేరుపల్లి గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని సేవలాల్ మహా రాజ్ ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే పెగడ పెల్లి మండలం మద్దులపల్లె గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సంధర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహా రాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిజేస్తున్నమని,వారి జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సేవలాల్ జయంతి సందర్భంగా ఈ రోజు సెలవును ప్రకటించి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి అట్టి వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందకరమైన విషయం అని, ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ గిరిజనుల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,గిరిజనుల పండగ అంటే మనందరి పండగ అని,ఈ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సేవలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణం పూర్తి చేయడంలో నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,బిఆర్ఎస్ పార్టీ నాయకులను సేవలాల్ మహారాజ్ తో పోల్చడం సరైన పద్ధతి కాదని,సేవలాల్ కరుణ కటాక్షాలు,ఆశీర్వాదాలు మన ప్రాంత ప్రజల పైన ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు విప్ తెలిపారు.మద్దులపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న సేవలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న మేము అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల మార్కెట్ చైర్మెన్,డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ వయసు వారు... రోజుకు ఎంత షుగర్ తీసుకోవచ్చు!

అన్ని పోషక పదార్థాల తరహాలోనే చక్కెర కూడా మనకు శక్తిని ఇచ్చేదే...
కానీ మనకు చక్కెర తీసుకోవాల్సిన అవసరం తక్కువే...
వయసును బట్టి ఎంత చక్కెర తీసుకోవాలనే దానిపై నిపుణులు చేస్తున్న సూచనలు ఇవిగో...



స్వీట్లను చూసినా, తీపి పదార్థాలు ఏవి మన ముందున్నా నోరూరడం ఖాయం. చిన్నా పెద్దా అని తేడా లేకుండా అందరికీ తీపి అంటే ఇష్టమే. మనం టీలో కలిపి తాగే చక్కెర దగ్గరి నుంచి స్వీట్లు, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్, కొన్ని రకాల ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లలో చక్కెర ఉంటుంది. అయితే ఎవరైనా సరే రోజులో చక్కెర తీసుకోవడానికి ఓ పరిమితి ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. పరిమితికి మించి చక్కెర తీసుకుంటూ పోతే... శరీరంలో ఎన్నో సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. మధుమేహం, హైబీపీ, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం వంటివి తలెత్తి చివరికి గుండె జబ్బులకూ దారితీస్తాయని స్పష్టం చేస్తున్నారు.

ఏ వయసు వారు రోజుకు ఎంత చక్కెర తీసుకోవచ్చు

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ప్రకారం... వేర్వేరు వయసుల వారు వేర్వేరు స్థాయిల్లో చక్కెరను తీసుకోవచ్చు. అది కూడా టీ, కూల్ డ్రింక్, ఐస్ క్రీమ్, చాక్లెట్లు... ఇలా అన్ని రూపాల్లో కలిపి లెక్కించాలన్న మాట. మరి ఎవరెవరు రోజుకు ఎంతెంత చక్కెర తీసుకోవచ్చంటే...

18 ఏళ్లు పైబడిన వారు: 50 గ్రాములు
11 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు వారు: 25 గ్రాములు
7 నుంచి 10 ఏళ్ల మధ్య పిల్లలు: 25 గ్రాములు
4 నుంచి 6 ఏళ్ల మధ్య పిల్లలు: 15 గ్రాములు
1 నుంచి మూడేళ్ల మధ్య చిన్నారులు: 12.5 గ్రాములు

ఈ చక్కెర పరిమితులన్నీ పూర్తి ఆరోగ్యంతో ఉన్న సాధారణ వ్యక్తులకు మాత్రమే. ఏవైనా అనారోగ్యాలు ఉన్నవారు, మధుమేహం, గుండె జబ్బులు వంటివాటితో బాధపడుతున్నవారు చక్కెర పదార్థాలను బాగా తగ్గించడమో, లేదా అసలు తీసుకోకపోవడమో చేయాల్సి ఉంటుంది.

ఒక్కసారిగా, అతిగా తీసుకుంటే ప్రమాదకరం...

పరిమితి లోపు చక్కెర తీసుకున్నా కూడా ఒక్కసారిగా తినడం మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే చక్కెర చాలా వేగంగా జీర్ణమై... రక్తంలో గ్లూకోజ్ స్థాయులు చాలా వేగంగా పెరుగుతాయని స్పష్టం చేస్తున్నారు. దీనితో శరీరంలో వేగంగా ఇన్సులిన్ ఉత్పత్తి అయి... గ్లూకోజ్ స్థాయులను తగ్గిస్తుందని, ఇలా వేగంగా చక్కెర స్థాయులు తగ్గిపోతాయని వివరిస్తున్నారు. ఇలా ఒక్కసారిగా హెచ్చుతగ్గులు ఏర్పడటం శరీరంలోని అవయవాలపై ప్రభావం చూపిస్తుందని, తరచూ ఇలా జరిగితే సమస్యలు మొదలవుతాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

పండ్లలో ఉండే షుగర్ తో కొంత మేలు

మామూలుగా పండ్లలోనూ షుగర్ ఉంటుంది. మనం వాడే సాధారణ చక్కెరలతో పోలిస్తే... పండ్లలోని చక్కెరలతో శరీరానికి ప్రమాదం తక్కువని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

ఈ అంశాలను గుర్తుంచుకోండి...

మనం తినే ఆహారంలో చాలా వాటిలో ఏదో ఓ రూపంలో చక్కెర పదార్థాలు ఉంటాయని, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం వంటి సమస్యలతో బాధపడుతున్నవారు... ఈ పరిమితి కన్నా తక్కువ చక్కెర తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఏదేమైనా వైద్యులను సంప్రదించి, వారి సూచనల మేరకు చక్కెర పదార్థాలను వినియోగించడం మంచిదని పేర్కొంటున్నారు.

# గుండెపోటుకు నెల రోజుల ముందే... కళ్లలో కనిపించే లక్షణాలివే!

### గుండెపోటుకు గురవడానికి చాలా రోజుల ముందు నుంచే పలు లక్షణాలు
### శరీరంలో జరిగే మార్పులే దీనికి కారణమంటున్న ఆరోగ్య నిపుణులు
### దీనికి సంబంధించి కళ్లలో ఏర్పడే లక్షణాలపై పలు సూచనలు




మారిన జీవన శైలి, ఊబకాయం, షుగర్, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటివి గుండెపోటుకు దారితీస్తూ ఉంటాయి. దీనికి సంబంధించి మన శరీరంలో కొన్ని రోజుల ముందే... ఆ సమస్యలు మొదలవుతాయి. వాటికి సంబంధించి కొన్ని రకాల లక్షణాలు కూడా కనిపిస్తూ ఉంటాయి. కొన్ని సార్లు రోజులే కాదు నెలల ముందు నుంచే గుండెపోటుకు సంబంధించి లక్షణాలు కనిపించడం మొదలవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందులో భాగంగా కళ్లలో కనిపించే మార్పులపై పలు సూచనలు చేస్తున్నారు. వీటిని గుర్తించి జాగ్రత్తపడటం ద్వారా గుండెపోటు ముప్పును తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు.

గుండె పోటుకు సంబంధించి కళ్లలో ముందుగానే కనిపించే లక్షణాలివే...

కళ్ల రంగులో మార్పులు..

కనుగుడ్లు పసుపు లేదా లేత నారింజ రంగులోకి మారి కనిపిస్తుంటే... శరీరంలో చెడు కొలెస్ట్రాల్ (ఎల్ డీఎల్) స్థాయి బాగా పెరిగిపోయిందని అర్థమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్ అడ్డుపడుతుండటం కూడా దీనికి కారణమని వివరిస్తున్నారు. ఇది త్వరలోనే గుండెపోటుకు దారి తీసే అవకాశం ఎక్కువని స్పష్టం చేస్తున్నారు.

రక్త నాళాలు ఉబ్బి కనిపించడం

కళ్లలో రక్త నాళాలు ఎరుపెక్కి కనిపించడం శరీరంలో రక్తపోటు తీవ్ర స్థాయికి చేరిందనే దానికి సూచిక అని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో తీవ్ర అలసట, నీరసం వంటివి కూడా ఉంటాయని వివరిస్తున్నారు. ఇవి గుండెపోటుకు ముందస్తు లక్షణాలు అని పేర్కొంటున్నారు.

కళ్ల చుట్టూ వాపు...

తరచూ కళ్ల చుట్టూ వాపు రావడం, కళ్లు ఉబ్బిపోయి ఉండటం వంటివి శరీరంలో ద్రవాల సమతుల్యత దెబ్బతిన్నదనే దానికి గుర్తు అని నిపుణులు చెబుతున్నారు. ఇది కూడా గుండెపోటుకు దారితీసే అవకాశాలు ఎక్కువని వివరిస్తున్నారు.

కళ్ల లోపలి భాగంలో నొప్పి...

కారణమేదీ లేకుండా... కళ్ల లోపలి భాగంలో తరచూ నొప్పి వస్తుండటం కూడా గుండెపోటుకు ముందస్తు సూచిక అని వైద్య నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో రక్తం సరఫరా తగిన స్థాయిలో జరగకపోవడమే దీనికి కారణమని పేర్కొంటున్నారు.

తరచూ తీవ్ర తలనొప్పి...

పెద్దగా కారణమేదీ లేకుండానే... తరచూ తీవ్రమైన తలనొప్పి రావడం గుండె, రక్త సరఫరా వ్యవస్థలకు సంబంధించిన సమస్య అయి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అదే సమయంలో కంటి చూపు కూడా దెబ్బతింటూ ఉంటుందని వివరిస్తున్నారు.

ఈ అంశాలు గుర్తుంచుకోండి

గుండె పోటు అనేది అత్యంత తీవ్రమైన, ప్రాణాంతకమైన సమస్య. పైన చెప్పిన లక్షణాలేవీ కూడా కనిపించకుండా కూడా గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. అంతేగాకుండా పైన చెప్పిన లక్షణాలు కనిపిస్తుంటే కచ్చితంగా గుండెపోటు వస్తుందని చెప్పలేమని... ఇతర అనారోగ్య సమస్యలు కూడా అయి ఉండవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే ఈ లక్షణాలను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని, వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించి తగిన చికిత్స చేయించుకోవాలని సూచిస్తున్నారు.

# బలవర్ధకమైన ఎముకలు, కండరాల ఆరోగ్యం కోసం ప్రతిరోజూ తినాల్సిన (సీడ్స్) విత్తనాలు....



బలమైన ఎముకలు మరియు కండరాల కోసం విత్తనాలు చాలా ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. ఇవి ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలకు మంచి మూలం. కొన్ని ముఖ్యమైన విత్తనాలు మరియు వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి:

1. చియా గింజలు %పోషకాలు: ఒమెగా-3 ఫ్యాటీ ఆసిడ్లు, ఫైబర్, ప్రోటీన్, క్యాల్షియం, మెగ్నీషియం.

లాభాలు: చియా విత్తనాలు ఎముకల ఆరోగ్యానికి అవసరమైన క్యాల్షియం మరియు మెగ్నీషియం పుష్కలంగా కలిగి ఉంటాయి. ఇవి కండరాల పనితీరును మెరుగుపరుస్తాయి మరియు కండరాల దృఢత్వానికి సహాయపడతాయి.

ఎలా తీసుకోవాలి: చియా సీడ్స్‌ను నీరు లేదా పాలలో నానబెట్టి తీసుకోవచ్చు. యోగర్ట్, స్మూతీస్ లేదా ఓట్స్‌లో కూడా వీటిని చేర్చవచ్చు. రోజుకు 1-2 స్పూన్లు సరిపోతాయి...

2. అవిసె గింజలు

పోషకాలు: ఒమెగా-3 ఫ్యాటీ ఆసిడ్లు, లిగ్నాన్స్, ఫైబర్.

లాభాలు: ఫ్లాక్స్ విత్తనాల్లో ఉన్న ఒమెగా-3లు కండరాల ఆరోగ్యం కోసం చాలా ఉపయోగకరం. ఇవి శరీరంలోని సంకోచ కండరాల మంటను తగ్గిస్తాయి, కండరాల నొప్పులను నియంత్రించడంలో సహాయపడతాయి...ఒమేగా-3 ఫ్యాటీ వలన క్యాన్సర్ ముప్పును తప్పించుకోవచ్చు...

ఎలా తీసుకోవాలి: అల్సీ గింజలను పొడి చేసి వాటిని సలాడ్‌లు, సూప్‌లు లేదా స్మూతీస్‌లో చేర్చవచ్చు. రోజుకు 1-2 స్పూన్లు సరిపోతాయి...

3. ప్రొద్దుతిరుగుడు గింజలు

పోషకాలు: విటమిన్ %జు%, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ప్రోటీన్.

లాభాలు: సన్‌ఫ్లవర్ విత్తనాల్లో ఉన్న విటమిన్ %జు% మరియు మెగ్నీషియం ఎముకల సాంద్రతను పెంచుతాయి మరియు కండరాల ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి.

ఎలా తీసుకోవాలి: పొద్దుతిరుగుడు గింజలను స్నాక్‌గా తినవచ్చు లేదా సలాడ్‌లు, సూప్‌లు లేదా ఓట్స్‌లో చేర్చవచ్చు. రోజుకు 1-2 స్పూన్లు సరిపోతాయి...

4. నువ్వులు

పోషకాలు: క్యాల్షియం, జింక్, ఫాస్ఫరస్, విటమిన్ %దీ6.

లాభాలు: ఈ విత్తనాల్లో అధిక స్థాయిలో ఉండే క్యాల్షియం మరియు జింక్ ఎముకల దృఢత్వానికి అత్యంత ముఖ్యమైనవి. అవి ఎముకల సాంద్రతను పెంచుతాయి మరియు ఎముకల నష్టం నివారించడంలో సహాయపడతాయి....

5. గుమ్మడి గింజలు

పోషకాలు: మెగ్నీషియం, జింక్, ప్రోటీన్.

లాభాలు: ఈ విత్తనాలు మెగ్నీషియం మరియు జింక్‌లో అధికంగా ఉంటాయి, ఇవి ఎముకల మరియు కండరాల ఆరోగ్యానికి సహాయపడతాయి. మెగ్నీషియం కండరాల మృదుత్వాన్ని మెరుగుపరుస్తుంది, జింక్ ఎముకలను బలంగా ఉంచుతుంది. రోజుకు 1-2 స్పూన్లు సరిపోతాయి...

6. కుసుమగింజలు:

ప్రయోజనాలు: కుసుమపు గింజలు మెగ్నీషియం, మాంగనీస్ మరియు కాపర్‌కు మంచి మూలం. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు కండరాల పనితీరును మెరుగుపరచడానికి సహాయపడతాయి.

ఎలా తీసుకోవాలి: కుసుమపు గింజలను నేరుగా తినవచ్చు లేదా సలాడ్‌లు, సూప్‌లు లేదా ఓట్స్‌లో చేర్చవచ్చు. రోజుకు 1-2 స్పూన్లు సరిపోతాయి....

7. బాదం:

ప్రయోజనాలు: బాదం కాల్షియం, మెగ్నీషియం మరియు విటమిన్ %జు% కు మంచి మూలం. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు కండరాల పనితీరును మెరుగుపరచడానికి సహాయపడతాయి.

ఎలా తీసుకోవాలి: బాదాలను స్నాక్‌గా తినవచ్చు లేదా ఓట్స్, యోగర్ట్ లేదా సలాడ్‌లలో చేర్చవచ్చు. రోజుకు 5-7 బాదాలు సరిపోతాయి.

తీసుకునే సమయం:

వీటిని ఉదయం బ్రేక్‌ఫాస్ట్ సమయంలో లేదా సాయంత్రం స్నాక్‌లుగా తీసుకోవచ్చు.

ప్రతిరోజూ మోతాదులో 1-2 టీస్పూన్లు పరిమాణం కంటే ఎక్కువ తీసుకోవడం అవసరం లేదు.

ఈ విత్తనాలు రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, ఎముకలు మరియు కండరాలకు అవసరమైన పోషకాలను అందించుకోవచ్చు.

గమనిక:

విత్తనాలను తీసుకునే వారు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటె ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

అలర్జీ ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలి.

అధికంగా తీసుకోవడం వల్ల కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉందని గమనించాలి....

# ఈ ఆకులను నమిలితే ఎన్ని ప్రయోజనాలు తెలుసా..?



తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. కాలనుగుణంగా వ్యాధులను నయం చేయడానికి తులసిని మించింది. తులసి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఉదయాన్నే తులసి ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఈ ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. కాలనుగుణంగా వ్యాధులను నయం చేయడానికి తులసిని మించింది ఏదీ లేదని నిపుణులు చెబుతుంటారు. వర్షాకాలంలో తులసి ఆకులను నమలడం వల్ల శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల అందులోని పోషకాల వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఇది ఆకలిని నియంత్రించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

# వయస్సు తగ్గించే ఆహారాలు ఇవే..!

వయసు పెరిగే కొద్దీ ముఖంలో సహజ కళ అనేది తగ్గిపోతుంది. ముఖంపై ముడతలు రావడం కనిపిస్తుంది. చర్మం సాగిపోవడం, పిగ్మెంటేషన్ సమస్యలు బయటపడతాయి. అప్పుడు అద్దంలో మిమ్మల్ని మీరు చూసుకుని నిరాశ చెందాల్సిన అవసరం లేదు. మారిన ముఖచిత్రంతో మీకు కొంత ఆందోళన, దిగులు ఉండటం సహజం. అయినప్పటికీ, చింతించకండి.. ఈ యాంటీ ఏజింగ్ పండ్లు ,కూరగాయలు మిమ్మల్ని మళ్ళీ యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. మీరు ఎంత వయసు పెరిగినా, నవయవ్వనంగా కనిపించవచ్చు. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తాయి. అలాగే, దానిమ్మలో లభించే పునికాలాజిన్ చర్మంలో కొల్లాజెన్ ఏర్పడటానికి సహాయపడుతుంది. ఇది ముఖాన్ని ప్రకాశవంతం చేస్తుంది. ముడతలను తగ్గిస్తుంది. అవకాడో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ వంటి పోషకాలకు అద్భుతమైన మూలం. దీన్ని తీసుకోవడం ద్వారా చర్మం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ఫ్రీ రాడికల్స్ ప్రమాదం కూడా తగ్గుతుంది. నారింజ, నిమ్మకాయలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తిలో విటమిన్ సి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అటువంటి పరిస్థితిలో, దీని వినియోగం చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో చాలా సహాయపడుతుంది. బ్లూబెర్రీలలో ఆంథోసైనిన్స్ అనే మూలకాలు సమృద్ధిగా లభిస్తాయి.. బ్లూబెర్రీస్ విటమిన్ ఎ, సి , ఇలను కలిగి ఉంటాయి. ఇవి చర్మానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. బ్లూబెర్రీస్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మంపై వృద్ధాప్య ప్రభావాలను నెమ్మదిస్తాయి. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది వాపును తగ్గిస్తుంది. చర్మం యవ్వనాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. టమోటాలలో లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది సూర్య కిరణాల వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షిస్తుంది. అంతేకాకుండా, ఇది చర్మ కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది.ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు నట్స్, డ్రైఫ్రూట్స్‌లో ఎక్కువగా కనిపిస్తాయి. ఈ మూలకాలన్నీ చర్మ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చర్మాన్ని పోషించడం ద్వారా యవ్వనంగా ఉంచుతాయి.ఆహారాలన్నీ మీ చర్మాన్ని బిగుతుగా మార్చడానికి, యవ్వనపు మెరుపును తిరిగి పొందడానికి మేలు చేస్తాయి.

# మణికొండలో కె.సి.ఆర్ పుట్టిన రోజు సంబరాలు




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 16 ఫిబ్రవరి 2025** తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు వెలసిన ఫ్లెక్సీలలో రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ఆయుర్ ఆరోగ్యాలతో విరాజిల్లుతూ మళ్లీ ముఖ్య మంత్రి పదవిని చేపట్టాలని మనసా వాచా ఆశాభావాన్ని వ్యక్త పరచడం జరిగినదని మణికొండ పార్టీ తరపున అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ చేయడం జరిగినది. ఈ సందర్భముగా కె.సి.అర్ గారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం కొరకు ముందుగానే తెలంగాణ ప్రజలందరు ముక్త కంఠంతో సారె కావాలి మళ్ళి సారె సి.ఎం గా రావాలనే ఆకాంక్షతో భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు తెలియ పరుస్తూ బ్యానర్ లు వేసి జన్మదిన శుభ సందర్భముగా సోమవారం 17 ఫిబ్రవరి రోజున ఉదయం 10 గంటలకు పంచవటి కాలనీ లోని రోడ్డు నంబర్ 10 లో గల శివాలయంలో పూజాదికాలు జరిపించి 11 గంటలకు పైప్ లైన్ రోడ్డులో గల రేణుకా ఎల్లమ్మ గుడివద్ద కేక్ కట్టింగ్ మరియు టపాకాయలు పేల్చడంతో సంబరాలు మొదలు పెట్టి మిఠాయిలు పంచిపెడుతూ మధ్యాన్నం 12 గంటల తరువాత అన్న ప్రసాద వితరణ జరుపడానికి సన్నాహాలు చేయడం జరిగినదని తెలియ పరచినారు.

# పరీక్ష సెంటర్ ను జమ్మికుంటలో ఏర్పాటు చేయాలి విద్యార్థుల వినతి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 16** అనేక కారణాల వల్ల చదువు మధ్యలో మానివేసి అందివచ్చిన అవకాశంగా భావించి ఓపెన్ స్కూల్లో చేరి మళ్ళీ చదువుకొనసాగిస్తున్నామని, 'దేవుడు వరమిచ్చిన పూజారి పూజారి అడ్డుకుంటున్నట్లు' మా పరిస్థితి ఉన్నదని ఓపెన్ స్కూల్ విద్యార్థులు వాపోయారు. వీణవంక,శ్రీరాంపూర్,ఓదెల, ఇల్లందుకుంట, హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలాల నుండి అనేక వ్యయప్రాయాసల జమ్మికుంట స్టడీ సెంటర్ కు వచ్చి చదువుకోవడం జరుగుతుందని, వారం వారం చెప్పలేనంత ఆర్థిక భారాని బరిస్తున్నప్పటికి పరీక్ష సెంటర్ జమ్మికుంటలో కాకుండా హుజురాబాద్ లో ఉండడం వలన మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉన్నదని జమ్మికుంట ఓపెన్ స్కూల్ సెంటర్ లో పదవ తరగతి, ఇంటర్ మీడియట్ చదివే విద్యార్థినీ, విద్యార్థులు వారి బాధలను వెళ్లబుచ్చారు. పరీక్ష సెంటర్ ను కూడా జమ్మికుంట కేంద్రంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు వారు వినతిపత్రం సమర్పించారు.

# బ్రహ్మ కుమారీస్ దివ్య దర్శనం నిలయ ప్రారంభోత్సవం ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు కోక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16** : మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీ లో ఏర్పాటు చేసిన బ్రహ్మ కుమారీస్ దివ్య దర్శన నిలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అనంతరం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ ను శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 5 కే రన్ ను ప్రారంభించిన పెట్బషీరాబాద్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి

## పియర్సన్ స్కూల్ కరస్పాండెంట్ హిండావా రెడ్డి అగర్వాల్

కుత్బుల్లాపూర్ పియర్సన్ స్కూల్ కరస్పాల్ కరస్పాండెంట్ హిండావా రెడ్డి అగర్వాల్ ఆధ్వర్యంలో5 కె మారథాన్ -మైల్స్ ఫర్ రోడ్ సేఫ్టీ పార్సన్ స్కూల్ ఫిబ్రవరి 16 న రోడ్ సేఫ్టీ అవేర్నెస్పై 5 కె మారథాన్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ బి. జానార్ధన్. డి. ఆదర్ష్ రెడ్డి - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిమ్స్ సన్షైన్ హాస్పిటల్స్; డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ - చైర్మన్ నందక ఆసుపత్రుల డైరెక్టర్; రాము యాలమంచిలి- ఎండి-ఆరెంజ్ గ్రూప్; వెంకట్ రెడ్డి - ట్రాఫిక్ ఎసిపి, పెట్బసీరాబాద్; శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన వ్యాప్తి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రోడ్లపై జరుగుతున్న మరణాలను నివారించాలి అంటే ప్రతి ఒక్కరూ ఎలిమెంట్ ను తప్పనిసరిగా ధరించాలి అదేవిధంగా సిగ్నల్ లను ఓవర్ ట్రాక్ చేయకూడదు, త్రిబుల్ రైడింగ్ చేయకూడదు మరియు 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలను ఇవ్వద్దని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా తెలియజేశారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్, పాదచారుల భద్రత మరియు వారి ఉత్తేజకరమైన ప్రసంగాలలో ట్రాఫిక్ నియమాలను అనుసరించే ప్రాముఖ్యతను చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నుండి నిపుణుల వరకు, ప్రతి ఒక్కరూ బ్రాండెడ్ టీ-షర్టులను ధరించారు. విజేతలకు ధృవపత్రాలు మరియు పతకాలు అందజేశారు.

# పాకిస్తాన్ ప్రేమికులకు భారతదేశ అస్తిత్వం గురించి తెలియదు..

## రాహుల్ గాంధీ కులం అడుగగానే కాంగ్రెస్ నాయకులకు ఎక్కడో గుచ్చుకుంది.. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



జగిత్యాల కుల మత రాజకీయాలకు పాల్పడే బిజెపి పార్టీకి రాహుల్ గాంధీ కులం తెలియకుంటే సిగ్గుపడాలాని రాహుల్ గాంధీ బ్రాహ్మణ కులానికి చెందిన వాడని కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని ఒక ముస్లిం ఒక క్రైస్తవులకు పుట్టిన రాహుల్ గాంధీ బ్రాహ్మణుడు ఎలా అవుతాడని ఈవిషయం తెలియని కాంగ్రెస్ పార్టీ సిగ్గుపడాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.ఆదివారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల అస్థిత్వం కోసం కొట్లాడే రాహుల్ గాంధీ భరతమాత అంటే ఎవరని అసలు భరతమాత ఉందా ఉంటే ఎంతమంది భర్తలు అని వెటకారంగా మాట్లాడి భరతమాత ఆస్థిత్వాన్ని ఎందుకు ప్రశ్నించాడు అన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి 60 ఏండ్లు దేశాన్ని ఏకచత్రాధిపత్యంగా పాలించి కుల గణన చేయని కాంగ్రెస్ పార్టీకి నరేంద్ర మోడీ కులగణన చేయలేదని ప్రశ్నించే హక్కు లేదన్నారు. దేశంలోని అన్ని ధర్మాల కోసం పోరాడే రాహుల్ గాంధీ అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానం పంపితే ఎందుకు వెల్లలేదన్నారు.బ్రాహ్మణులను మనువాదులు అంటూ రోజు వక్రీకరించే కాంగ్రెస్ పార్టీ రాహుల్ బ్రాహ్మణ కులానికి చెందినవాడని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బ్రాహ్మణ కులంలో పుట్టిన రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా హిందూ ధర్మాన్ని హిందూ దేవిదేవతలను అవమానించే విదంగా ఎందుకు మాట్లాడిండో అద్దంకి దయాకర్ సమాధానం చెప్పాలన్నారు. బిజెపి పార్టీ గాంధీని ఎన్నడు వ్యతిరేకించలేదని గాంధీ
ముసుగులో ఉన్న నకిలీ గాంధీలను మాత్రమే వ్యతిరేకిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శేరు అంజన్న, పెంట నరేందర్, కాశెట్టి నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించి వైయస్సార్ పార్టీ నాయకులు



నందవరం మండలంలోని జగ్గాపురం గ్రామ వైసీపీ నాయకులు రామాంజినేయులు కుమారుడు వీరేష్ వివాహ మహోత్సవ వేడుకలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ బంధం పవిత్రమైనది కొత్త దాంపత్య జీవితంలో వధూవరులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సంపన్నతతో జీవించాలని మనసారా కోరుకుంటు సుభాశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ,గడ్డం నారాయణ రెడ్డి ముగతి సర్పంచ్ విరుపాక్షి రెడ్డి చేనేత జిల్లా అధ్యక్షులు యం.కె.శివప్రసాద్ ,వెంకటాపురం బజారి పాల్గొన్నారు.అలాగే ఎంపీటీసీ ఈరన్న,బొకిఈరన్న,అనుమంతు,నరసన్న తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మనవడి వివాహ రిసెప్షన్ కు హాజరైన మంత్రి నారా లోకేష్





నెల్లూరుః మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడి వివాహ రిసెప్షన్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రజామందిరంలో ఏర్పాటుచేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై వధూవరులు యిమ్మణ్ణి విష్ణు, సాత్వికలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మార్గ మధ్యంలో తనని కలవడానికి వచ్చిన ప్రజలు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి వారి నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# హమ్ లో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
## మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి
## ఆర్ అండ్ బీ రోడ్ల పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 16(ప్రజాబలం సిరిసిల్ల)**హమ్ (హైబ్రిడ్ అన్యూటి మోడల్)కింద రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట నుంచి మర్రిమడ్ల మార్గం,నర్మాల నుంచి కోళ్ల మద్ది,ముస్తాబాద్ నుంచి రాజక్క పేట,గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట మార్గంలోని బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు.ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్, తాళ్లపల్లి నుంచి గూడెం,ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట నుంచి సిద్దిపేట వరకు హమ్ కింద రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు సూచించారు.పనుల పరిశీలనలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణయ్య డి శాంతయ్య అధికారులు నిఖిల్,నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి

ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సమీపంలో ఓ మతిస్థిమితం లేని మహిళ ఉండగా,కలెక్టర్ తన వాహనాన్ని నిలిపి పరిశీలించారు.ఆమె వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మహిళ అని తెలిపారు.వెంటనే ఆ మహిళకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించాలని వెంటనే తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఆశ్రమానికి తరలించి సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఆ మతిస్థిమితం లేని మహిళను సఖి వాహనంలో సిరిసిల్లకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.మండేపల్లి లోని వృద్ధాశ్రమానికి తరలించారు.

# ఎం.ఎన్.ఆర్ క్యాంటీన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 16:**మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఆర్ టి సి బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.ఎన్.ఆర్ క్యాంటీన్ ని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి ఆర్టీసీ బస్టాండ్ లో ఎం. ఎన్. ఆర్ క్యాంటిన్ ను ఏర్పాటుచేసిన యజమాని మంద తిరుమల్ రెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వివేక్ ను యజమాని మంద తిరుమల్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్, ఆకారపు రమేష్, పైడిమల్ల నర్సింగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, సంతోష్, గణేష్, కిరణ్, శంకర్, పట్టణ అధ్యక్షురాలు రజిత, బత్తుల సరిత తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల జిల్లా,ఫిబ్రవరి-16 (ప్రజాబలం ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీనగర్ కాలనిలో బాధిత మహిళలు,బాలికలకు వైద్యం,కౌన్సిలింగ్,అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సరా కాలం అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జిల్లా భరోసా సెంటర్ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు,బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.భరోసా కేంద్రాలలో దేశంలోనే ముందంజలో ఉన్నామని తెలిపారు.భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి,ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు,ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు.హింస,లైంగిక వేధింపులకు గురైన పిల్లలు,స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు.లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు లేదా బాలికలకు సంబంధించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ, భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ కృష్ణ,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,ఏ.ఓ పద్మ, డిసిర్బీ ఎస్.ఐ జ్యోతి,ఎస్.ఐ అశోక్,పృథ్వీందర్ గౌడ్,భరోసా సెంటర్ కోఆర్డినేటర్ శిల్ప,లీగల్ సపోర్ట్ అధికారి అనంత,సపోర్ట్ అధికారి స్వభావతి,వెన్నెల, రిసెప్షనిస్ట్ మల్లీశ్వరి, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ కూతురు వివాహం



తెలంగాణా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయి కూతురు వివాహానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ రాష్ట్ర కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి డాక్టర్ కొత్వాల్ దయానంద్ నాయి అలాగే రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ కోడిచెర్ల రమేష్ నాయి,%ఖూ=% వెంకటేష్ నాయి ప్రధాన కార్యదర్శి కుబ్దుల్లాపూర్ నియోజకవర్గం మరియు జనాచేతన్య నాయి బ్రాహ్మణ సంఘము అధ్యక్షులు ఆనంద్ గోవింద్ భక్ష్,అలాగే బేగంపేట్ మాజీ కార్పొరేట్టర్ శ్రీమతి తరుణీ నాయి వారి తండ్రి ఉప్పల శ్రీనివాస్ నాయి"పరమేష్ నాయి, మరియు రాష్ట్ర ప్రజా ప్రతినిధులు అలాగే బోరెంపేట్ శ్రీనివాస్"రాజు పలువురు రాష్ట్ర కమిటీ నాయకులు" వివిధ జిల్లా ప్రెసిడెంట్లు కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల మహాసభకు తరలి రండి -అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య పిలుపు




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 16: గ్రామీణ వైద్యుల గుర్తింపు కోసం హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో ఈ నెల 18 న జరిగే గ్రామీణ వైద్యుల ఆత్మ గౌరవ మహాసభ గోడప్రతిని ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల గుర్తింపు కోసం జరిగే ఈ మహాసభకు మంచిర్యాల జిల్లా, ఉమ్మడి ఆదిలాబాద్ నుండి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, రంగు రవీందర్, మందమర్రి పట్టణ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, గాజుల శంకర్, గౌరవ అధ్యక్షులు గోనె గోవర్ధన్, చింతల పోశం, మంద తిరుమల్ రెడ్డి, కోశాధికారి అయిల్ల లక్ష్మణ్, గోనె సత్యం లు పాల్గొన్నారు.

# గాంధారి ఖిల్లా అభివృద్ధికి కృషి చేస్తా -గాంధారి మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే వివేక్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, పిబ్రవరి 16:**మందమర్రి మండలం బొక్కలగుట్టలో గాంధారి ఖిల్లాలో జరుగుతున్న జాతరలో ఆదివారం చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటస్వామి పాల్గొని మైసమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధారి ఖిల్లా అభివృద్ధి చెందాలంటే ఫారెస్ట్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. గాంధారి ఖిల్లాలో ఆదివాసీ భవనం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో 100 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.100 కోట్లతో చెన్నూరు నియోజక వర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జంగం కళ, మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, ఆదివాసి నాయకుడు సంఘం అధ్యక్షుడు పెద్ది భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ జాతరకు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఏలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా మందమర్రి సిఐ కె. శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ గట్టి బందోబస్తు నిర్వహించారు.



# మరోసారి కుప్పకూలిన చాక్నవాడి నాలా

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ లోని చాక్నావాడి నాలా మరోసారి కుప్పకూలింది. చాక్నవాడి మలుపు వద్ద నాలా పైకప్పు నిర్మాణం పనులు ఇంకా కొనసాగుతున్నాయి. నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికులు సోమవారం సాయంత్రం వెళ్లిపోయిన తరువాత నాలా పైకప్పు కూలింది. ఎ కార్మికులు పనిచేస్తున్న సమయంలో నాలా కూలి ఉంటే కార్మికుల ప్రాణాలు పోయేవంటున్నరు స్థానికులు. ఎ నాలా తరుచూ కులుతుండడంతో స్థానికులు భయాందోళనలో బిక్కు బిక్కుమంటున్నారు. పురాతన నాలా కావడంతో నాలా పై కప్పు తరుచూ కూలుతుంది. ఎ కూలిన ప్రతి సారి అక్కడి వరకే తత్కాలిక

# హెచ్-సిటీ పనులకు స్థల పరిశీలన చేసిన కమిషనర్ ఇలంబర్తి



**యాకత్‌పూర ప్రజాబలం ప్రతినిధి:హైదరాబాద్, ఫిబ్రవరి16:** శేరిలింగంపల్లి జోన్ లో పలు అభివృద్ధి పనులకు ఆదివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి స్థల పరిశీలన చేశారు. ఇంటర్ డిపార్ట్మెంట్ కన్వర్జెన్సీ పర్యటనలో భాగంగా హెచ్ఎండిఎ, వాటర్ వర్క్స్, టియస్ఐఐసి పోలిస్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలన చేసారు. వారితో పాటుగా జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ అధికారులతో పలు ప్రాంతాల్లో ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసారు.

హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన ఫ్లై ఓవర్లు,రోడ్డు విస్తరణతో పాటుగా జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనుల ప్రతిపాదన పనులను ఈ సందర్భంగా పరిశీలించారు.

జంక్షన్ వద్ద హెచ్-సిటి ప్రతిపాదన పనుల వద్ద యుటిలిటీ తొలగింపుతో పాటు స్థల సేకరణకు చర్యలు తొందరగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సంబంధిత విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ బస్సులో ప్రయాణించి ప్రతిపాదిత పనుల వద్ద ఆయా శాఖలకు సంభందించిన యుటిలిటీ విద్యుత్, వాటర్ వర్క్స్, టెలిఫోన్ వైర్లు వెంటనే తొలగించేందుకు చర్యలు



తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కోరారు. హెచ్-సిటి పనుల టెండర్ ప్రక్రియ తుది దశలో ఉన్న నేపథ్యంలో పనులను కొనసాగించేందుకు యూటిలిటీలు తొలగింపు చర్యలు ముమ్మరంగా తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆయా హెచ్ ఓడి లను కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటి పనులను ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ అన్నారు.

ఈ సందర్భంగా హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన పనులైన ఖాజాగూడ జంక్షన్, సీపీ ఆఫీస్ గచ్చిబౌలి జంక్షన్, త్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్, కాంటినెంట్ జంక్షన్, డిఎల్ఎఫ్ రోడ్డు మజీద్ బండ (బొటానికల్ గార్డెన్), చందానగర్ రైల్వే స్టేషన్, లింగంపల్లి ఫ్లైఓవర్, శ్రీదేవి టాకీస్ గంగారం రోడ్డు, ఆల్విన్ ఎక్స్ రోడ్

తదితర ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసిన జిహెచ్ఎంసి పనులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, జాయింట్ సి పీ డెవిస్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, టియస్ పి డి సి ఎల్ అధికారులు శేఖర్, పాండ్యన్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, వేణు గోపాల్ రెడ్డి, టి యస్ ఐ ఐ సి ఎం డి విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్, జోనల్ సి పి, ఏ సి పి, ప్రాజెక్టు ఈ ఈ లు, డిప్యూటీ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్స్ అసోసియేషన్ సభ్యులు అల్పాహారం పంపిణి






**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 16 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేయడమైనది ఉచితంగా ఆదివారం రోజున భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ప్రయాణికులకు చిరువేపారస్తులకు 300 మంది పైగా అల్పాహారం పంపిణీ చేయడమైనది,ప్రతి ఆదివారం ఉదయం 8 గంటలకు బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో ఉచితంగా అల్పాహారం పంపిణీ ఉంటుందని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కంటెవాడ నాగేష్ కుమార్,గెల్లీ జయరాం యాదవ్,గంట శ్రీనివాస్,కందుల సత్తయ్య,భోగ శ్రీనివాస,నాగుల లింగయ్య,కనకయ్య గౌడ్, కోయాడ శంకర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# 17న కేసీఆర్ జన్మదిన వేడుకలుకు ఏర్పాట్లు,



**గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-** బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఈనెల 17వ తేదీ సోమవారం తూప్రాన్ లోని సుభాష్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున పార్టీ ఆధ్వర్యంలో జరగనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ నాగరాజు యాదవ్ తెలిపారు. కెసిఆర్ జన్మదిన వేడుకలకు గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్ తదితర ముఖ్య నేతలు హాజరవుతున్నారని ఆయన చెప్పారు. కేకు కటింగ్ తో పాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అందువల్ల తూప్రాన్ మండలంలోని పార్టీ కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని బండ నాగరాజు యాదవ్ కోరారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి మహంకాళి బిక్షపతి



**ప్రజాబలం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ మహనీయులకు ఆదివారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 27వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి

ముఖ్యఅతిదులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఓబిసి చైర్మన్ పసుపులేటి వీర భాస్కరావు హాజరై అంబేద్కర్ మహనీయులకు పూలమాలలు సమర్పించారు,ఈ సందర్భంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి, భారత రాజ్యాంగంలోని 27వ ఆర్టికల్ ఏదైనా నిర్దిష్ట మతాన్ని ప్రోత్సహించడానికి పన్నులు చెల్లించే స్వేచ్ఛ ఏ వ్యక్తి అయినా ఎలాంటి పన్నులు చెల్లించమని బలవంతం చేయకూడదు. వాటి ద్వారా వచ్చే ఆదాయం ఏదైనా నిర్దిష్ట మతం మతపరమైన తెగల ప్రచారం లేదా నిర్వహణ కోసం ఖర్చుల చెల్లింపులో ప్రత్యేకంగా కేటాయించబడుతుంది అని ఆర్టికల్ 27 తెలియజేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, గాదె రమేష్, గద్దం గిరి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దం శీను, జిల్లా కన్వీనర్ మొగిలి పాక వెంకటేష్, దున్నపోతుల నరసింహ, విజయ శంకర్, యాదగిరి, వి వెంకటేష్, వి రామారావు, తిరుపతి వరుకుప్పల వెంకటేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొని పార్టీలకు మతాలకు కులాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు

## శ్రీ వైష్ణవ అయుత చండీ అతి రుద్రం శ్రీ సీతా రామ సామ్రాజ్య పట్టాభిషేకం 86 వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో పాల్గొన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 16 :** మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సి సి సి పోలీస్ స్టేషన్ ఎదురుగా వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ కాలచక్రం శ్రీ వైష్ణవ అయుత చండి అతిరుద్రం శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 86 వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో పాల్గొన్న మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు,తనయుడు కొక్కిరాల ఉదయ్ చరణ్ రావు.ఆ స్వామి వారి ఆశీస్సులతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుని, వారి తనయుడిని అర్చకులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న గోపాల్ రెడ్డి పన్నాల కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (ప్రజాబలం)** నల్లగొండలో మర్యాద పూర్వకంగా మంత్రి క్యాంప్ ఆఫీస్ కలిసిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల మద్దతు ఇవ్వవలసిందిగా రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీశాఖ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రివర్యులు కోరినారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాకు తెలిసినప్పటి నుండి గోపాల్ రెడ్డి చేసిన ప్రతి పాఠశాలను అంకితభావంతో అభివృద్ధి చేసిన ఉత్తమ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఉపాధ్యాయుల సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసుకున్నారు గోపాల్ రెడ్డిపదవి విరమణ పొందిన తర్వాత కూడా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు పోరుడిగా సామాజిక సమస్యల పట్ల స్పందించి పనిచేస్తున్న ఉద్యమకారుడు గోపాల్ రెడ్డి అందుకు నేను సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను అని తెలిపారు ప్రతి ఒక్కరు గోపాల్ రెడ్డి గెలుపుకు కృషి చేయవలసిందిగా కోరినారు మద్దతు తెలిపినందుకు గాను మంత్రి కి గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ డాక్టర్ తోట నరసింహ చారి ,విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీర నాయక్ కృష్ణారెడ్డి బోధనం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ ఇద్దరు అక్కడికక్కడే మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

చిత్తూరు పలమనేరు నియోజకవర్గం గంగవరం:మండలం గంగ్రాజు పల్లి నాలుగు రోడ్ల వద్ద ఆదివారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ.ఎన్.టి. ధనపాల్ నాయక్,108 పైలెట్ రవిశంకర్ తెలిపిన సమాచారం మేరకు, రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఉమేష్, అరుణ్ అనే వ్యక్తులు ఒక బైక్ పై శివాడి గ్రామానికి చెందిన మరో వ్యక్తి బైక్ లపై ప్రయాణిస్తూ ఎదురెదురుగా ఢీకొని ఘటన ప్రాంతంలో ఉమేష్ మరో బైక్ పై వస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు మరో వ్యక్తి అరుణ్ తీవ్ర గాయాలు కాగా పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించమన్నారు

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం నెమలిపురి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. లారీ కారును ఢీకొనడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. మృతులను ప్రకాశం జిల్లాకు చెందిన షేక్ నజీయా, ఆమె కుమారులు నూరుల్లా, హబీబుల్లాగా గుర్తించారు.వీరు హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com